PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 45 సంచిక : 74 | విజయవాడ, మంగళవారం 14 అక్టోబర్ 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Tuesday 14 October 2025 | Rs

ఉద్యోగ రిజర్వేషన్ కోసం కదంతొక్కిన ఆదివాసీలు

- అల్లూరి జిల్లాలో ఐటిడిఎల ముట్టడి
- జోరువానలోనూ భారీ ర్యాలీలు, ఆందోళనలు

2

క్లీన్‌స్వీప్‌కు చేరువలో టీమిండియా

- రెండో ఇన్నింగ్స్‌లో 390 పరుగులకు వెస్టిండీస్ ఆలౌట్
- క్యాంప్‌బెల్, హోప్ సెంచరీలు
- బుమ్రా, కుల్దీప్‌కు మూడేసి వికెట్లు

8

'విద్వేషం'పై పోరాడుదాం

- ఐద్వా బహిరంగసభలో తీస్తా సెతల్వాద్ పిలుపు
- తాలిబన్లకు పెద్దపీట సిగ్గుచేటని విమర్శ
- అనంతలో ఘనంగా ప్రారంభమైన మహిళాసంఘం 16వ రాష్ట్ర మహాసభ - ఆకట్టుకున్న ర్యాలీ

ప్రజాశక్తి- అనంతపురం ప్రతినిధి

ప్రజలను చీల్చడమే లక్ష్యంగా విద్వేష విషం చిమ్మే శక్తులపై ఐక్యంగా పోరాడాలని ప్రముఖ సామాజిక వేత్త, హక్కుల కార్యకర్త తీస్తా సెతల్వాద్ పిలుపునిచ్చారు. మూడు రోజుల పాటు జరగనున్న అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 16వ రాష్ట్ర మహాసభ సోమవారం అనంతపురంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా లలిత కళాపరిషత్ హాలులో జరిగిన బహిరంగ సభకు ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు ప్రభావతి అధ్యక్షత వహించారు. ఈ సభలో తీస్తా సెతల్వాద్ మాట్లాడుతూ అన్ని రకాల విద్వేష శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అంతకుముందు నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానం నుంచి టవర్ క్లాక్ మీదుగా సప్తగిరి సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. స్ఫూర్తిదాయకులైన మహిళా నేతల చిత్రపటాలను, 16వ మహాసభ సూచకంగా 16 పెద్ద జెండాలను చేతపట్టి కార్యకర్తలు ముందుకు కదిలారు. వేలాది మంది మహిళలు ఐద్వా పతాకాలతో ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ ముందు భాగాన నిర్వహించిన ఉరుము కళాకారుల నృత్య ప్రదర్శనలు, కోలాటాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం జరిగిన సభలో ప్రసంగించిన తీస్తా సెతల్వాద్ దేశంలోని వివిధ ప్రాంతాల్లోనూ, చివరకు సోషల్ మీడియాలోనూ చెలరేగి పోతున్న విద్వేష శక్తుల పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. వీటికి మహిళాసంఘాలు ఉద్యమించాలని అన్నారు. అఫ్ఘనిస్తాన్‌లో తాలిబన్ ప్రభుత్వ నిర్బంధానికి వ్యతిరేకంగా అక్కడి మహిళలు హక్కుల కోసం పోరాడుతుంటే, భారత ప్రభుత్వం తాలిబన్ నాయకులను ఆహ్వానించి పెద్దపీట వేయడం సిగ్గుచేటని చెప్పారు. తాలిబన్లు నిర్వహించిన మీడియా సమావేశానికి మహిళా జర్నలిస్టులకు అవకాశం లేకుండా చేయడం విచాకరమని అన్నారు..

టవర్‌క్లాక్ వద్ద ఐద్వా భారీ ర్యాలీ

ఐద్వా జాతీయ అధ్యక్షులు పికె శ్రీమతి టీచర్ మాట్లాడుతూ 76 ఏళ్ల స్వాతంత్రం అనంతరం కూడా ఇప్పటికీ సమానత్వం కోసం మహిళలు పోరాడాల్సిన పరిస్థితులు దేశంలో ఉండడం విచారకరమన్నారు. దేశంలో మహిళలపై హింస విపరీతంగా పెరుగుతోందని, ప్రతి 15 నిమిషాలకు ఒక అత్యాచారం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సనాతనం పేరుతో ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి... మహిళల హక్కులను హరించి వేస్తున్నాయన్నారు. కేరళలోని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం మహిళాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ఆ రాష్ట్రంలో బాలిక విద్యను ప్రోత్సహించడమే కాకుండా మహిళలు ఆర్థికంగా ఎదగడానికి అవసరమైన నిధులను కేటాయిస్తున్నారని వివరించారు సమానత్వం, మహిళా హక్కుల కోసం దేశ వ్యాప్తంగా ఐద్వా సాగిస్తోన్న పోరాటంలో అందరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావలే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ మద్దతుతోనే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉందన్నారు. అయినా, ఈ ఇద్దరూ కేంద్రం అనుసరిస్తోన్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించడం లేదని, ఆహార, ఉపాధి భద్రత కోసం నిధులు అడగలేదని వివరించారు. ఉపాధి హామీ నిధులు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నాయన్నారు. విద్వేషాగ్ని రగిల్చి ప్రజల మధ్య చిచ్చుపెట్టి అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టి మరల్చే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తోందని విమర్శించారు. ఐద్వా జాతీయ కోశాధికారి ఎస్.పుణ్యవతి మాట్లాడుతూ అనంతపురం జిల్లా

ఉద్యమాలకే కాకుండా సామాజిక పురోగతికీ పెట్టింది పేరన్నారు. యోగి వేమన, పోతులూరి వీరబ్రహ్మం లాంటి వారు రాయలసీమ జిల్లాల నుంచే వచ్చారని వివరించారు. ఐద్వా తొలి మహాసభకు అనంతపురం జిల్లా నుంచి నలుగురు సభ్యులు హాజరయ్యారని గుర్తు చేశారు. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ మనువాద విధానాలకు వ్యతిరేకంగా కలసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు ప్రభావతి, కార్యదర్శి రమాదేవి, కోశాధికారి సావిత్రి, మహాసభ ఆహ్వాన సంఘం అధ్యక్షులు పద్మజ, వికె పద్మ తదితరులు పాల్గొన్నారు.

సిఆర్‌డిఎ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు

రాజధానిలో సిఆర్‌డిఎ కార్యాలయం ప్రారంభం

- ఏడు ఫ్లోర్లలో నిర్మాణం
- భూములిచ్చిన రైతుల కోసం త్రిసభ్య కమిటీ : చంద్రబాబు ప్రకటన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర రాజధాని ప్రాంతంలో ఎట్టకేలకు కీలక అడుగు పడింది. రాజధాని ప్రాంత అభివృద్ధికి ఉద్దేశించిన సిఆర్‌డిఎ ప్రధాన కార్యాలయ భవానిన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సోమవారం ప్రారంభించారు. 4.32 ఎకరాల్లో 3,07,326 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏడు ఫ్లోర్లలో (జి+7)ఈ భవనాన్ని నిర్మించారు. సిఆర్‌డిఎతో పాటు పురపాలనకు సంబంధించిన అన్ని రాష్ట్ర స్థాయి కార్యాలయాలను ఈ భవనానికి తరలించనున్నారు. భవనంలోని 2,3,5 అంతస్తుల్లో సిఆర్‌డిఎ, నాలుగో అంతస్తులో సిడిఎంఎ డైరక్టరేట్. ఆరవ అంతస్తులో అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కార్యాలయాలను ఏర్పాటు చేయనున్నారు. భవనాన్ని ప్రారంభించిన అనంతరం సిఎం మాట్లాడుతూ

భూములిచ్చిన రైతుల సమస్యల పరిష్కారం కోసం

త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి యాత్ర ప్రారంభమైందని అన్నారు. రాజధానికి అవసరమైన భూమి విషయంలో కొంత ఆందోళన పడ్డామని, ఈ సమయంలో అమరావతి రైతులు దారిచూపించారని అన్నారు. దీనికోసం సమీకరణ అనే కొత్త విధానాన్ని తెచ్చామని పేర్కొన్నారు. దాన్ని విజయవంతం చేసిన చరిత్ర రైతులదేనని అన్నారు. ప్రపంచంలో ఎక్కడా ల్యాండ్ పూలింగ్ లేదని, ఈ విధానాన్ని తొలిసారి రాష్ట్రంలో తీసుకొచ్చామని చెప్పారు. అమరావతి పనుల పున:ప్రారంభం తరువాత మొదటిసారి ఎపిసిఆర్‌డిఎ భవనం ప్రారంభమైందని అన్నారు. భూములు త్యాగం చేసిన రైతులే ఫలితాలను అనుభవించాలని, దానికి తాను పూర్తిగా కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. రాజధానిని అపహాస్యం చేశారని, అయినా వెనకడుగు వేయలేదని తెలిపారు. అందివచ్చిన అవకాశాన్ని పుచ్చుకుని ముందడుగు వేశామన్నారు. భూములిచ్చిన రైతులతో త్వరలో సమావేశం అవుతామని, అందరం కలిసి రాజధానిని అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు.

సమస్యల పరిష్కార బాధ్యత ముగ్గురికి

రాజధాని రైతులకు ఉన్న మిగతా 7లో

సిఐఐ సమ్మిట్‌కు రండి

- ప్రధాని మోడీకి సిఎం ఆహ్వానం

7

పోలీస్‌శాఖపై హైకోర్టు ఆగ్రహం

- డిజిపి నిద్రపోతున్నారా అంటూ ప్రశ్న

ప్రజాశక్తి - అమరావతి

రాష్ట్ర పోలీసులపై హైకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. పరకామణిలో చోరీ కేసుకు సంబంధించి గతంలో ఇచ్చిన ఆదేశాలను ఆమలు చేయకపోవడంపై సోమవారం జరిగిన విచారణలో తీవ్ర వ్యాఖ్యలు చేసింది. తిరుమల పరకాణి నుంచి 79,866 రూపాయల విలువ చేసే 900 అమెరికా డాలర్లు చోరీ అయిన సంగతి తెలిసిందే. దీనిపై గతంలో విచారణ జరిసిన హైకోర్టు తిరుమల వన్ టౌన్ పోలీసులు నమోదు చేసిన కేసు రికార్డులను సీజ్ చేయాలని ఆదేశించింది. అయితే, ఆ ఆదేశాలు అమలు కాకపోవడంతో తాజా విచారణలో ఆగ్రహం వ్యక్తం చేసింది. గత నెల 19న ఆదేశాలు ఇస్తే, ఇప్పటి వరకు ఎందుకు అమలు చేయలేదని నిలదీసింది. సాంకేతిక కారణాలను సాకుగా చూపడాన్ని ఉపేక్షించబోమని చెప్పింది. ఇంత జాప్యమెందుకుని నిలదీసింది. డిజిపి నిద్రపోతున్నారా అంటూ ప్రశ్నించింది. కోర్టు ఉత్తర్వులను అమలు చేయనప్పుడు పోలీసు శాఖను మూసివేయాలంది. రికార్డులను సీజ్ చేయకపోవడం వల్ల ఇప్పటికే వాటిని తారమారు చేసి ఉంటారన్న అనుమానాన్ని వ్యక్తం చేసింది. గత ఆదేశాలకు అనుగుణంగా టీటీడీ బోర్డు తీర్మానాలకు సంబంధించిన రికార్డులను కూడా జప్తు చేయాలని సిఐడి డిజి రవిశంకర్ అయ్యన్నార్‌ను ఆదేశించింది. వీటిని సీల్డ్ కవర్‌లో పెట్టి హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యూడిషియల్) ద్వారా అందజేయాలని డీజీని ఆదేశించింది. విచారణను ఈ నెల 17కి వాయిదా వేస్తూ జస్టిస్ గన్నమనేని రామకష్ణ ప్రసాద్ ఆదేశాలిచ్చారు.

ఆదాయ పెంపుకోసం మంత్రివర్గ ఉపసంఘం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్రంలో ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా మంత్రివర్గ ఉపసంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నేతృత్వంలో ఈ ఏర్పడిన ఈ కమిటీలోఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, హోంమంత్రి అనిత, వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌లను సభ్యులుగా నియమిస్తూ సాధారణ పరిపాలన శాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. శాఖల వారీగా ఆదాయాన్ని పెంచుకోవడంతో పాటు, సంక్షేమ పథకాలకు నిధులను అందుబాటులో ఉంచడానికి అవసరమైన చర్యలను మంత్రి వర్గ ఉపసంఘం సిఫార్సుచేయనుంది. ఉప సంఘం నెలకు ఒకసారి సమావేశం కావాల్సిఉంది. ఆదాయాన్ని పెంచేందుకుగల మార్గాల ఆన్వేషణతో పాటు దానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి శాఖల మధ్య సమన్వయాన్ని పెంచేందుకు తీసుకోవాల్సి చర్యలను సమీక్షించాల్సి ఉంటుంది. 2047 విజన్ లక్ష్యంగా స్వల్ప, దీర్ఘకాలిక సూచనలు కూడా కమిటీ చేయాల్సి ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

పలు జిల్లాల్లో భారీ వర్షం

- పిడుగుపాటుకు రెండు ఆవులు మృతి

ప్రజాశక్తి - యంత్రాంగం / అమరావతి బ్యూరో

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో సోమవారం కోస్తాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. ఉత్తరాంధ్రలో పలుచోట్ల పిడుగులు పడ్డాయి. కొండవాగులు ఉధృతంగా ప్రవహించాయి. ఉమ్మడి పశ్చిమ గోదావరిలో కురిసిన భారీ వర్షానికి ఏజెన్సీలోని మిర్చి, వేరుశనగ పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలంలోని బెడదనూరు గ్రామం వెళ్లే దారిలోని వాగులో లారీ చిక్కుకుపోయింది. వరద ఉధృతి తగ్గే వరకూ ఆగి తర్వాత అక్కడి నుంచి లారీని తరలించారు. బుట్టాయిగూడెంలో దేవుడు మాన్యం సమీపంలో రైతు దిగమర్తి శ్రీనుకు చెందిన రెండు ఆవులు పిడుగుపాటుకు మృతి చెందాయి. పశ్చిమగోదావరి జిల్లా ఉండి మండలం గోరింతోటలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోకి వరద నీరు రావడంతో విద్యార్థులందరినీ సమీపంలోని అంగన్‌వాడీ కేంద్రానికి తరలించారు. అల్లూరి జిల్లాలో పలుచోట్ల కుండపోత వర్షం కురిసింది. జికె.వీధి మండలం ధారకొండ ప్రాథమిక పాఠశాలలోకి నీరు భారీగా

విశాఖలో జోరు వర్షం

చేరడంతో పాఠశాలకు హెచ్ఎం సెలవు ప్రకటించారు. సీలేరులోని లోతట్టు ప్రాంతాల్లోకి వరద నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చింతూరు మండల కేంద్రంలోని ఎస్‌సి, బిసి కాలనీలు జలమయమయ్యాయి. చింతపల్లి మండలం కప్పలబెన్నవరం, కప్పల గ్రామాల మధ్య రోడ్డు కొట్టుకుపోయింది. దీంతో రాకపోకలు పూర్తిగా నిలిచి ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బంది పడ్డారు. పెదబయలు, ముంచంగిపుట్టు తదితర మండలాల్లో పలుచోట్ల పిడుగులు పడ్డాయి. విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో మోస్తరు వర్షం పడింది. విజయనగరం జిల్లాలో సుమారు నాలుగు గంటలపాటు వర్షం కురిసింది. మొక్కజొన్న పంట, ఏరివేత దశలో ఉన్న పత్తి తడిచిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నెల్లూరు, గుంటూరులో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసింది.

నేడు విస్తారంగా వర్షాలు

- విపత్తుల నిర్వహణ సంస్థ

కోస్తాంధ్ర, దాని పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్‌జైన్ తెలిపారు. దీంతోపాటు నైరుతి బంగాళాఖాతాన్ని ఆనుకుని ఉన్న దక్షిణ తమిళనాడు తీరం మీదుగా మరో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని సోమవారం ఒక ప్రటకనలో పేర్కొన్నారు. వీటి ప్రభావంతో మంగళవారం ఏలూరు, కృష్ణా, ఎన్‌టిఆర్, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు, కర్నూలు, అనంతపురం, తిరుపతి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు.

అల్లూరి సీతారామరాజు, బిఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, శ్రీ సత్యసాయి, వైఎస్‌ఆర్ కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించారు.

కానరాని పరిశ్రమలు

- నిరుపయోగంగా కాకినాడ సెజ్
- రెండు దశాబ్దాలుగా పట్టించుకోని ప్రభుత్వాలు

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

కాకినాడ సెజ్ ప్రాంతంలో పరిశ్రమల జాడ కనిపించడం లేదు. పరిశ్రమలు వస్తే తమకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ఉద్యోగాలు వస్తాయని ఎదురుచూస్తున్న యువత ఆశలపై ఏళ్ల తరబడి ప్రభుత్వాలు నీళ్ల చల్లుతున్నాయి. టిడిపి కూటమి ప్రభుత్వం హయాంలోనైనా న్యాయం జరుగుతుందని సెజ్ బాధితులు ఆశిస్తే, అధికారం చేపట్టి ఏడాదిన్నర దాటినా ఆ దిశగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. కాకినాడ సెజ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 2003లో ఏర్పాటైంది. 2005 డిసెంబర్, 2006 జనవరిలో భూ సేకరణకు నోటిఫికేషన్ జారీ అయింది. కాకినాడ పరిసరాల్లో ఒఎన్‌జిసి ఆధ్వర్యంలో రిఫైనరీ ఏర్పాటుతో సహా పలు ఆయిల్ కంపెనీలు వస్తాయని నాటి ప్రభుత్వం చెప్పుకొచ్చింది. కానీ, కెఎస్ఇజడ్ కోసం 2007 ఏప్రిల్ 23న కేంద్రం నుంచి అనుమతులు వచ్చాయి. అంటే అనుమతి రాకముందే సెజ్ పేరుతో అప్పటికే అమల్లో ఉన్న 1884 భూసేకరణ చట్టం 4 (1) నిబంధన ప్రకారం ఈ ఉత్తర్వులిచ్చారు. నాడు 2,587.50 ఎకరాల పరిధి మేరకు మాత్రమే కాకినాడ సెజ్‌కు కేంద్రం అనుమతులిచ్చింది. కానీ, రాష్ట్ర ప్రభుత్వం 5,120 ఎకరాల పంట భూములను రైతుల నుంచి బలవంతంగా సేకరించింది. వీటితోపాటు యు.కొత్తపల్లి మండలంలోని వివిధ గ్రామాల పరిధిలో 2,295 ఎకరాలు, తొండంగి మండలంలో మరో 2,398 ఎకరాలకు డిక్లరేషన్ కూడా లేకుండానే భూ సేకరణ చేపట్టారు. రెండు దశాబ్దాలు గడుస్తున్నా ఈ రెండు మండలాల్లో 4,693 ఎకరాలకు అవార్డులు కూడా ప్రకటించలేదు. వాటితోపాటు ప్రభుత్వ భూములు కూడా కలుపుకుంటే మొత్తం 10,500 ఎకరాల పరిధిలో కాకినాడ సెజ్ విస్తరించి ఉంది. ప్రత్యక్షంగా 50 వేల మందికి, మరోక్షంగా మరో 50 మందికి ఉపాధి కల్పిస్తామని అప్పట్లో హామీ ఇచ్చారు. పరిశ్రమలు ఏర్పాటు కానందున తాము అధికారంలోకి వస్తే భూములు తిరిగి ఇచ్చేస్తామని 2,019 ఎన్నికల సమయంలో వైసిపి అధినేత జగన్ మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. అధికారం చేపట్టిన తర్వాత ఎట్టకేలకు 2,180 ఎకరాలను తిరిగి రైతుల పేర రిజిస్ట్రేషన్ చేస్తామని ప్రకటించినా ఆ ప్రక్రియ నేటికీ పూర్తి కాలేదు. మిగిలిన 8,320 ఎకరాల్లో 478 ఎకరాల్లో మాత్రమే పరిశ్రమలు వచ్చాయి. 70 ఎకరాల్లో ఆరు సీఫుడ్ ప్రాసెసింగ్ మిగతా 7లో

కరూర్ తొక్కిసలాటపై సిబిఐ దర్యాప్తు

- స్వతంత్ర పర్యవేక్షణకు త్రిసభ్య కమిటీ : సుప్రీం ఆదేశాలు

న్యూఢిల్లీ : కరూర్ తొక్కిసలాట ఘటనపై సిబిఐ దర్యాప్తునకు సుప్రీం కోర్టు సోమవారం ఆదేశించింది. నటుడు, రాజకీయ నేత విజయ్ పార్టీ అయిన తమిళగ వెట్రి కళగం (టివికె) నిర్వహించిన ర్యాలీ సందర్భంగా గత నెల 27న జరిగిన ఈ ఘటనలో 41మంది ప్రాణాలు కోల్పోయారు. నిష్పాక్షికంగా దర్యాప్తు జరిగేందుకు స్వతంత్ర దర్యాప్తు అవసరమని జస్టిస్ జె.కె.మహేశ్వరి, జస్టిస్ ఎన్.వి.అంజారియాతో కూడిన బెంచ్ పేర్కొంది. ఇందుకు గానూ సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అజయ్ రస్తోగి నేతృత్వంలో ముగ్గురు సభ్యులతో ఏర్పాటు చేసిన పర్యవేక్షక కమిటీ సిబిఐ దర్యాప్తు పురోగతిని పర్యవేక్షిస్తుంది. పౌరుల ప్రాథమిక హక్కులపై ప్రభావం చూపే అంశమిదని, అందువల్లే సంబంధిత పక్షాల ఆందోళనలను పోగొట్టేందుకు గానూ దర్యాప్తు నిష్పాక్షికంగా జరిగేలా చూసేందుకు గానూ త్రిసభ్య కమిటీని కూడా ఏర్పాటు చేస్తున్నామని బెంచ్ మౌఖికంగా వ్యాఖ్యానించింది. జస్టిస్ రస్తోగి ఆదేశాల మేరకు ఈ కమిటీ పనిచేస్తుందని, ఈ ఘటనకు అనుబంధంగా వుండే ఏ అంశంపైనైనా విచారణ జరుపుతుందని పేర్కొంది. దర్యాప్తు పురోగతిపై నెలవారీ నివేదికలను ఆ కమిటీకి అందజేయాలని బెంచ్ ఆదేశించింది.

ఆర్థికశాస్త్రంలో ముగ్గురికి నోబెల్

ఆవిష్కరణల ఆధారిత ఆర్థిక వృద్ధిపై పరిశోధనలకు పురస్కారం

జోయల్ మోకిర్

ఫిలిప్ అగియన్

పీటర్ హోవిట్

స్టాక్‌హోం : 'ఆవిష్కరణల ఆధారిత ఆర్థిక వృద్ధిపై' పరిశోధనలకు గానూ ఈ ఏడాది ముగ్గురు ఆర్థిక వేత్తలు జోయల్ మోకిర్, ఫిలిప్ అగియన్, పీటర్ హోవిట్‌లకు ఆర్థిక శాస్త్రంలో నోబెల్ పురస్కారం లభించింది. వీరిలో జోయల్ మోకిర్‌కు బహుమతిలో సగం మొత్తం చెందుతుంది. సాంకేతిక పురోగతి ద్వారా సుస్థిర వృద్ధిని సాధించేందుకు ముందస్తుగా అవసరమైన వాటిని గుర్తించడానికి ఆయన కృషి చేశారు. మిగిలిన సగం మొత్తాన్ని అగియన్, హోవిట్ పంచుకుంటారు. సుస్థిరమైన అభివృద్ధి లేదా పురోగతి అనేది సరికొత్త సాధారణ స్థాయికి మారేందుకు గల కారణాలు వెల్లడించడానికి చారిత్రక వనరులను ఒక మార్గంగా మోకిర్ ఉపయోగించారు. ఈ సుస్థిర వృద్ధి వెనుక గల మెకానిజంను అగియన్, పీటర్ హోవిట్ కూడా అధ్యయనం చేశారు. 1992లో వారు సృజనాత్మక విధ్వంసం అని పిలిచే ఒక గణిత నమూనాను రూపొందించారు. ఈ మేరకు వారు ఒక వ్యాసం కూడా రాశారు. ఇక్కడ సృజనాత్మక విధ్వంసం అంటే కొత్తదైన, మెరుగైన ఉత్పత్తి మార్కెట్‌లోకి ప్రవేశిస్తే, కంపెనీలు పాత ఉత్పత్తులను తక్కువ మొత్తాలకు విక్రయించడమని వారు పేర్కొన్నారు. 'సృజనాత్మకమైన విధ్వంసం ద్వారా సుస్థిర వృద్ధి సిద్ధాంతాన్ని రూపొందించినందుకు' గానూ వీరికి ఈ పురస్కారం ఇస్తున్నట్లు నోబెల్ కమిటీ ఒక ప్రకటన విడుదల చేసింది. వీరిలో జోయెల్ మోకిర్ నెదర్లాండ్స్‌లో జన్మించారు. అమెరికాలోని నార్త్ వెస్ట్రన్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా వున్నారు. ఫిలిప్ అగియన్ ఫ్రాన్స్‌లోని ఒక ఉన్నత విద్యా, పరిశోధన సంస్థ అయిన కాలేజ్ డి ఫ్రాన్స్‌లో, పారిస్‌లోని ఐఎన్‌ఎస్‌ఇఎడి, యుకెలోని లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పొలిటికల్ సైన్స్‌లలో ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్నారు. పీటర్ హోవిట్ అమెరికాలోని బ్రౌన్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా ఉన్నారు.

గిరిజన భూములకు భూసేకరణ నోటిఫికేషన్ అక్రమం

పోలవరం ఆర్అండ్ఆర్ కార్యాలయం ఎదుట ధర్నాలో వి.శ్రీనివాసరావు

పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న గిరిజనులు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

గిరిజనుల స్వాధీనంలో ఉన్న భూముల్లో పోలవరం ప్రాజెక్టు భూసేకరణ కోసం నోటిఫికేషన్ ఇవ్వడం అక్రమమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. ఈ నోటిఫికేషన్లను వ్యతిరేకిస్తూ బుట్టాయిగూడెం, పోలవరం, జీలుగుమిల్లి మండలాల్లోని 20 గ్రామాల గిరిజనులు తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరంలోని పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం ఎదుట సోమవారం ఆందోళనకు దిగారు. తొలుత సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ సర్కిల్ నుంచి ర్యాలీగా వచ్చి కార్యాలయం గేటు ఎదుట ధర్నా చేశారు.

ఈ సందర్భంగా వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ... మూడు మండలాల్లో ఇప్పటి వరకూ ఐదు నోటిఫికేషన్లను ఇచ్చారని, ప్రతి నోటిఫికేషన్లోనూ అక్రమాలు చోటు చేసుకున్నాయని విమర్శించారు. గ్రామ సభలు నిర్వహించకుండా, పీసా కమిటీల అనుమతులు లేకుండానే నోటిఫికేషన్లు జారీ చేశారన్నారు. గిరిజనుల సాగులో ఉన్న భూములను భూస్వాముల పేరుతో రికార్డుల్లో నమోదు చేశారని, ఇటువంటి అక్రమాలను అడ్డుకుని గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు. గిరిజనుల రక్షణ కోసం ఏర్పాటైన చట్టాలను అమలు చేయడంలో పాలనా యంత్రాంగం విఫలమవుతోందని విమర్శించారు. పోలవరం భూసేకరణ పేరుతో కోట్ల రూపాయలు కొల్లగొట్టే ప్రయత్నాన్ని అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ప్రతి ఎకరాకూ బహిరంగ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఫలితంగా 1.05 లక్షల మంది నిర్వాసితులు అవుతున్నారని, ఇప్పటి వరకూ 12 శాతం మందికే పునరావాసం కల్పించారన్నారు. అధికారులు సానుకూలంగా స్పందించకపోతే భవిష్యత్తు కార్యాచరణను గిరిజనులు రూపొందించుకుంటారని, ఆ పోరాటానికి సిపిఎం అండగా నిలుస్తుందని తెలిపారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బి.బలరాం మాట్లాడుతూ.. శాంతియుతంగా పరిష్కార మార్గం చూపాలని, లేనిపక్షంలో ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామన్నారు. ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ.. గిరిజనులు తమ గోడు వెలిబుచ్చేందుకు వచ్చారన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.నాగమణి మాట్లాడుతూ.. న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామన్నారు. సిపిఎం తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి టి.అరుణ్, కార్యదర్శివర్గ సభ్యులు బి. పవన్, జువ్వల రాంబాబు, ఏలూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.శ్రీనివాస్, పి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థనలను పరిశీలిస్తాం : పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటివ్ అధికారి

గిరిజనుల ధర్నా నేపథ్యంలో పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటివ్ అధికారి వి.అభిషేక్ వారి వద్దకు వచ్చారు. గిరిజనులు, నాయకులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గిరిజనుల నుంచి అభ్యర్థనలను స్వీకరించారు. అభ్యర్థనలను పరిశీలిస్తామని, ఏలూరు జిల్లా కలెక్టర్, ఆర్‌డిఒతో చర్చించి సమస్య పరిష్కార దిశగా చొరవ చూపిస్తానని హామీ ఇచ్చారు. దీంతో, గిరిజనులు ఆందోళన విరమించారు.

ప్రయివేటీకరణ కంటే పిపిపి ప్రమాదకరం

- ప్రభుత్వ మెడికల్ కాలేజీల పరిరక్షణకు విశాల పోరాట వేదిక
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

రాష్ట్రంలో మెడికల్ కాలేజీల నిర్వహణకు ప్రభుత్వ అనుసరిస్తున్న పిపిపి విధానం ప్రయివేటీకరణ కంటే ప్రమాదకరమైనదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు హెచ్చరించారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ప్రెస్ క్లబ్లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల పరిరక్షణకు విశాల పోరాట వేదిక ఏర్పాటు కానుందని తెలిపారు. మోదీ అనుసరిస్తోన్న మానిటైజేషన్ విధానానికి పిపిపి విధానం మరో రూపమని తెలిపారు. మానిటైజేషన్ ఫలితంగా ఇప్పటికే రైల్వే రంగంలో వచ్చిన మార్పులను ఉదహరించారు.

ఎటువంటి పెట్టుబడి లేకుండా ప్రజల సొమ్ముపై ప్రయివేటు పెత్తనం, ఆర్థిక దోపిడీ జరగనుందన్నారు. 2023లో దేశవ్యాప్తంగా ప్రయివేటు మెడికల్ కాలేజీల్లో జరిగిన అవకతవకలను బహిర్గతం చేసిన సిబిఐ రిపోర్టును ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని కొన్ని ప్రయివేటు మెడికల్ కళాశాలల్లో మాల్ప్రాక్టీస్ జరిగినట్లు, అనుమతి లేకుండానే సీట్లు ఇచ్చినట్లు బట్టబయలైందని గుర్తు చేశారు. 2024 తర్వాత రాష్ట్రంలో మెడికల్ కాలేజీల నిర్మాణాలు ఎందుకు నిలిపివేశారని ప్రశ్నించారు. గత ప్రభుత్వం మూడేళ్ల కాలంలో ఆరు కాలేజీలు పూర్తి చేయగా, ప్రభుత్వం రాబోయే మూడేళ్లలో 12 కాలేజీలను పూర్తి చేసి తన సమర్థతను నిరూపించుకోవాలన్నారు. ప్రజల సంపదపై పెత్తనాన్ని ప్రయివేటు వారికి కట్టబెట్టడం సరికాదన్నారు. కన్వీనర్ కోటాలో రూ.15 వేలు ఉండే మెడికల్ సీటు రూ.ఎనిమిది లక్షల నుంచి రూ.12 లక్షలకు చేరనుందని, ఇది సామాన్యులకు పెను భారం కానుందని తెలిపారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రులకు ఈ మెడికల్ కాలేజీలు అనుసంధానంగా ఉన్నాయని, పిపిపి విధానం అమలైతే ఆస్పత్రిలో బెడ్లు సైతం ప్రయివేటు నిర్వహణలోకి వెళ్లిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు ఈ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచించుకోవాలని హితవు పలికారు. 4.75 లక్షల ఉద్యోగాలు ఇవ్వనున్నామని టిడిపి కూటమి సర్కారు ప్రకటనలతో ప్రజలను మభ్యపెడుతోందని, విశాఖ ఉక్కు పరిశ్రమలో ఐదు వేల మంది కాంట్రాక్టు కార్మికులు ఉపాధిని దూరమయ్యారని వివరించారు.

కేవలం డిఎస్సి పోస్టులు తీసి చేతులు దులిపేసుకుందని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న రెండున్నర లక్షల ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములను కారు చౌకగా చేజిక్కించుకున్న టిసిఎస్ సైతం 20 వేల మంది ఉద్యోగులను తొలగించిందని గుర్తు చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలోనూ 12 శాతం కుటుంబాలకు పని దినాలను చేయలేదన్నారు. 2027 పుష్కరాల నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సజావుగా జరిగేలా కార్యాచరణ రూపొందించాలని కోరారు.

కలెక్టర్ అధ్యక్షతన అఖిలపక్ష పార్టీలతో సమావేశం నిర్వహించి పుష్కరాలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.పవన్, జువ్వల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రుషికొండ భవనాలపై 17న సంప్రదింపులు : ఆమ్రపాలి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విశాఖపట్నం ఎండాడ టూరిజం శాఖ పరిధిలోని రుషికొండ భవనాలు, పక్కనున్న విలువైన ఖాళీ స్థలాలను పిపిపి మోడ్‌లో ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఎపి టూరిజం అథారిటీ సిఇఒ ఆమ్రపాలి తెలిపారు. ఈ అంశంపై ఈ నెల 17న ఉదయం 11 గంటలకు విజయవాడ ఆటోనగర్‌లోని టూరిజం శాఖ ప్రధాన కార్యాలయంలో జాతీయ, అంతర్జాతీయ హాస్పిటాలిటీ రంగ సమూహాలతో చర్చించేందుకు సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలోనూ, ప్రజల నుంచీ వచ్చే ఫీడ్ బ్యాక్‌ను బట్టి ఎలా ముందుకు వెళ్లాలనే అంశంపై మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం తీసుకుంటుందన్నారు.

డిస్కమ్ సిఎండిగా శివశంకర్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ : ఎపిఎస్‌పిడిసిఎల్ పరిధిలోని వినియోగ దారులకు పారదర్శకంగా సేవలు అందిస్తానని డిస్కమ్ సిఎండి లోతేటి శివశంకర్ తెలిపారు. సిఎండిగా తిరుపతిలోని కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సంస్థను అభివృద్ధిలో నడిపిస్తూ, వినియోగదారులకు న్యాయమైన సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు.

ఉద్యోగ రిజర్వేషన్ కోసం కదంతొక్కిన ఆదివాసీలు

- అల్లూరి జిల్లాలో ఐటిడిఎల ముట్టడి
- జోరువానలోనూ భారీ ర్యాలీలు, ఆందోళనలు

ప్రజాశక్తి - అల్లూరి జిల్లా విలేకరుల యంత్రాంగం

ఏజెన్సీలో ఆదివాసీలకు శత శాతం ఉద్యోగ రిజర్వేషన్ కల్పించాల్సిందేనంటూ ఆదివాసీ గిరిజన సంఘం, ఆదివాసీ నిరుద్యోగుల సంఘం, ఆదివాసీ హక్కులు, ఉద్యోగాల సాధన కమిటీ, ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి సాధన కమిటీ, ఆదివాసీ జెఎసి, ఇతర ఆదివాసీ సంఘాల ఆధ్వర్యాన సోమవారం అల్లూరి జిల్లాలోని చింతూరు, రంపచోడవరం, పాడేరు ఐటిడిఎలను గిరిజనులు ముట్టడించారు. ఆయా చోట్ల జరిగిన ఆందోళనల్లో పెద్ద సంఖ్యలో గిరిజన నిరుద్యోగ యువత పాల్గొంది. జోరువానలోనూ దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. తమకు జరుగుతున్న అన్యాయాన్ని ఎత్తిచూపారు. తీరుమారకుంటే ప్రభుత్వాలపై తిరుగుబాటుకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

'చలో చింతూరు' పేరిట చింతూరు ఐడిడిఎ వద్ద జరిగిన కార్యక్రమంలో ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స, రంపచోడవరంలో జరిగిన ధర్నాలో ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, పాడేరులో జరిగిన ఆందోళనలో ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి సాధన కమిటీ జిల్లా కన్వీనర్ ధర్మన్న పడాల్, తదితరులు మాట్లాడారు. ఆదివాసీలకు ఏజెన్సీలో శతశాతం ఉద్యోగావకాశాలు కల్పించే జిఒ నెంబర్ 3ని రద్దు చేసి పాలకులు తీవ్ర అన్యాయం చేశారన్నారు. ఐదో షెడ్యూల్ ఏరియాలో గవర్నర్‌కు, రాష్ట్రపతికి విచక్షణమైనటువంటి అధికారాలు ఉన్నాయని, టిఎసి తీర్మానం చేసిన పిదప వారికి చేరితే రెగ్యులేటర్ ఆర్డర్స్ ద్వారా ఆదివాసీలకు వంద శాతం రిజర్వేషన్ సాధ్యమేనని అన్నారు. కానీ ప్రభుత్వాలు ఆ రకమైన ప్రయత్నాలు చేయడం లేదని వివరించారు. మెగా డిఎస్‌సిలో ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఏజెన్సీ ప్రాంతంలోని ఉద్యోగాలను గిరిజనేతరులతో భర్తీ చేయడం దుర్మార్గమన్నారు. ఆయా చోట్ల ఐటిడిఎల ముట్టడికి ముందు ఆదివాసీలు భారీ ర్యాలీలు నిర్వహించారు. రహదారులపై బైఠాయించారు. తమ సమస్యలను పరిష్కరించే వరకూ కదిలేది లేదని భీష్మించుకు కూర్చోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

రంపచోడవరంలో ఆందోళనకారుల శిబిరం వద్దకు ఐటిడిఎ పిఒ స్మరణ్ రాజ్, సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ తదితరులు తరలివచ్చారు. సంఘాల నేతలతో చర్చలు జరిపారు. డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియ జేస్తామని, తమ పరిధిలోనివి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో నాయకులు శాంతించారు. న్యాయం చేయక పోతే ఉద్యమాన్ని తీవ్ర స్థాయికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు.

రంపచోడవరం ఐటిడిఎను ముట్టడించిన ఆదివాసీలు

విద్యుత్ చర్చలు విఫలం : 15 నుంచి సమ్మె

- జయప్రదం చేయండి : స్ట్రగుల్ కమిటీ పిలుపు
- యాజమాన్య ఏకపక్ష వైఖరిపట్ల అభ్యంతరం
- ముఖ్యమైన సమస్యలపై స్పందన లేదు : పవర్ జెఎసి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విద్యుత్ యాజమాన్య మొండి వైఖరి కారణంగా సోమవారం సాయంత్రం జరిపిన చర్చలు విఫలమైనాయి. దీంతో ముందుగా ప్రకటించినట్టుగా ఈ నెల 15వ తేది నుండి సమ్మె అనివార్యంగా మారింది. సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన చర్చల ప్రక్రియకు అన్ని సంఘాలను పిలవాలని కార్మికులు పదేపదే కోరినప్పటికీ యాజమాన్యం పట్టించుకోకుండా కొన్ని సంఘాలనే పిలిచిన విషయం తెలిసిందే. యాజమాన్య ఈ పక్షపాత వైఖరి పట్ల కార్మికుల్లో ఒకవైపు ఆగ్రహం వ్యక్తమవుతుండగా, మరోవైపు పిలిచిన కొన్ని సంఘాలతో జరిపిన చర్చల్లోనూ యాజమాన్యం మొండి వైఖరి అవలంభించింది. కీలకమైన సమస్యలపై ఎటూ తేల్చకుండా దాటవేత వైఖరి అవలంభించింది. పదేపదే విజ్ఞప్తి చేసినా ఫలితం లేకపోవడంతో సమ్మె అనివార్యంగా మారింది. ఈ నేపథ్యంలో విడుదల చేసిన ప్రకటనలో 15వ తేది నుండి జరగనున్న సమ్మెను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ కార్మికులకు పిలుపునిచ్చింది. ఈ మేరకు స్ట్రగుల్ కమిటీ ఛైర్మన్ పి.సుదర్శన్ రెడ్డి (యునైటెడ్ ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ యూనియన్), ప్రధాన కార్యదర్శి వి.సుబ్బిరెడ్డి (ఎపి పవర్ ఎంప్లాయిస్ యూనియన్) ఉపాధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు (యునైటెడ్ ఎలక్ట్రిసిటి కాంట్రాక్టు వర్కర్సు యూనియన్), వి. గంగయ్య (ఎపి ఎలక్ట్రిసిటి వర్కర్స్ యూనియన్), ఎ.రాజేష్ (ఎనర్జీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్), సభ్యులు వై. సునీల్‌కుమార్ (యుఇఇయు జెఎల్ఎం గ్రేడ్2) తదితరులు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటనలో కొన్ని సంఘాలనే చర్చకు పిలవడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 'విభజించి - పాలించు' అన్న రీతిలో యాజమాన్యం వ్యవహరిస్తోందని తెలిపారు.. ప్రభుత్వ పోరాటాలను అణిచివేయాలనే నిరంకుశవైఖరి అవలంభిస్తూ కార్మికులను, సంఘాలను లెక్కచేయకుండా బెదిరింపు ధోరణితో వ్యవహరిస్తుంది. విద్యుత్ సంస్థలో ఉన్న అన్ని కాంట్రాక్ట్ ఉద్యోగ, ఇంజనీర్స్, సామాజిక తరగతుల వారీ సంఘాలన్నింటినీ భాగస్వామ్యులను చేయడం ద్వారా ప్రభుత్వం, యాజమాన్యంపై బలంగా ఒత్తిడి తేవచ్చని సోమవారం నాడు జరిగిన చర్చల్లో పాల్గొన్న సంఘాలు సూచించాయి. 15వ తేది నుండి జరిగే సమ్మెకు యాజమాన్యం, ప్రభుత్వమే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు

కీలక సమస్యలపై స్పష్టత ఇవ్వలేదు : ఎపిఎస్‌పిఇజెఎసి

కీలకమైన సమస్యల పరిష్కారం విషయంలో యాజమాన్యం ఎటువంటి స్పష్టత ఇవ్వలేదని చర్చల్లో పాల్గొన్న ఎపి స్టేట్ పవర్ ఎంప్లాయీస్ జెఎసి తెలిపింది. సోమవారం సాయంత్రం ఐదు గంటల నుండి 7.30 గంటల వరకు జరిగిన చర్చల అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆ సంఘ నాయకులు ప్రభుత్వ వైఖరి కారణంగా గతంలో ప్రకటించిన విధంగా 15 వ తేది నుండి సమ్మె యధాతథంగా కొనసాగుతుందని చెప్పారు. మంగళవారం వర్క్‌టు రూల్ పాటించాలని కార్మికులను కోరారు. అంతకుముందు జరిగిన చలో విజయవాడ కార్యక్రమంలో జెఎసి ఛైర్మన్ ఎస్. కృష్ణయ్య మాట్లాడుతూ దశల వారీగా ఆందోళనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా యాజమాన్యం నుంచి ఎటువంటి స్పందనా లేదన్నారు. జెఎసి కన్వీనర్ ఎం.వి రాఘవరెడ్డి మాట్లాడుతూ.. గత నెల రోజుల నుంచి నిరసనలు తెలుపుతున్నా యాజమాన్యం నుంచి స్పందన లేకపోవడంతో తప్పని సరి పరిస్థితుల్లో సమ్మెకు వెళ్లాల్సివస్తోందన్నారు.

హింసను ప్రోత్సహిస్తోన్న బిజెపి

- మితవాద ధోరణులు పెరుగుతుండడం ప్రమాదకరం
- ఐద్వా రాష్ట్ర 16వ మహాసభలో సామాజికవేత్త తీస్తా సెతల్వాద్

ప్రజాశక్తి- అనంతపురం ప్రతినిధి

కేంద్రంలోని అధికారంలో ఉన్న బిజెపి హింసను ప్రోత్సహిస్తోందని సామాజికవేత్త తీస్తా సెతల్వాద్ ఆందోళన వ్యక్తం చేశారు. మూడు రోజులపాటు జరగనున్న ఐద్వా 16వ రాష్ట్ర మహాసభ సోమవారం అనంతపురం నగరంలోని ఎంకెఎం ఫంక్షన్ హాలు లక్ష్మీసెహగల్ ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమైంది. మహాసభ ప్రారంభానికి ముందు ఐద్వా పతాకాన్ని సీనియర్ నాయకులు ఒడ్డుపల్లి నాగమ్మ ఆవిష్కరించారు. రబీయాబి వేదికపై జరిగిన కార్యక్రమంలో మొదట అమరులైన 13 మంది ఐద్వా నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంతాప తీర్మానం అనంతరం కె.ప్రభావతి, సావిత్రి, కె.శ్రావణి, హైమావతి, ఎస్‌కె.మున్వర్ అధ్యక్షవర్గంగా మహాసభ ప్రారంభమైంది. ఆహ్వాన సంఘం అధ్యక్షులు పద్మజ ప్రారంభోపన్యాసం చేశారు. అనంతరం ముఖ్యఅతిథి తీస్తా సెతల్వాద్ ప్రసంగించారు. ప్రపంచవ్యాప్తంగా మితవాద ధోరణులు పెరుగుతున్నాయని, ఇవి ప్రజాస్వామానికి ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలోనూ ఇప్పుడు అధికారంలో ఉన్నది మితవాద ప్రభుత్వమేనని వివరించారు. స్వాతంత్రోద్యమంలో ఏ మాత్రమూ భాగస్వామి కాని వారు, జాతీయ పతాకాన్ని 2000 సంవత్సరం వరకు ఆమోదించని వారు ఇప్పుడు దేశాన్ని పాలిస్తున్నారన్నారు. మైనార్టీలకు వ్యతిరేకంగా హిందువులను రెచ్చగొడుతున్నారని, హిందుత్వవాదాన్ని ప్రజల మెదళ్లలోజొప్పించి మైనార్టీలు, దళితులు, క్రైస్తవులపై దాడులు చేయిస్తున్నారని విమర్శించారు. గతంలో యాంటీ సిక్కుల ఘటన, మీరట్ ఘటన, గుజరాత్‌లో జరిగిన అల్లర్లను ఆమె ప్రస్తావించారు. అప్పట్లో అవి ఎప్పుడో జరిగాయి, 2014 నుంచి ఇటువంటి ఘటనలు నిరంతరాయంగా జరుగుతుండడంతో హింస సర్వసాధారణ అంశంగా చూసే పరిస్థితులు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గో రక్షణ పేరుతోనూ, ఇతర పేర్లతోనూ రాజ్యమే వెనకుండి దాడులు చేయిస్తోందన్నారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్.గవాయిపై జరిగిన దాడి దీనికి పరాకాష్ట అని పేర్కొన్నారు. చిన్న ఘటనలపైనే కేసులు పెట్టే ఢిల్లీ పోలీసులు ఈ ఘటనపై చూసీచూడనట్టు వ్యవహరించడం విచారకరమన్నారు. రోహిత్ వేముల తరహాలోనే ఇటీవల మధ్యప్రదేశ్‌లో సోమనాథ్ సూర్యవంశ్ మృతి చెందారని వివరించారు. ప్రజాస్వామ్యంలో ప్రధానమైన ఎన్నికల ప్రక్రియ కూడా ప్రహసనంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. 1975లో ఎమర్జెన్సీ తర్వాత తర్వాత ఎన్నికలు జరిగితే, ఆ సమయంలోనూ ఎవ్వరికీ ఎన్నికల సంఘంపై సందేహాలు కలగలేదని గుర్తు చేశారు. ఇప్పుడు ఎన్నికల సంఘంపై అనేక సందేహాలు ప్రజల్లో నెలకొన్నాయని తెలిపారు. ఒక నివేదిక ప్రకారం గడిచిన ఎన్నికల్లో 79 స్థానాల్లో గెలుపోటముల్లో అవకతవకలు జరిగాయని చెబుతున్నారని వివరించారు. ఎన్నికలు సక్రమంగా జరిగి ఉంటే ప్రభుత్వం ఏర్పాటులో వేరే విధంగా ఉండేదన్నారు. ప్రస్తుతం బీహార్ ఎన్నికల్లో 65 లక్షల ఓట్లు తొలగించారని వివరించారు. ఇది రాబోయే రోజుల్లో ఇతర ప్రాంతాల్లోనూ విస్తరించే అవకాశముందని తెలిపారు. ఇటువంటి వాటికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామికవాదులు, పురోగామి శక్తులు మరింతగా బలపడాల్సిన అవసరముందన్నారు. మహాసభలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి దుర్గా భవాని సౌహార్ద సందేశమిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల హక్కులను హరిస్తున్నాయని విమర్శించారు. మహిళా హక్కుల కోసం సాగే పోరాటంలో మహిళా సంఘాలన్నీ ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జాతీయ అధ్యక్షులు శ్రీమతి టీచర్, కార్యదర్శి మరియం ధావలే, కోశాధికారి ఎస్.పుణ్యవతి, రాష్ట్ర అధ్యక్షులు ప్రభావతి, ప్రధాన కార్యదర్శి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా రాష్ట్ర మహాసభలో మాట్లాడుతున్న సామాజికవేత్త తీస్తా సెతల్వాద్

కల్వర్టును ఢీకొన్న మినీ బస్సు

- ఒకరు మృతి, 19 మందికి గాయాలు

ప్రజాశక్తి - టంగుటూరు (ప్రకాశం జిల్లా)

మినీ బస్సు కల్వర్టును ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా 19 మందికి గాయాలైన ఘటన సోమవారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... చిత్తూరు జిల్లా పలమనేరు నుండి విద్యుత్ శాఖకు చెందిన వారు 20 మంది మినీబస్సులో విజయవాడకు వెళ్తున్నారు. వల్లూరులోని రైస్ కాలేజీ దాటిన తర్వాత మినీ బస్సు డ్రైవర్ నిద్రమత్తులో రోడ్డు పక్కన ఉన్న కల్వర్టును ఢీ కొట్టారు. దీంతో, బస్సు పక్కనే ఉన్న కాలువలోకి బోల్తా పడింది. మినీ బస్సులో ప్రయాణిస్తున్న చిత్తూరు జిల్లా, గంగవరం మండలం, పత్తికొండకు చెందిన కామాటం చరణ్‌కుమార్ (35) మృతి చెందారు. మరో 19 మందికి గాయాలయ్యాయి. చరణ్‌కుమార్ పత్తికొండ సచివాలయంలో ఎనర్జీ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. ఆయనకు భార్య ప్రీతి, నాలుగేళ్ల కుమార్తె లిఖిత ఉన్నారు. సంఘటనా స్థలాన్ని ఒంగోలు డిఎస్‌పి రాయపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘటనా స్థలాన్ని టంగుటూరు ఎస్ఐ నాగమల్లేశ్వరరావు పరిశీలించి, సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

రిలే నిరాహార దీక్షా చేపట్టిన విఆర్‌ఎలు

విఆర్‌ఎల పే స్కేల్ జీతాలు పెంచి ఆదుకోవాలి

- సిఐటియు రాష్ట్ర కోశాధికారి కెఆర్‌కె మూర్తి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విఆర్‌ఎలకు పే స్కేల్ జీతాలు చెల్లించి వారి కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని సిఐటియు రాష్ట్ర కోశాధికారి కెఆర్‌కె మూర్తి డిమాండ్ చేశారు. ఎపి గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (గ్రామ సేవకుల సంఘం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యాన విజయవాడ ధర్నా చౌక్‌లో సోమవారం రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. గత ఎనిమిదేళ్లుగా జీతాలు పెరగకపోవడంతో విఆర్‌ఎల కుటుంబాలు అర్ధాకలితో కాలం వెళ్లదీస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నాయే తప్ప విఆర్‌ఎల జీవితాల్లో మార్పులు రావడం లేదన్నారు. ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే విఆర్‌ఎల జీతాలు పెంచుతామని సిఎం చంద్రబాబు ప్రతిపక్ష నేత హోదాలో హామీనిచ్చారని గుర్తు చేశారు. కూటమి అధికారంలోకి వచ్చి 15 నెలలైనా నేటికీ విఆర్‌ఎలకు జీతాలు పెంచలేదని ఆయన విమర్శించారు. విఆర్‌ఎల సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ బందగీ సాహెబ్ మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా విఆర్‌ఎలతో చేయిస్తున్న నైట్ డ్యూటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న విఆర్‌ఒ, రికార్డు అసిస్టెంట్, అటెండర్, నైట్ వాచ్‌మెన్ పోస్టులను భర్తీ చేయాలని, నామినీలను విఆర్‌ఎలుగా గుర్తించకుండా పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రిలే నిరాహార దీక్షలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి త్రినాథరావు, కోశాధికారి రవికుమార్, అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు కొండబాబు, ప్రకాశం, నెల్లూరు, వైఎస్ఆర్ కడప జిల్లా అధ్యక్షులు జ్యోతి, లచ్చన్న, నాగేంద్ర, వెంకటపతి, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బయ్య, విజయనగరం జిల్లా అధ్యక్షులు గురుమూర్తి, అన్నమయ్య, గుంటూరు, శ్రీకాకుళం, పల్నాడు జిల్లాల నాయకులు బాషా, నాగేశ్వర్, సాంబశివరావు, రమణ, సుబ్బారావు, సంజీవరావు పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర మహాసభ లోగో ఆవిష్కరణ

- అందరికీ విద్య, వైద్యం, ఉపాధి దక్కాలి : ప్రసన్నకుమార్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఎస్‌ఎఫ్‌ఐ 25వ రాష్ట్ర మహాసభ లోగోను తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు. జిల్లా విద్యాశాఖ అధికారి నాగేంద్రకుమార్, ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రాంతీయ అధికారి రాజశేఖర్ రెడ్డి, మహాసభ ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు టెంకాయల దామోదరం, ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న కుమార్, బిసి వెల్ఫేర్ ఉప సంచాలకులు భరత్ పాల్గొన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ... ఆధ్యాత్మిక, సాంస్కృతిక కేంద్రంగా ఉన్న తిరుపతి నగరంలో 38 సంవత్సరాల తరువాత డిసెంబర్ 12, 13, 14న రాష్ట్ర మహాసభ జరుగుతుందని తెలిపారు. అందరికీ విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు దక్కాలని ఎస్‌ఎఫ్‌ఐ పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అక్బర్, రవి, జిల్లా ఉపాధ్యక్షులు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

25వ రాష్ట్ర మహాసభ లోగోను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్

50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

- రైతులకు ఉచితంగా టార్పాలిన్లు
- దళారుల కట్టడికి కొత్త యాప్ : మంత్రి మనోహర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి, ఎంవిపి.కాలనీ (విశాఖ)

ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయనున్నట్లు పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ధాన్యం సేకరణపై ఉత్తరాంధ్రలోని ఆరు జిల్లాల అధికారులతో శ్రీకాకుళం కలెక్టరేట్‌లో సోమవారం సమీక్షించారు. అనంతరం జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో రైతు సంఘాలు, మిల్లర్లతో ముఖాముఖి నిర్వహించి విలేకరులతో మాట్లాడారు. ఖరీఫ్‌లో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రానుందని, అందులో 50 లక్షలు కొనుగోలు చేస్తామని చెప్పారు. ధాన్యం కొనుగోలులో రైతు సేవా కేంద్రాలు, మిల్లర్లు వేర్వేరు కంపెనీల పరికరాలను ఉపయోగించడం వల్ల తేమ శాతంలో తేడాలు వచ్చాయని, ఇప్పుడు అందరికీ ఒకే కంపెనీ పరికరాలను అందజేస్తామని చెప్పారు. ధాన్యం కొనుగోలులో దళారుల కట్టడికి కొత్త యాప్ తీసుకొస్తున్నామని, అవకతవకలకు పాల్పడినట్లు తేలితే పోలీసులు కేసులు నమోదు చేస్తారని చెప్పారు. వర్షాల బారి నుంచి పంటలను కాపాడుకునేందుకు రైతులకు ఉచితంగా టార్పాలిన్లు అందిస్తామని తెలిపారు. ధాన్యం కొనుగోలు సందర్భంగా ఏటా రైతులు పడుతున్న అవస్థలు, మిల్లర్లతో ఇబ్బందులు, దళారుల ప్రమేయం తదితర అంశాలపై ఎపి రైతు సంఘం శ్రీకాకుళం, విజయనగరం జిల్లా కార్యదర్శులు, నాయకులు మంత్రి మనోహర్ దృష్టికి తీసుకెళ్లారు.

విశాఖలో మూడు అంతర్గత చెక్ పోస్టులు

బియ్యం తీసుకొచ్చే వాహనాలను నిరంతరం తనిఖీ చేయడానికి విశాఖపట్నం పోర్టు ప్రాంతంలో మూడు అంతర్గత చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్టు విశాఖలో మంత్రి తెలిపారు. గాజువాక గేట్ వే సిఎఫ్ఎస్ షీలా నగర్ వద్ద, శ్రావణ్ సిఎఫ్ఎస్ షీలా నగర్ వద్ద, బిపిఎల్ ఇంటిగ్రల్ సిఎఫ్ఎస్ పెదగంట్యాడ వద్ద ఏర్పాటు చేసిన ఈ చెక్‌పోస్టులు 24 గంటలు పనిచేస్తాయని తెలిపారు. పిడిఎస్ బియ్యం అవునో, కాదో గుర్తించడానికి 700 మొబైల్ రాపిడ్ కిట్స్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు.

ఉల్లి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- క్వింటాలుకు రూ.2500 ఇవ్వాలి
- ఉల్లి నిలువ కోసం షెడ్లు నిర్మించాలి
- సదస్సులో ఏపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

ఉల్లి రైతులకు గిట్టుబాటు ధర క్వింటాకు రూ.2500 ఇచ్చి, గ్రామాల్లో షెడ్లు నిర్మించి ప్రభుత్వం ఆదుకోవాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉల్లి రైతుల సమస్యలపై సోమవారం కర్నూలు కార్మిక కర్షక భవన్‌లో సదస్సు జరిగింది. ఎపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎ.కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సులో కె.ప్రభాకర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో 45 వేల ఎకరాల్లో ఉల్లి సాగు చేశారని, ఎకరాకు రూ.లక్షకుపైగా రైతులు పెట్టుబడి పెట్టారని తెలిపారు. క్వింటాకు రూ.300 నుంచి రూ.500 లోపే ధర పలకడంతో ఉల్లి రైతులు ఆందోళన చేయగా రాష్ట్ర ప్రభుత్వం రూ.1200 క్వింటాకు మద్దతు ధర ప్రకటించిందని గుర్తు చేశారు. కానీ ఏ ఒక్క రైతుకూ ఇంతవరకు అమలు కాలేదని విమర్శించారు. అంతలోనే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోళ్లు నిలిపేసి ఉల్లి రైతులకు హెక్టారుకు రూ.50 వేల నష్టపరిహారం ఇస్తామని ప్రకటించిందన్నారు. మార్కెట్లో దళారుల వ్యవస్థ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

కర్నూలు మార్కెట్‌లో నిరసన తెలుపుతున్న ఎపి రైతుసంఘం నేతలు ప్రభాకర్‌రెడ్డి, రామకృష్ణ, ఉల్లి రైతులు

ఉల్లిరైతుల పోరాట కమిటీ ఏర్పాటు

ఉల్లి రైతుల పోరాట కమిటీ కన్వీనర్‌గా బొల్లవరం గోపాల్, కోకన్వీనర్లుగా దేవమాడ రామచంద్రుడు, కేతవరం బుగ్గ రాముడు ఎన్నికయ్యారు. 29 మందితో ఉల్లి రైతుల పోరాట కమిటీ ఏర్పాటైంది.

మార్కెట్ వరకు ఉల్లి రైతుల ప్రదర్శన

సదస్సు అనంతరం కార్మిక కర్షక భవనం నుండి రైతులు ర్యాలీగా వ్యవసాయ మార్కెట్ వరకు వెళ్లి అక్కడ ధర్నా నిర్వహించారు. మార్కెట్ యార్డ్ కార్యదర్శి జయలక్ష్మి లేనందున వినతిని గోడకు అతికించారు.

భూసేకరణలో నేతన్న స్థలం

- ఆదుకోవాలని బాలకృష్ణ నివాసం ఎదుట ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - హిందూపురం

శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నివాసం ముందు ఓ రైతు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. సోమవారం జరిగిన ఈ సంఘటన కలకలం రేపింది. స్థానికుల సమాచారం మేరకు... హిందూపురం మండలం బాలంపల్లికి చెందిన రైతు బాలాచారి సోమందేవ్‌పల్లిలో చేనేత కార్మికునిగా జీవనం సాగిస్తున్నారు. గతంలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఆయన మగ్గం కాలిపోయింది. దీంతో అప్పటి జెయింట్ కలెక్టర్ బాలంపల్లిలో ఒకటిన్నర సెంట్ల స్థలం ఇచ్చారు. ఈ నేపథ్యంలో కుటుంబపోషణకు అప్పులు ఎక్కువ కావడంతో తనకు ఉన్న వ్యవసాయ భూమిని అమ్ముకున్నారు. తనకిచ్చిన స్థలంలో ఇంటిని నిర్మించుకోవాలనుకున్నాడు. ఎపిఐఐసి వారు పరిశ్రమల కోసం బాలంపల్లి, ఇతర గ్రామాల్లో భూసేకరణ చేపట్టారు. బాలాచారికి ప్రభుత్వం కేటాయించిన ఒకటిన్నర సెంటు భూమి భూసేకరణలో పోతోంది. తనకు న్యాయం చేయాలని అధికారులను, నాయకులను ఆశ్రయించాడు. ఎలాంటి స్పందనా లేకపోవడంతో సోమవారం హిందూపురంలో బాలకృష్ణ ఇంటి ముందు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. గమనించిన పోలీసులు అడ్డుకొని వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌కు తరలించారు.

బాలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని ప్లకార్డులతో ప్రదర్శన

బాలకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలంటూ ఆయన అభిమానులు హిందూపురం రూరల్ మండలం కిరికెర వద్ద బాలయ్య కాన్వాయి ముందు ప్లకార్డులు ప్రదర్శించారు. బసవన్నపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాలలో తరగతి గదుల ప్రారంభం.. అనంతరం బిటి రోడ్ ప్రారంభానికి వెళ్లే సమయంలో బాలయ్య అభిమానులు కాన్వాయికి అడ్డుగా నిలిచారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ బాలకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలని నినాదాలు చేశారు. బాలకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలంటూ మున్సిపల్ ఛైర్మన్ రమేష్ కుమార్, ఆయన అభిమానులు అంబేద్కర్ సర్కిల్‌లో నినాదాలు చేశారు.

చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న లక్ష్మణరావు, నాయకులు

18 నుంచి చెకుముకి సైన్స్ సంబరాలు

- జెవివి రాష్ట్ర అధ్యక్షులు కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జన విజ్ఞాన వేదిక (జెవివి) ఆధ్వర్యాన ఈ నెల 18 నుంచి చెకుముకి సైన్స్ సంబరాలు ప్రారంభం కానున్నాయని మాజీ ఎమ్మెల్సీ, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కెఎస్ లక్ష్మణరావు తెలిపారు. విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాల స్థాయిలో ఈ నెల 18న, మండల స్థాయిలో వచ్చే నెల ఒకటో తేదీన, జిల్లా స్థాయిలో వచ్చే నెల 23న, రాష్ట్ర స్థాయిలో డిసెంబరు 12 నుంచి మూడు రోజులపాటు ఈ సంబరాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. శాస్త్రవేత్తలతో ముఖాముఖి, హ్యాండ్స్ ఆన్ ఎక్స్‌పరిమెంట్, విజ్ఞాన వినోద, ఫీల్డ్ ట్రిప్స్ వంటి అంశాలను ఈ సంబరాల్లో పొందుపరిచినట్లు ఆయన వివరించారు. విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని ఒక జీవన విధానంగా కలిగి ఉండేలా ప్రోత్సహించేందుకు జెవివి కృషి చేస్తోందన్నారు. శాస్త్రీయ దృక్పథ ప్రచారంలో భాగంగా నిర్వహించనున్న చెకుముకి సైన్స్ సంబరాల్లో పెద్దయెత్తున విద్యార్థులు పాల్గొనేలా ఉపాధ్యాయులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు, తల్లిదండ్రులు, విద్యావంతులు కృషి చేయాలని కోరారు. డాక్టర్ వసుంధర మాట్లాడుతూ.. ఈ చెకుముకి సైన్స్ సంబరాలు విద్యార్థుల్లో సైన్స్‌పై అవగాహన, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులు ఈ సంబరాల్లో పాల్గొని జయప్రదం చేయాలని, ఆ దిశగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించాలని కోరారు. ఈ సందర్భంగా చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలగా శ్రీనివాస్, కార్యదర్శి బోయ రవి, జెవివి నాయకులు శోభన్ కుమార్, రాజశేఖర్, డాక్టర్ లెనిన్ బాబు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌ను అడ్డుకోవాలి : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నారాయణ విద్యా సంస్థ ప్రవేశాల కోసం టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తూ ప్రతి విద్యార్థి నుంచి రూ.100 వసూలు చేసి గెలుపొందిన విద్యార్థికి రూ.కోటి ఇస్తామంటూ ప్రచారం చేయడాన్ని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రామ్మోహనరావు, ప్రసన్నకుమార్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బాధ్యతాయుతమైన మంత్రి పదవిలో ఉన్న పి నారాయణ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల్లో ప్రవేశాల కోసం ఈ విధమైన టాలెంట్ టెస్ట్‌లు నిర్వహించడం సిగ్గు చేటన్నారు. పేద విద్యార్థుల పట్ల నారాయణ విద్యా సంస్థలకు నిజంగా ప్రేమ ఉంటే ఆ విద్యా సంస్థల్లో 10 శాతం సీట్లు ఉచితంగా పేదలకు కేటాయించి నిజాయతీని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. నారాయణ విద్యా సంస్థల విషయంలో విద్యాశాఖ అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరించడం సరైంది కాదన్నారు. ఈ టాలెంట్ టెస్ట్‌లను కొనసాగిస్తే అడ్డుకుంటామన్నారు. న్యాయస్థానం ఆదేశాలను కూడా నారాయణ విద్యాసంస్థలు పట్టించుకోవడం లేదన్నారు.

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు ప్రమోషన్లు

- 10 మంది సభ్యులతో మంత్రివర్గ ఉపసంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు ఉద్యోగోన్నతులు కల్పించేలా ప్రభుత్వం కార్యాచరణ అడుగులు వేస్తోంది. ఈ ప్రక్రియలో భాగంగా సోమవారం జిఓ ఆర్‌టి నెంబరు 1859ని విడుదల చేసింది. ఉద్యోగుల ప్రమోషన్లు, వారి సమస్యలపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని మంత్రివర్గ ఉపసంఘాన్ని ఆదేశించింది. మంత్రివర్గ ఉపసంఘంలో సభ్యులుగా డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్, మంత్రులు డోలా బాలవీరాంజనేయస్వామి, పయ్యావుల కేశవ్, పి నారాయణ, సత్యకుమార్ యాదవ్, కింజరాపు అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, సంధ్యారాణి, గొట్టిపాటి రవికుమార్ ఉన్నారు.

మంత్రుల కమిటీ తన బాధ్యతలను నిర్వహించేందుకు అవసరమైతే ఏ ఇతర శాఖ నుంచైనా నిపుణుడి సహకారం తీసుకోవచ్చని జిఓలో పేర్కొంది. మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించడం పట్ల గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక ఛైర్మన్ ఎమ్‌డి జానిపాషా, సెక్రటరీ జనరల్ విప్పర్తి నిఖిల్‌కృష్ణ, కన్వీనరు షేక్ అబ్దుల్ రజాక్ హర్షం వ్యక్తం చేశారు.

HDFC BANK
We understand your world

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు, సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏమనగా దిగువ పేర్కొన్న ఖాతాలకు సంబంధించి తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు వేలం వెయ్యడానికి ప్రతిపాదించబడినది. ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు తాము స్వయంగా సంతకం చేసిన ఋణ ఒప్పంద పత్రంలోని నియమ నిబంధనల ప్రకారం, తాము తీసుకున్న ఋణాలను చెల్లించకపోవడం, ఋణ బకాయిలు చెల్లించవలసిందిగా హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు లిమిటెడ్ (బ్యాంకు) నోటీసులు జారీ చేసినప్పటికీ బకాయి చెల్లింపులో విఫలం చెందడంతో సదరు తాకట్టు పెట్టిన బంగారు నగలు వేలం వేయబడతాయి. దిగువ పేర్కొన్న ఖాతాల్లోని ఋణం మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా ఋణగ్రహీతలకు 7 రోజుల తుది గడువుతో నోటీసు(లు) జారీచేయబడింది. ఒకవేళ సదరు ఋణ మొత్తం చెల్లించడంలో విఫలమైన పక్షంలో తనఖా పెట్టిన మొత్తం బంగారాన్ని మరో నోటీసు జారీచేయకుండా వేలం వేసే హక్కు బ్యాంకు కలిగియుంది. బ్యాంకుకు చెల్లించవలసిన ఋణ మొత్తం చెల్లించడంలో ఋణగ్రస్తులు నిర్లక్ష్యం వహించడంతో, ఋణ ఒప్పంద నియమాల ప్రకారం బ్యాంకుకున్న హక్కులను అమలు చేస్తూ, తాకట్టు పెట్టిన బంగారం మొత్తాన్ని వేలం వేయడం ద్వారా అమ్మకాలు చేపట్టి రుణగ్రహీతలు బ్యాంకుకు చెల్లించవలసిన ఋణం మొత్తాన్ని రాబట్టుకోవాలని నిర్ణయించింది.

దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం దిగువ తెలిపిన శాఖల వద్ద తేది: **22-10-2025**, మ॥ గం॥ **03:30** ని॥ల నుండి వేలం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో దిగువ తెలిపిన తేదీన తనఖా పెట్టిన సెక్యూరిటీ వేలం నిర్వహించకపోయినా లేదా పూర్తి కాకపోయినా, ఏదేని తదుపరి తేదీన సదరు వేలం నిర్వహించుటకు లేదా కొనసాగించుటకు బ్యాంకు హక్కు కలిగి ఉంటుంది.

క్ర. సం.	లోన్/రిఫరెన్స్ నం.	రుణగ్రహీత పేరు	ఋణం (రూ.)	వేలం జరుగు ప్రదేశం
1	75851299	కాకర్ల నోమునగ సాయిరామగణేష్	150600	విశాఖపట్నం (0050) బ్రాంచ్ - పొట్లూరి క్యాసిల్, 1వ అంతస్తు, రేమండ్ షో రూమ్ పైన, 48-14-9, ద్వారకా నగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530016
2	75205695	మోకా బాల పరమేశ్వర్	50000	కాకినాడ (0426) బ్రాంచ్ - 11-1-7, మీనాక్షి మనోర్, రామారావు పేట, 3వ లిండ్, ప్రకాశం వీధి, కాకినాడ, ఆంధ్రప్రదేశ్-533004
3	73600975	మారెల్లా మారలైన్ ఆదర్శ	938000	నెల్లూరు (0473) బ్రాంచ్ - డోర్ నెం. 16-3-207 & 208, రామలింగపురం మెయిన్ రోడ్, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ -524003
4	75826972	అరణి సుజీత్ కుమార్	59000	
5	75906158	షేక్ దాదాపీర్	145000	అనంతపురం(0705) బ్రాంచ్ - 11/165-1, MS మాన్షన్, సుభాష్ రోడ్, మేడా పెట్రోల్ బంక్‌తో పాటు, అనంతపురం, ఆంధ్రప్రదేశ్-515001
6	75987862	చిప్పల జ్యోతిర్మయి	198000	గూడూరు (0973) బ్రాంచ్ - SR కాంప్లెక్స్, RTC బస్టాండ్ దగ్గర, షిర్డీ సాయి నగర్, గూడూరు, నెల్లూరు జిల్లా, గూడూరు, ఆంధ్రప్రదేశ్-52410
7	74555898	యడర్ల వరలక్ష్మి	75000	ప్రొద్దుటూరు (1013) బ్రాంచ్ - కృష్ణ ఆర్కేడ్, గాంధీ రోడ్, సుందరాచర్లు క్లబ్ ఎదురుగా, ప్రొద్దుటూరు, ఆంధ్రప్రదేశ్-516360
8	75013910	అకోజు రాజేష్	49100	అనకాపల్లి(1032) బ్రాంచ్ - 14-8-14, సత్యనారాయణ థియేటర్ ఎదురుగా, మెయిన్ రోడ్, విశాఖపట్నం, అనకాపల్లి, ఆంధ్రప్రదేశ్-531002
9	75845155	చెల్లపు నాగ అప్పారావు	45500	
10	75154656	మల్లా మోహన్‌మురళి కృష్ణ	72400	NAD కొత్త రోడ్ (1604) బ్రాంచ్ - డోర్ నం.-58-1-357, శ్యామల ఆర్కేడ్, భాష్యం స్కూల్ దగ్గర, నాడ్ కోతా రోడ్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530027
11	75452689	ఆకుల బాలచంద్రుడు	284000	ఆళ్లగడ్డ(1938) బ్రాంచ్ - డోర్ నం.8-1-63, T.B రోడ్, ఆళ్లగడ్డ, నంద్యాల జిల్లా, ఆంధ్రప్రదేశ్-518543
12	73662569	కురబ కృష్ణ	140000	రాయదుర్గ్(2025) బ్రాంచ్ - నెం.10-1-136/3, గ్రౌండ్ ఫ్లోర్, లక్ష్మీ ప్లాజా, కనేకర్ రోడ్, రాయదుర్గ్, ఆంధ్రప్రదేశ్-515865
13	75846094	ఆలూరి సురేష్	183000	బద్వేల్ (2275) బ్రాంచ్ - డోర్ నం.8-3-34, మైదుకూరు రోడ్, M.V.పల్లి, గోపవరం మండలం, బద్వేల్, ఆంధ్రప్రదేశ్-516227
14	75781154	కలకత అంకయ్య	180000	
15	74154122	సిద్దం చిన్నా	30500	
16	74056066	కుంజేటి వెంకటరత్నం	1351000	కళ్యాణదుర్గ్ (2280) బ్రాంచ్ - 8-231-6, S.No.443/2, S.V.S రెసిడెన్సీ, అనంతపురం రోడ్, కళ్యాణదుర్గ్, ఆంధ్రప్రదేశ్-515761
17	75687191	జె సామియేలు	83000	పుత్తూర్ (2384) బ్రాంచ్ - డోర్. నెం. 8-112-1, RTC బస్టాండ్ పక్కన, తిరుపతి రోడ్, పుత్తూర్ , A.P - 517583
18	75667406	ఒసిపిల్లి కొండయ్య	90000	చీరాల (2392) బ్రాంచ్ - డోర్ నెం 13-11-10, పొలిమెర రోడ్, M M R కాంప్లెక్స్, చీరాల, ఆంధ్రప్రదేశ్-523157
19	4000525816	చెంబేటి సుధాకర్	281000	సరస్వతి NGR - నెల్లూరు (2578) బ్రాంచ్ - డోర్ నెం: 24-11-1218/1, ప్లాట్ నెం: 886, మాగుంట లేఅవుట్, నెల్లూరు, ఆంధ్ర ప్రదేశ్-524002
20	75488620	సవరపు పురుషోత్తం	75000	K T RD-తిరుపతి (2703) బ్రాంచ్ - 6-1-69C, K T రోడ్, తిరుపతి, ఆంధ్రప్రదేశ్-517501
21	75642204	లోలుగు సతీష్	41000	గాజువాక (2813) బ్రాంచ్ - డోర్ నెం 6-67-13, శ్రీ సూర్య కాంప్లెక్స్, NH-5, చినగంట్యాడ బస్ స్టాప్ ఎదురుగా, గాజువాక, ఆంధ్రప్రదేశ్-530026
22	75158900	చీకటి వంశీ కృష్ణ	32200	
23	75935317	నట్టా అశోక్ నాయుడు	89400	గాంధీ పార్క్-గుంటూర్ (2825) బ్రాంచ్ - డోర్ నెం: 24-3-24, గ్రౌండ్ ఫ్లోర్, GTరోడ్, హిందూ కళాశాల వెనుక, పాత మట్టుపల్లి ఎలక్ట్రానిక్ షాప్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-03
24	75946082	ఎం చంద్రశేఖర్ నాయక్	162000	పీలేరు(2963) బ్రాంచ్ - నం. 1-7-48, తిరుపతి రోడ్, సబ్-ట్రెజరీ ఆఫీస్ దగ్గర, పీలేరు, ఆంధ్రప్రదేశ్-517214
25	75439166	ఎద్దుల పృధ్వినాథ్ రెడ్డి	220000	పులివెందుల (3244) బ్రాంచ్ - 4-11-94-1, అంబక్‌పల్లి రోడ్, గౌతం మోడల్ స్కూల్ పక్కన, పులివెందుల, ఆంధ్రప్రదేశ్-516390
26	75632496	పొత్తూరి వెంకట రమేష్	37800	అద్దంకి (3297) బ్రాంచ్ - డోర్. నం. 30-171, గ్రౌండ్ ఫ్లోర్, బ్యాంగ్లో రోడ్, జిల్లా-బాపట్ల, అంబేద్కర్ విగ్రహం దగ్గర, అద్దంకి, ఆంధ్రప్రదేశ్-523201
27	75861466	గొంగటి నాగరాజ	149000	పలమనేరు (3347) బ్రాంచ్ - 13-208, SRB కాంప్లెక్స్, లింగాయత్ స్ట్రీట్, జిల్లా-చిత్తూరు, పలమనేరు, ఆంధ్రప్రదేశ్-517408
28	75593492	గొంగటి నాగరాజ	91000	
29	75550183	అమలాపురపు వెంకట రాజు	39000	రావులపాలెం(4010) బ్రాంచ్ - D.No. 8-1129, MB కాంప్లెక్స్, NH 5, రావులపాలెం, ఆంధ్రప్రదేశ్-533238
30	75476698	గంటాల రవికుమార్	66000	బనగానపల్లె (4088) బ్రాంచ్ - # 8-291-40, సర్వే నెం.15, మెయిన్ రోడ్, RTC బస్టాండ్ దగ్గర, బనగానపల్లె, ఆంధ్రప్రదేశ్-518124
31	75566386	షేక్ బాబు	107000	వెంకటగిరి (4284) బ్రాంచ్ - HDFC బ్యాంక్ లిమిటెడ్, D.No - 5-157 & 5-158 /1, మరియు 5-158, అమ్మవారిపేట, రిలయన్స్ స్మార్ట్ బజార్ దగ్గర, రైల్వే స్టేషన్ రోడ్, వెంకటగిరి టౌన్, తిరుపతి జిల్లా., ఆంధ్రప్రదేశ్ - 524132-524132-5
32	75535137	జీదవల్లి నరేష్	60000	ఆకివీడు (4333) బ్రాంచ్ 4-15, సోమధారి ప్లాజా, S టర్నింగ్, మెయిన్ రోడ్, ఆకివీడు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్ర ప్రదేశ్-534235
33	74845795	చిన్న వంకేల రమాదేవి	25000	పోరుమామిళ్ల (4988) బ్రాంచ్ - గ్రౌండ్. అంతస్తు, ఇంటి నం. 11-297, రంగ సముద్రం, పోరుమామిళ్ల, జిల్లా. వైయస్ఆర్ కడప, ఆంధ్రప్రదేశ్-516193
34	75455141	లంక సత్యనారాయణ	1200000	నల్లజెర్ల (5553) బ్రాంచ్ - గ్రౌండ్ ఫ్లోర్, 4-17, గ్రాండ్ ట్రంక్ రోడ్, నల్లజెర్ల, జిల్లా. పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534112
35	75542599	సెంథిల్ హరిత	78000	సూళ్లూరుపేట (6947) బ్రాంచ్ - గ్రౌండ్ ఫ్లోర్, 8-3-281/2, VGS బిల్డింగ్, పరమేశ్వరినగర్, సూళ్లూరుపేట, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524121
36	75614729	కొండూరు మహతి	275000	చిత్తూరు టౌన్ (8282) బ్రాంచ్ - గ్రౌండ్ ఫ్లోర్, ఇంటి నెం: 8-341/3, వార్డ్ నెం: 08, గాంధీ రోడ్, చిత్తూరు టౌన్, జిల్లా. చిత్తూరు, ఆంధ్రప్రదేశ్-517001
37	75624620	కొండూరు మహతి	166000	
38	73966117	మల్లికార్జునరావు గ్రంధిశిల	206000	శ్రీశైలం(8689) బ్రాంచ్ - షాప్ నెం: 44 నుండి 49, 1వ అంతస్తు, శ్రీ సిద్ధ రామప్ప షాపింగ్ కాంప్లెక్స్, శ్రీశైలం, జిల్లా కర్నూలు, ఆంధ్రప్రదేశ్-518101
39	73625995	తాడిగడప రవిచంద్ర	13000	చింతలపూడి (9146) బ్రాంచ్ - గ్రౌండ్ ఫ్లోర్, రత్న షాపింగ్ మాల్, మెయిన్ రోడ్, చింతలపూడి, ఆంధ్రప్రదేశ్-534460
40	75668189	లాలం శ్రీను	148000	అచ్యుతాపురం(9292) బ్రాంచ్ - గ్రౌండ్ ఫ్లోర్, కోనం పాలెం, అభిజిత్ గెస్ట్ హౌస్ పక్కన విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-531011
41	75398509	గద్దల రంగడు	76000	నూనెపల్లి (9396) బ్రాంచ్ - H.No.28/982, ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా, నూనేపల్లి, నంద్యాల., నంద్యాల, ఆంధ్రప్రదేశ్-518501
42	75644569	దోనెపూడి శ్రీనిష్	998000	ఎండాడ (9397) బ్రాంచ్ - 2-100/1/2, GF-3, ప్లాట్ నెం 7, 8, 9, మేఫెయిర్ అపార్ట్‌మెంట్స్, ఎండాడ, వైజాగ్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530045
43	75438865	దాసరి సైదులురావు నాయుడు	393300	

ఈ వేలం “ఎక్కడ ఉన్నది అక్కడే” మరియు “ఉన్నది ఉన్నట్లు” ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెట్ విలువ, బరువు లేదా మదింపుకు సంబంధించి ఎటువంటి ప్రాతినిధ్యాలు లేదా వారెంటీలు ఎట్టి పరిస్థితుల్లో బ్యాంకు ఇవ్వదు మరియు ఇవ్వబోదు. తాము ఇవ్వజూపిన విలువ మొత్తాన్ని బిడ్ల రూపంలో దాఖలు చేయడానికి ముందు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెట్ విలువ, బరువు లేదా మదింపు గురించి తమకు తాము ధృవీకరించుకోడం, పరిశీలించుకోడం మరియు సంతృప్తి చెందడం మొదలగు అంశాలు కొనుగోలుదారుల యొక్క ఏకైక మరియు సంపూర్ణ బాధ్యత. వేలం నిర్వహించడానికి నిర్దేశించిన సమయానికి 45 నిమిషాల ముందు వేలందారులు తమ సొంత ఖర్చు మరియు వ్యయంతో, వేలం జరిగే చిరునామాలో నిపుణుల సలహాతో కానీ లేకుండా కానీ బంగారు ఆభరణాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవచ్చు. బ్యాంకు సముచితం అని భావించి నిర్ధారించిన కనీస రిజర్వు ధరకు లోబడి వేలం నిర్వహించబడుతుంది. వేలం విలువ మునుపటి రోజు **IBJA** (ఇండియా బులియన్ అండ్ జువెలర్స్ అసోసియేషన్ లిమిటెడ్) ప్రకారం బంగారం ముగింపు ధరపై ఆధారపడి ఉంటుంది. బ్యాంక్ తన అభీష్టానుసారం విధించటానికి సబబుగా భావించే అదనపు నిబంధనలు మరియు షరతులకు లోబడి సదరు వేలానికి సంబంధించిన వేలం ప్రక్రియ మరియు అమ్మకం (ఒకవేళ ఉంటే) నిర్వహించబడుతుంది. ఒకవేళ పైన పేర్కొన్న రుణగ్రహీత(లు), ఋణ ఒప్పందం ప్రకారం బ్యాంకుకు చెల్లించాల్సిన తన వ్యక్తిగత ఋణ ఖాతా లోని ఋణం మొత్తాన్ని వేలానికి ముందు చెల్లిస్తే, తదుపరి నోటీసు లేకుండా, సదరు ఋణానికి సంబంధించి తనఖా పెట్టిన ఆభరణాలు వేలం నుండి ఉపసంహరించబడతాయి. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మరియు ఎటువంటి కారణం చూపకుండా వేలాన్ని వాయిదా వేయడం లేదా రద్దు చేయడం మరియు ఎటువంటి కారణం చూపకుండా ఏదైనా ఒక బిడ్డును కానీ లేదా అన్ని బిడ్లను కానీ రద్దు చేయడం లేదా తిరస్కరించడం వంటి సంపూర్ణ విచక్షణాధికారాలు బ్యాంకు అధీకృత అధికారి కలిగియున్నారని తెలియచేయడమైనది.

ప్రదేశం: హైదరాబాద్, తేది: 14-10-2025

అధీకృత అధికారి
HDFC బ్యాంకు లిమిటెడ్

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ (kotak)
నమోదిత కార్యాలయం : 27 బికెసి, సి 27, జి బ్లాక్, బాంద్ర కుర్ల కాంప్లెక్స్, బాంద్ర (ఈ), ముంబై-400051
కార్పొరేట్ కార్యాలయం : కొటక్ ఇన్ఫినిటీ, బిల్డింగ్ నెం.21, ఇన్ఫినిటీ పార్క్, జనరల్ ఏ.కే వైద్య మార్గ్, మలాడ్ (ఈ), ముంబై-400097 www.kotak.com

వేలం-నోటీసు

క్రింద పేర్కొన్న ప్రకారం, దిగువ తెలిపిన రుణగ్రహీత/లు బంగారు ఆభరణాలు/వస్తువులను సెక్యూరిటీగా పెట్టి బంగారు రుణ సదుపాయం పొంది ఉన్నారు. బాకీ మొత్తాలు మరియు వాయిదాలను తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత/లు విఫలమైనారు మరియు బాకీ మొత్తాలు తిరిగి చెల్లించుటకు రుణగ్రహీతలను పిలుస్తూ నోటీసులను జారీ చేయడమైనది. అయినప్పటికి, రుణగ్రహీత/లు బాకీ మొత్తాలను తిరిగి చెల్లించుట/క్లియర్ చేసుకోవడంలో విఫలమైనందున బ్యాంకు పేరునా తాకట్టుగా ఉన్న బంగారు ఆభరణాలను బ్యాంకు స్వాధీనపరుచుకొని వేలం వేస్తుంది.

దిగువ పేర్కొన్న బంగారు ఆభరణాల వేలం తేది/తర్వాత ఇక్కడ నిర్వహించబడుతుంది :-
తేది : 24-అక్టోబరు-2025, సమయం : ఉ.11.00 గం.లకు, ప్రదేశం: సంబంధిత శాఖ ఆవరణలు

ఎపిపిఎల్ఎపిఎసి	కక్షిదారుని పేరు	రాష్ట్రం	ఉప ప్రదేశం	శాఖ పేరు	స్థూల బరువు
GLN3840436	చింతల సత్యవతీదేవి	ఎపి	విజయవాడ	సత్యనారాయణపురం	303.5
GLN3786331	షేక్ నాజియ	ఎపి	విజయవాడ	తెనాలి	282.7
GLN3975019	బుద్ధవరపు వెంకట శ్రీ వసుధ	ఎపి	విజయవాడ	అమలాపురం	222.4
GLN3984787	సయ్యద్ ముస్తఫా	ఎపి	విజయవాడ	నరసరావుపేట	207
GLN3754698	పెదపుడి గోవింద్	ఎపి	విజయవాడ	అనకాపల్లి	239.6
GLN3980465	తీట్ల కిరణ్ రాజ్	ఎపి	విజయవాడ	లబ్బీపేట	200.9
GLN3967577	కొంచాడ అక్కల నాయుడు	ఎపి	విజయవాడ	సత్యనారాయణపురం	205.7
GLN3888342	వేణు కె వి	ఎపి	విజయవాడ	ద్వారకానగర్	219.7
GLN4026330	పోలిశెట్టి సత్య తులసీ లక్ష్మి	ఎపి	విజయవాడ	అమలాపురం	187
GLN3870135	నాగిరెడ్డి నాగార్జున రెడ్డి	ఎపి	విజయవాడ	పోరుమామిళ్ల	183.5
GLN3796817	రఘుపతి రాజు ఎన్	ఎపి	విజయవాడ	రామానగర్	201.9
GLN3796426	రఘుపతి రాజు ఎన్	ఎపి	విజయవాడ	రామానగర్	169.1
GLN4021933	తాడిమర్రి కృష్ణవేణి	ఎపి	విజయవాడ	మెయిన్ రోడ్డు	131.2
GLN3884430	అరవీటి వెంకట సుబ్రమణ్యం	ఎపి	విజయవాడ	గిద్దలూరు	136.8
GLN3563594	తెలుగు లోకేష్	ఎపి	విజయవాడ	కర్నూలు	137.4
GLN3981616	పెంచికల కాశయ్య	ఎపి	విజయవాడ	మార్కాపురం	99.5
GLN4023640	బోయ సుజాత	ఎపి	విజయవాడ	ఆదోని	76.3
GLN3752716	తుమ్మలపల్లి ప్రసాద్‌రాజు	ఎపి	విజయవాడ	తణుకు	96
GLN3980499	తీట్ల కిరణ్ రాజ్	ఎపి	విజయవాడ	లబ్బీపేట	79.6
GLN3846745	మమతా సాహు	ఎపి	విజయవాడ	రామ్‌నగర్	87.3
GLN3806387	తెటల వెంకట రెడ్డి	ఎపి	విజయవాడ	రామ్‌నగర్	91.5
GLN4020556	రెడ్డమ్మ నరసింహారెడ్డి	ఎపి	విజయవాడ	కదిరి	78.6
GLN3977044	పొదిలపు శ్రీనివాసరావు	ఎపి	విజయవాడ	ద్వారకానగర్	65.2
GLN3568584	చడ ప్రీతమ్ నివాస్ రెడ్డి	ఎపి	విజయవాడ	సీతమ్మధార	72.6
GLN3987520	కోడిదాసు లలిత	ఎపి	విజయవాడ	సీతమ్మధార	67.65
GLN3700522	మీసాల ప్రతాప్	ఎపి	విజయవాడ	కదిరి	57.9
GLN4025680	బోయ సుజాత	ఎపి	విజయవాడ	ఆదోని	43.2
GLN3975429	వై.షేక్ జిలాని బాష	ఎపి	విజయవాడ	రామచంద్రాపురం	42.5
GLN3528680	ఎమ్.జగదీష్ చౌదరి	ఎపి	విజయవాడ	కర్నూలు	47.8
GLN3646321	కుడవలి నరసింహమూర్తి	ఎపి	విజయవాడ	తాడేపల్లి	56.15
GLN3795275	రుత్తల అయ్యప్ప	ఎపి	విజయవాడ	గాజువాక	40.5
GLN3960180	షేక్ శిలార్‌బి	ఎపి	విజయవాడ	తాడేపల్లిగూడెం	33.69
GLN3820112	శిరీష మోతుకూరి	ఎపి	విజయవాడ	లబ్బీపేట	32.3
GLN4019137	ఎడ్ల జగదీష్	ఎపి	విజయవాడ	దానవాయిపేట	22.3
GLN4027307	ఓసూరి రాజు	ఎపి	విజయవాడ	పోరుమామిళ్ల	24.3
GLN4005371	బత్తుల రాజేశ్వరి	ఎపి	విజయవాడ	మార్కాపురం	16.5
GLN3991830	తూడం లక్ష్మీదేవి	ఎపి	విజయవాడ	పోరుమామిళ్ల	15.6
GLN4023250	బొడ్డూరు సింహాచలం	ఎపి	విజయవాడ	రామ్‌నగర్	13.9
GLN3771600	ఆరె శంభూ ప్రసాద్	ఎపి	విజయవాడ	విద్యానగర్	16.8
GLN3766823	పోలిశెట్టి జితేంద్రరాజు	ఎపి	విజయవాడ	తణుకు	15.9
GLN3883478	జి షేక్ సమీన్	ఎపి	విజయవాడ	కదిరి	15.2
GLN3480569	కోడి ప్రసాద్	ఎపి	విజయవాడ	అరండల్‌పేట	15.9
GLN3843000	బొడ్డూరు సింహాచలం	ఎపి	విజయవాడ	రామ్‌నగర్	14.2
GLN3716795	నరడాల నాగరాజు	ఎపి	విజయవాడ	లలితానగర్	11.78
GLN3900801	అకసపు ధార	ఎపి	విజయవాడ	గాజువాక	11.2
GLN3931704	కొటికల సాంబశివరావు	ఎపి	విజయవాడ	నరసరావుపేట	9
GLN3762385	అడపాక లక్ష్మి	ఎపి	విజయవాడ	లలితానగర్	13.85
GLN3596185	కొట్నాన ప్రవీణ్ కుమార్	ఎపి	విజయవాడ	ద్వారకానగర్	9.6
GLN3554540	కాకుళ్ల సురేష్	ఎపి	విజయవాడ	ద్వారకానగర్	8.6
GLN3788743	రామిరెడ్డి బాపతు	ఎపి	విజయవాడ	నరసరావుపేట	6.1

వేలం తేదిన రెండు ప్రస్తుత ఫోటోగ్రాఫ్‌లతో పాటు వెరిఫికేషన్ కొరకు ఒరిజినల్‌తో పాటు సంతకం మరియు చిరునామా గల వారి ఫోటో-ఐడెంటిటీ కాపీని సమర్పించగలరని బిడ్డర్లను అభ్యర్థించడమైనది. బిడ్డర్లకు ఎటువంటి నోటీసు ఇవ్వకుండా వేలంను రద్దు లేదా వేలం యొక్క ప్రదేశం/తేది/సమయం మార్చే హక్కు బ్యాంకుకు కలదు.
వేలం ప్రక్రియకు అయ్యే ఖర్చు ఖాతాదారు ఖాతాకు డెబిట్ అవుతుంది. బిడ్ మొత్తం ఖాతా మొత్తం చెల్లించుటలో తక్కువైనట్లయితే ఖాతాదారుని నుండి మిగిలిన మొత్తంను వసూలు చేసే హక్కు బ్యాంకుకు కలదు.
వేలం యొక్క నియమాలు మరియు నిబంధనల సంబంధించి ఏవైనా పూర్తి వివరాల కొరకు, మీరు అవసరమైతే దిగువ తెలిపిన వ్యక్తి/లను సంప్రదించగలరు.

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్.
Ph - 9110330228

హైకోర్టుకు హాజరవ్వండి

- హోంశాఖ ముఖ్య కార్యదర్శికి ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

ఒక ట్రాన్స్‌జెండర్‌కు ఎస్‌ఐ ఉద్యోగ కల్పన విషయంలో గతంలో జారీ చేసిన ఆదేశాల అమలు గురించి వివరణ ఇచ్చేందుకు ఈ నెల 27న జరిగే విచారణకు వ్యక్తిగతంగా హాజరుకావాలని హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్‌కు హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ ఎ హరిహరనాథ శర్మతో కూడిన ధర్మాసనం సోమవారం ఆదేశించింది. 2018 నవంబర్‌లో జారీ చేసిన ఎస్‌ఐ పోస్టుల భర్తీ నోటిఫికేషన్‌లో ట్రాన్స్ జెండర్లకు రిజర్వేషన్ కల్పన కాలమ్ లేదు. దీనిపై ట్రాన్స్ జెండర్ గంగా భవానీ 2019లో పిటిషన్ వేశారు. అప్లికేషన్‌లో స్త్రీ, పురుష కాలమ్స్ మాత్రమే ఉంటే, స్త్రీగా ఐచ్ఛికం తీసుకుని అప్లికేషన్ పెడితే రాతపరీక్షల్లో 35 శాతం మార్కులు సాధించినప్పటికీ తనను అనర్హురాలిగా ప్రకటించారని తెలిపారు. గంగా భవానీ పిటిషన్‌ను సింగిల్ జడ్జి కొట్టేయడంతో డివిజన్ బెంచ్ వద్ద 2022లో అప్పీల్ దాఖలు చేశారు.

దీనిపై గతేడాది బెంచ్ విచారించి, గంగా భవానీకి ఉద్యోగ కల్పనపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. హైకోర్టు ఆదేశాల మేరకు గంగా భవానీకి ఉద్యోగ వ్యవహారంపై హోంశాఖ ముఖ్య కార్యదర్శి నివేదిక ఇవ్వకపోవడంతో హైకోర్టు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేసింది. చట్టాన్ని అమలు చేస్తున్నామని చెప్పి పోలీసులు అదే చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటామంటే కుదరదని చెప్పింది. అదనపు ఎజి సాంబశివ ప్రతాప్ వాదిస్తూ, కుమార్ విశ్వజిత్ సెలవులో ఉన్నారని చెప్పారు. ఇన్‌ఛార్జి ముఖ్య కార్యదర్శిగా హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ కోర్టుకు హాజరయ్యారని చెప్పారు. అయితే, తదుపరి విచారణకు హాజరుకావాలని విశ్వజిత్‌ను ఆదేశించిన హైకోర్టు విచారణను ఈ నెల 27కు వాయిదా వేసింది.

గల్లంతైన విద్యార్థి మృతదేహం లభ్యం

- మరొకరి కోసం గాలింపు

ప్రజాశక్తి-చీరాల (బాపట్ల జిల్లా)

బాపట్ల జిల్లా చీరాల మండలం వాడరేవు సముద్రతీరంలో ఆదివారం గల్లంతైన విద్యార్థుల్లో ఒకరి మృతదేహం లభ్యమైంది. గల్లంతైన ఐదుగురు విద్యార్థుల్లో ముగ్గురు మృతి చెందిన సంగతి తెలిసిందే. మరో ఇద్దరు కోసం పోలీసులు, రెవెన్యూ అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం పదవ తరగతి విద్యార్థి గౌతమ్‌కృష్ణ ప్రసాద్ (15) మృతదేహం సముద్ర తీరం వద్దకు కొట్టుకువచ్చింది. పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు పోలీసులు తరలించారు. మరో బిటెక్ విద్యార్థి షారోను కోసం రెవెన్యూ అధికారులు, పోలీసులు గాలిస్తున్నారు. ఆదివారం అర్ధరాత్రి వాడరేవు చేరుకుని ప్రమాద ఘటనపై జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆరా తీశారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

సంపాదకీయం

మరో అఘాయిత్యం

పశ్చిమ బెంగాల్ దుర్గాపూర్‌లో ఐక్యూ ప్రైవేటు మెడికల్ కాలేజీ విద్యార్థినిపై కాలేజీ క్యాంపస్ పరిసరాల్లో జరిగిన సామూహిక అత్యాచారం బెంగాల్‌లో మహిళా భద్రతా వైఫల్యాన్ని మరొకసారి బట్టబయలు చేసింది. ఒరిస్సాకు చెందిన విద్యార్థిని వైద్య విద్యనభ్యసించేందుకు ఆ కాలేజీలో చేరగా ఈ ఘోరం చోటు చేసుకుంది. శుక్రవారం రాత్రి తన స్నేహితునితో కలిసి డిన్నర్‌కు క్యాంపస్ వెలుపలికి వెళ్లగా విద్యార్థినిని మృగాళ్లు అటకాయించి చేతిలోని ఫోన్‌ను లాక్కొని దగ్గరలోని దట్టమైన చెట్లలోకి బలవంతంగా లాక్కెళ్లి అఘాయిత్యానికి ఒడిగట్టారు. విషయం బయటికి చెబితే తీవ్రమైన పర్యవసానాలు ఉంటాయని దుండగులు బాధితురాలిని భయపెట్టారు. ఫోన్‌ను తిరిగి ఇచ్చేందుకు డబ్బులు డిమాండ్ చేశారు. ప్రస్తుతం బాధితురాలు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నది. కాగా విద్యార్థినిని డిన్నర్‌కు బయటికి తీసుకెళ్లిన యువకుడు మధ్యలోనే పరారవ్వడంతో ఆ వైపు అనుమానాలు కలుగుతున్నాయి. అత్యాచారంలో సదరు ఫ్రెండ్ పాత్ర తెలియాలంటే పోలీస్ దర్యాప్తు జరగాలి. బాధితురాలికి న్యాయం చేయాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని దుర్గాపూర్, కోల్‌కతా, బెంగాల్ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు, నిరసన ప్రదర్శనలు కొనసాగుతున్నాయి. జాతీయ మహిళా కమిషన్ బెంగాల్‌లో మహిళలకు సరైన భద్రత కల్పించాలని మమత ప్రభుత్వాన్ని ఆదేశించింది.

నిరుడు ఆగస్టులో ఆర్‌జి కర్ ఆస్పత్రిలో రాత్రిపూట వైద్య విధుల్లో ఉన్న లేడీ ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య ఉదంతం సంచలనమైంది. ఆందోళనలతో బెంగాల్ రాష్ట్రం అట్టుడికింది. దేశ వ్యాప్తంగానూ నిరసనలు మిన్నంటాయి. ఈ కేసులో సివిక్ పోలీస్ వలంటీర్ సంజయ్ రాయ్‌కి జీవిత ఖైదు పడింది. అసలు నిందితులను వదిలేశారని నేటికీ బాధితురాలి కుటుంబం పోరాడుతూనే ఉంది. ఆర్‌జి కర్ ఘోరాన్ని మరవకముందే దుర్గాపూర్ దారుణం సంభవించింది. ఈ ఏడాది జులైలో దక్షిణ కలకత్తా లా కాలేజీ విద్యార్థినిపై అత్యాచారం జరిగింది. రాష్ట్ర రాజధాని కోల్‌కతాలో కాలేజీ క్యాంపస్‌లలో విద్యార్థినులపై జరుగుతున్న వరుస అత్యాచారాలు విద్యా సంస్థలు, వాటి పరిసరాల్లో భద్రతా చర్యలపై డొల్ల తనాన్ని ప్రశ్నిస్తున్నాయి. పటిష్టమైన భద్రత, నిఘా, అప్రమత్తపు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేస్తున్నాయి. కొన్నేళ్లుగా మహిళలపై నేరాల్లో బెంగాల్, కోల్‌కతా ముందువరసలో ఉంటున్నాయని నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో వార్షిక నివేదికలు ఘోషిస్తున్నాయి.

దుర్గాపూర్ అత్యాచార దుర్ఘటనను ఖండిస్తూ మహిళలు, విద్యార్థులు, డాక్టర్స్ సంఘాలు, ఆరోగ్య కార్యకర్తల నుంచి రెండు రోజులుగా ఆందోళనలు పెల్లుబకగా, బాధ్యత కలిగిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమత స్పందన బాధితురాలిని, కుటుంబ సభ్యులను, యావత్ మహిళాలోకాన్ని కించపరిచింది. రాత్రిపూట క్యాంపస్ నుంచి బయటికి ఎందుకు వెళ్లింది, ఆ సమయంలో ఏం పని, అని సిఎం అసహనం చెందారు. ఏ సమయంలోనైనా బయటికి వెళ్లడం ప్రాథమిక హక్కు అయినప్పటికీ స్త్రీలు రాత్రుళ్లు రోడ్లపైకి రాకూడదని విరుచుకుపడ్డారు. ప్రతి ఒక్క మహిళ ఇంటి ముందు పోలీసులను కాపలాగా పెట్టలేమంటూ మహిళా భద్రతపై చేతులెత్తేశారు. మనుధర్మాన్ని భుజానికెత్తుకున్న సనాతనవాద బిజెపి ఏలుబడిలో దేశంలో మహిళల పరిస్థితి దినదినగండంగా మారింది. బిజెపిని విమర్శిస్తున్న మమత తన ఇలాకాలో బిజెపి సిద్ధాంతాన్నే అమలు చేస్తున్నారు. అత్యాచారం వంటి దారుణాలు జరిగినప్పుడు ఉన్నత పదవుల్లో ఉన్న వ్యక్తులు బాధితులను ఓదార్చాలి. న్యాయం జరుగుతుందన్న ఆత్మవిశ్వాసం వారిలో కలిగించాలి. నిందితులను శిక్షిస్తామన్న సంకేతాలు పంపి భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కానీకుండా హెచ్చరికలు చేయాలి. మహిళలలో భయం పోగొట్టి భరోసా నింపాలి. ఇటువంటి స్పందనను ఒక మహిళా ముఖ్యమంత్రి నుంచి మహిళలు, ప్రజలు ఆశిస్తారు. కానీ మమత అందుకు విరుద్ధంగా ప్రవర్తించడం తగనిపని. దేశ వ్యాప్తంగా పెను సంచలనం కలిగించిన, న్యాయస్థానాల జోక్యం వరకు వెళ్లిన ఆర్‌జి కర్ హత్యాచారం కేసులోనూ మమత ప్రభుత్వం చేసిన విన్యాసాలు విదితమే. దుర్గాపూర్ ఘటనపై ఆ విధమైన ఫీట్లు లేకుండా పారదర్శకమైన, వేగవంతమైన, నిష్పాక్షికమైన సమగ్ర దర్యాప్తు చేసి నిందితులను శిక్షించేలా మహిళాలోకం, వైద్య రంగం, పౌర సమాజం మమత ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలి.

మంచి మాట



అత్యధిక శాతం జనాభా నిరుపేదలుగా వున్న సమాజం వర్ధిల్లదు. అటువంటి సమాజంలో సుఖశాంతులు పరిఢవిల్లవు.

- ఆడమ్ స్మిత్

ఫాసిజం ఆధునిక కాలపు పెడధోరణి

పెట్టుబడిదారీ వ్యవస్థలో సంక్షోభం తలెత్తి, బడా పెట్టుబడిదారీ వర్గపు పెత్తనానికి ముప్పు ఏర్పడిన తరుణంలో ఇటువంటి భాగస్వామ్యం అవసరం అవుతుంది. శ్రామిక ప్రజానీకాన్ని నిలువునా చీల్చి వారి దృష్టిని అప్రధానమైన అంశాల మీదకు మళ్ళించగలిగే చర్చను లేవనెత్తడం ద్వారా ఆ శ్రామిక ప్రజలు ఐక్యమై తన పెత్తనాన్ని సవాలు చేయకుండా నిరోధించడం బడా పెట్టుబడిదారీ వర్గానికి అవసరం. ఆ అవసరాన్ని నెరవేర్చగల లక్షణం ఫాసిస్టు మూకలకు ఉంటుంది. దానికి తోడు వాటికి నియంతృత్వ ధోరణులు కూడా బలంగా ఉంటాయి. అందుకే సంక్షోభ సమయంలో బడా పెట్టుబడి ఈ ఫాసిస్టు శక్తులతో జత కడుతుంది.

ప్రభాత్ పట్నాయక్

ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఫాసిస్టు శక్తులు చెలరేగుతున్నాయి. ఆ శక్తులు బలపడిన దేశాల జాబితాలో భారతదేశం కూడా ఉంది. ఇక్కడ ఫాసిస్టు హిందూత్వ శక్తులు బలపడడమే కాక ఒక దశాబ్దానికి పైగా అధికారాన్ని కూడా చెలాయిస్తున్నారు. మైనారిటీలు "పరాయివారు" అని వారి పట్ల మెజారిటీ మతస్తులలో విద్వేష భావనలను రెచ్చగొట్టి, రాజ్యాంగం నిర్దేశించిన లౌకిక, ప్రజాస్వామిక స్వభావాన్ని నాశనం చేస్తున్న ఈ "హిందూ ఆధిక్య ధోరణి" ఇలా పేట్రేగిపోతుండడం పట్ల దేశంలోని ఉదారవాదులు, అభ్యుదయవాదులు తీవ్రంగా కలత చెందుతున్నారు. ఈ పరిణామం వెనుక కారణాలను విశ్లేషిస్తున్నారు.

ఈ ఫాసిస్టు ధోరణి తలెత్తడం వెనుక పలు కారణాలు కనిపిస్తున్నాయి. ఆర్.ఎస్.ఎస్ భారీ ఎత్తున విద్యా సంస్థలను స్థాపించి వాటి ద్వారా చిన్నతనం నుంచీ విషపూరితమైన మతోన్మాద భావజాలాన్ని ఎక్కిస్తున్నది. బాబ్రీ మసీద్ ఉద్యమం ద్వారా మెజారిటీ మతస్తులలో చాలా శక్తివంతంగా మతోన్మాద-ఫాసిస్టు ధోరణిని రాజేసింది. ఆ ఉద్యమం 400 సంవత్సరాలనాటి మసీదును ధ్వంసం చేసి ఆ తర్వాత అక్కడ ఒక దేవాలయాన్ని నిర్మించడానికి దారి తీసింది. వలస పాలనకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమం ద్వారా ప్రజానీకంలో వ్యాపించిన లౌకిక విలువలు క్రమంగా పలచబడ్డాయి. దేశ విభజన సందర్భంగా జరిగిన ఘర్షణల వారసత్వాన్ని ఆధారం చేసుకుని దేశంలో మత ప్రాతిపదికన ప్రజానీకాన్ని విభజించేందుకు పూనుకున్నారు.

ఈ విషయమై జరుగుతున్న చర్చ యావత్తూ హిందూత్వ ధోరణిని కేవలం ఒక చారిత్రిక ధోరణిగానే పరిగణిస్తోంది. 'భారతదేశంలో భిన్న మతాల, సంస్కృతుల సమ్మేళనంతో సాగుతున్న సమాజం ఇప్పటికీ ప్రజల్లో మత విద్వేష చీలికలను పూర్తిగా వదిలించుకోలేకపోయింది. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం, స్వాతంత్ర్యం తర్వాత రూపొందిన రాజ్యాంగం భిన్న మతాల, విశ్వాసాల, సంస్కృతులతో కూడినదిగా భారతదేశం ఉండాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశాయి. ఐనప్పటికీ, మత ప్రాతిపదికన విద్వేష రాజకీయాలను నడిపే అవకాశం హిందూత్వ శక్తులకు ఉన్నది అంటే దానికి కారణం ప్రజల్లో ఇంకా మత ప్రాతిపదికన చీలికలు కొనసాగుతూ వుండడమే.' ఇలా భారతదేశ చారిత్రిక పరిణామ క్రమంలో తలెత్తిన ధోరణిగా హిందూత్వను పరిగణించడం జరుగుతోంది.

ఈ విశ్లేషణలో చాలా లోతైన పరిశీలన ఉన్నప్పటికీ, అది అసంపూర్ణమైనదిగానే ఉంది. వర్తమాన కాలంలో హిందూత్వ అనేది బలంగా పెరగడం అనేది ప్రపంచవ్యాప్తంగా ఫాసిజం బలపడుతున్న క్రమంలో ఒక భాగం అని ఈ విశ్లేషణ పరిగణించడం లేదు. అర్జెంటీనాలో మిలెయి, ఇటలీలో మెలొని, హంగేరీలో ఓర్బన్, అమెరికాలో ట్రంప్, ఇండియాలో మోడీ, టర్కీలో ఎర్డగాన్, ఇజ్రాయిల్‌లో నెతన్యాహు (ఇతగాడు తక్కినవాళ్ళకన్నా అదనంగా అసహ్యకర, వికృత స్వభావం కలిగివున్నాడు) – వీళ్ళందరిలోనూ ఒక ఉమ్మడి లక్షణం ఉంది. వీళ్ళంతా ప్రపంచవ్యాప్తంగా ఆధిక్యతను సాధిస్తున్న ఫాసిస్టు శక్తులలో భాగం. ఇంకా కొన్ని దేశాల్లో వీళ్ళు ఇంకా అధికారంలోకి రాలేకపోయినప్పటికీ, అధికార పీఠం చేరువలో ఉన్నారు. ఫ్రాన్స్‌లో మెరైన్ లీ పెన్, జర్మనీలో ఎఎఫ్‌డి పార్టీ అటువంటివే. ఇంత బలంగా ఈ ఫాసిస్టు శక్తులు విజృంభించడం ఈ మధ్య కాలంలో మనం ఎన్నడూ చూడలేదు. అందుచేత హిందూత్వ శక్తుల పెరుగుదల కేవలం ఇండియాకే పరిమితమైన ఒక ప్రత్యేక ధోరణిగా పరిగణించడం వలన సమగ్రమైన వివరణ రాదు.

ఈ విశ్లేషణలో మరొక అసమగ్రత ఉంది. దీని వెనుక ఎటువంటి వర్గ ప్రాతిపదికా లేకపోవడమే ఆ అసమగ్రతకు కారణం. సాంప్రదాయకంగా హిందూత్వ శక్తులను సమర్థిస్తూ వచ్చిన వర్గాలుగా దుకాణదారులు, చిన్న వ్యాపారులు, పెటీ బూర్జువా వర్గంగా పరిగణించబడే ఇతరులు ఉంటూవచ్చారు. ఇప్పుడు హిందూత్వ శక్తులు అధికారంలో ఉన్నాయి కనుక ఈ పెటీ బూర్జువా వర్గం అధికారాన్ని చేజిక్కించుకుంది అని అనుకోగలమా? వర్గ ప్రాతిపదికన హిందూత్వ శక్తులు అధికారంలోకి రావడాన్ని ఏవిధంగా వివరించగలం?

ఈ రెండు రకాల అసమగ్రతలనూ అధిగమించాలంటే ముందు మనం ఈ హిందూత్వ అనే ధోరణిని పూర్తిగా ఆధునిక కాలానికి చెందిన ధోరణిగా గుర్తించాలి. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా వెల్లువెత్తుతున్న ఆధునిక ఫాసిస్టు ధోరణికి చెందిన భారతీయ రూపంగా మనం హిందూత్వను గుర్తించాలి. ఈ హిందూత్వ వాదులు హేతుబద్ధతను పూర్తిగా విడిచిపెట్టేశారు. గతంలో జరిగినట్టుగా వాళ్ళు చెప్తున్న చారిత్రిక ఘటనలకు ఎటువంటి ఆధారాలూ లేవు సరికదా వాళ్ళు చెప్పేది వాస్తవం కాదు అని నిర్ధారించడానికి కావలసినన్ని ఆధారాలు ఉన్నాయి. వాళ్ళు చెప్పేదాన్ని బట్టి వాళ్ళు ఆధునిక కాలానికి ముందు నుంచీ ఉన్న ధోరణికి, అశాస్త్రీయ భావజాలానికి ప్రతినిధులని అనుకుంటాం. కాని కేవలం ఆ కారణాన్ని ఆధారంగా చేసుకుని ప్రపంచవ్యాప్తంగా ముందుకొస్తున్న ఈ ఫాసిస్టు ఉద్యమాలను అర్థం చేసుకోలేం. ఈ తరహా శక్తులన్నీ ఇప్పుడు బూర్జువా వర్గంలోని అత్యంత శక్తివంతమైన భాగం అయిన గుత్త పెట్టుబడిదారీ వర్గపు మద్దతుతో తెగబడుతున్నాయి. ఈ గుత్త పెట్టుబడిదారీవర్గం అనేది ఆధిపత్యంలో ఉండడం ఒక ఆధునిక కాలపు ధోరణి (తమలో తాము పోటీ పడుతూ వుండే దశ నుండి బూర్జువా వర్గం గుత్త పెట్టుబడిదారీ దశకు మార్పు చెందడం అనేది 20వ శతాబ్దపు ధోరణి అని లెనిన్ నిర్ధారించాడు). అటువంటి గుత్త పెట్టుబడిదారీ వర్గం మద్దతుతో బలపడుతున్న ఫాసిజం అనేది కూడా ఆధునిక కాలపు ధోరణి అని మనం గుర్తించాలి.

అన్ని ఆధునిక సమాజాల్లోనూ ఈ ఫాసిస్టు మూకలు ఉంటూనే వచ్చాయి. ఐతే సాధారణంగా అవి సమాజపు కేంద్ర స్థానంలో కాకుండా, దాని అంచుల్లోనే ఉంటూవచ్చాయి. ఎప్పుడైతే గుత్త పెట్టుబడిదారీ వర్గం ఆ ఫాసిస్టు శక్తులకు తన ఆర్థిక సహాయాన్ని తోడు చేసిందో, తన ఆధీనంలోని మీడియాను అండగా నిలబెట్టిందో అప్పుడు మాత్రమే ఈ ఫాసిస్టు శక్తులు కేంద్ర స్థానానికి ఎగబాకాయి. అంటే బడా పెట్టుబడికి ఈ ఫాసిస్టు శక్తుల అవసరం ఎప్పుడైతే వచ్చిందో అప్పుడు మాత్రమే అవి అధికారానికి రాగలిగాయి. ఆ బడా పెట్టుబడిదారీ వర్గపు అవసరాలను నెరవేర్చడానికి ఈ ఫాసిస్టు శక్తులు ఆ వర్గంతో చేతులు కలిపి భాగస్వాములయ్యాయి. అందుచేత ఈ ఫాసిస్టు శక్తుల పాలన అంటే అది గుత్త పెట్టుబడిదారీ వర్గ పాలన అని, అందునా, అత్యంత క్రూరమైన, నిర్బంధపూరితమైన పాలన అని మనం అర్థం చేసుకోవాలి. ఆ గుత్త పెట్టుబడిదారీ వర్గంలో కూడా కొత్తగా తలెత్తిన, అత్యంత అభివృద్ధి నిరోధక స్వభావం కలిగిన, కొల్లగొట్టే ధోరణి కలిగిన భాగం యొక్క పాలన ఇది. ఫాసిస్టు రాజ్యం అంటే బహిరంగంగా ఉగ్రవాద చర్యలకు పాల్పడే నియంతృత్వం అని, అది ఫైనాన్సు పెట్టుబడి యొక్క అత్యంత అభివృద్ధి నిరోధక భాగపు నియంతృత్వం అని కొమింటర్న్ 7వ మహాసభ అధ్యక్షుడు జార్జి డిమిట్రోవ్ ప్రకటించాడు. ప్రసిద్ధి చెందిన ఆర్థికవేత్త మైకేల్ కాలెక్కీ కూడా అదే ధోరణిలో, ఫాసిస్టు పాలన అంటే బడా పెట్టుబడికి, ఫాసిస్టు శక్తులకు మధ్య ఏర్పడిన భాగస్వామ్యపు పాలన అని వర్ణించాడు.

పెట్టుబడిదారీ వ్యవస్థలో సంక్షోభం తలెత్తి, బడా పెట్టుబడిదారీ వర్గపు పెత్తనానికి ముప్పు ఏర్పడిన తరుణంలో ఇటువంటి భాగస్వామ్యం అవసరం అవుతుంది. శ్రామిక ప్రజానీకాన్ని నిలువునా చీల్చి వారి దృష్టిని అప్రధానమైన అంశాల మీదకు మళ్ళించగలిగే చర్చను లేవనెత్తడం ద్వారా ఆ శ్రామిక ప్రజలు ఐక్యమై తన పెత్తనాన్ని సవాలు చేయకుండా నిరోధించడం బడా పెట్టుబడిదారీ వర్గానికి అవసరం. ఆ అవసరాన్ని నెరవేర్చగల లక్షణం ఫాసిస్టు మూకలకు ఉంటుంది. దానికి తోడు వాటికి నియంతృత్వ ధోరణులు కూడా బలంగా ఉంటాయి. అందుకే సంక్షోభ సమయంలో బడా పెట్టుబడి ఈ ఫాసిస్టు శక్తులతో జత కడుతుంది. 1930 దశకంలో మహామాంద్యం రూపంలో పెట్టుబడిదారీ సంక్షోభం తలెత్తినప్పుడు ఫాసిస్టు శక్తులు మొదటిసారి అధికారంలోకి వచ్చాయి. వర్తమానంలో దీర్ఘకాలంగా ఆర్థికమాంద్యం, తీవ్ర నిరుద్యోగం కొనసాగుతున్న పరిస్థితి ఉంది. 2008లో రియల్ ఎస్టేట్ బుడగ అమెరికాలో పేలిపోయిన అనంతరం నయా ఉదారవాద విధానాలు సంక్షోభంలో పడ్డాయి. అందుకే ఈ కాలంలో ప్రపంచంలోని అనేక దేశాల్లో ఫాసిస్టు శక్తులు బలంగా ముందుకొస్తున్నాయి.

ఫాసిజం–అది ఇంతకు మునుపటిది కాని, వర్తమానంలో కాని, ఒక ఆధునిక ధోరణి. అది పాతకాలపు ముసుగు వేసుకుని వస్తుంది. అది కూడా ఆ పాత కాలాన్ని అత్యంత ఆదర్శవంతంగా చిత్రిస్తూ వస్తుంది. ఆ ఫాసిస్టు శక్తులు మాత్రం ఆ పాతకాలపు భావజాలానికి ప్రతిరూపాలుగానే ఉంటారు. ఐతే, కేవలం ఈ పాతకాలపు భావజాలం బలపడినందువల్లే వాళ్ళు అధికారం దాకా వచ్చారని భావిస్తే, అప్పుడు వాళ్ళకి గుత్త పెట్టుబడిదారీ వర్గంతో ఏర్పడిన బంధం గురించి, పెట్టుబడిదారీ వ్యవస్థతో బంధం గురించి మనం గుర్తించలేకపోతాం. ఫాసిస్టు శక్తులు బలపడడం అనేది ఆధునిక గుత్త పెట్టుబడిదారీ వర్గం పాతకాలపు పనిముట్టును తన ప్రయోజనాల కోసం వాడుకుంటోందన్న సత్యాన్ని మనం గుర్తించాలి.

ఇండియాలో ఆర్.ఎస్.ఎస్ గత వందేళ్ళుగా ఉనికిలో ఉంది. కాని కేంద్రంలోకి తన రాజకీయ సంస్థ అయిన బిజెపి అధికారంలోకి రావడం 2014లో మాత్రమే సాధ్యం అయింది. అది కూడా దేశంలోని బడా బూర్జువావర్గం మద్దతును అది పొందినతర్వాతనే. ఫాసిస్టు శక్తులకి, బడా పెట్టుబడిదారీ వర్గానికి మధ్య అనుబంధాన్ని ఏర్పరచడంలో ప్రధాన పాత్ర పోషించినవాడు నరేంద్ర మోడీ. అందుకే ప్రధాని పదవికి అతగాడి పేరును మొట్టమొదటగా ప్రతిపాదించినది కూడా ఆ బడా పెట్టుబడిదారులే. గుజరాత్‌లో జరిగిన పెట్టుబడిదారుల శిఖరాగ్ర సమావేశంలో (అప్పటికి మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నారు), మోడీ పేరును ముందుకు తెచ్చారు.

ఫాసిస్టు శక్తులకు వ్యతిరేకంగా జరిపే పోరులో విజయం సాధించాలంటే ముందు మనం అది ఒక ఆధునిక కాలపు పెడధోరణి అన్నది గుర్తించాలి. అలా కాకుండా, అది కేవలం కాలం చెల్లిన భావజాలపు రూపం గానే మనం భావిస్తే అప్పుడు మనం దానిని ఓడించడానికి మరింత వేగంగా ఆధునికీకరణను చేపట్టాలని పోరాడవలసి వుంటుంది. అంటే నయా ఉదారవాద విధానాలను మరింత వేగంగా అమలు జరపాలని డిమాండ్ చేయాల్సి వస్తుంది. అలా కాకుండా ఈ ఫాసిస్టు శక్తులు బలపడడం వెనుక దానికి గుత్త పెట్టుబడిదారులతో బంధం ఉందని, నయా ఉదారవాద విధానాలను అమలు చేసినందువల్లే పెట్టుబడిదారీ వ్యవస్థలో ప్రస్తుత సంక్షోభం ఏర్పడిందని, గ్రహించాలి. ఆ సంక్షోభ కాలంలో తమ పెత్తనాన్ని నిలబెట్టుకోడానికే గుత్త పెట్టుబడిదారులు ఫాసిస్టు శక్తులతో కూటమి కట్టారు. అందుచేత మనం ఫాసిస్టు శక్తుల మీద జరిపే పోరాటం నయా ఉదారవాద విధానాల చట్రాన్ని బద్దలుగొట్టి ప్రత్యామ్నాయ ఆర్థిక విధానాల కోసం జరిపే పోరాటంతో ముడిపడి వుంటుంది.

నయా ఉదారవాద విధానాల చట్రాన్ని బద్దలు కొట్టనిదే అది సృష్టించిన సంక్షోభం నుంచి బైట పడడం కుదరదు. ఆర్థిక ప్రత్యామ్నాయం కోసం పోరాడకుండా కేవలం రాజకీయంగా ఫాసిస్టు శక్తులను ఓడించినా, వాటి ఓటమి తాత్కాలికమే ఔతుంది. వాళ్ళు మళ్ళీ అధికారంలోకి వస్తారు. అమెరికాలో ట్రంప్ మళ్ళీ అలాగే అధికారంలోకి వచ్చాడు. గుత్త పెట్టుబడిదారులకు ఆ ఫాసిస్టు శక్తులతో జత కడితే తప్ప పని జరగదు. అందుచేత ఫాసిస్టు శక్తులకు వ్యతిరేకంగా పోరాటం అంటే కేవలం రాజకీయంగా లౌకిక, ప్రజాస్వామ్య, ఫాసిస్టు–వ్యతిరేక శక్తులను కూడగడితే చాలదు. దానికి తోడు నయా ఉదారవాద విధానాలను అధిగమించి ముందుకు సాగేందుకు దోహదం చేసే కనీస ఆర్థిక కార్యక్రమం కూడా అవసరం. ముందడుగు వేయడానికి ఈ ఆర్థిక కార్యక్రమం కనీసం కొన్ని కీలక అంశాల విషయంలోనైనా రూపొందించాల్సి వుంటుంది.

(స్వేచ్ఛానుసరణ)

సందర్భం

అంబేద్కర్ బౌద్ధ దీక్ష - నైతికత, సమానత

మోకా సత్తిబాబు

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 1956 అక్టోబర్ 14న ఐదున్నర లక్షల మంది అనుచరులతో బౌద్ధమతాన్ని స్వీకరించారు. నాగ్‌పూర్‌లో జరిగిన ఈ గొప్ప సంఘటన కేవలం మత మార్పిడి కాదు. దేశానికి నైతికత, సమానత్వం, సామాజిక న్యాయం అందించాలనే అంబేద్కర్ సంకల్పానికి ఆచరణాత్మక రూపం. ప్రపంచ చరిత్రలో అతి పెద్ద మత మార్పిడి కార్యక్రమం. దీనికి సంబంధించిన మరికొన్ని అంశాలను పరిశీలించడం ఆసక్తికరంగా ఉంటుంది.

అంబేద్కర్ హిందూ మతాన్ని ఎందుకు విడిచిపెట్టారు?

హిందూ మతంలోని సామాజిక అంశం యొక్క ప్రాథమిక సూత్రం 'కుల వ్యవస్థ'. అంబేద్కర్ హిందూ మతంలో జన్మించాడు. కానీ మహర్ కులంలో జన్మించడం వల్ల బాల్యం నుండి అడుగడుగునా అస్పృశ్యతను ఆయన అనుభవించాల్సి వచ్చింది. 1901లో, అంబేద్కర్ తన సోదరునితో కలసి తండ్రి వద్దకు వెళ్లడానికి సతారా నుండి కోరెగావ్ బయలుదేరారు. కోరెగావ్ రైల్వే స్టేషన్ నుండి, తండ్రి ఉంటున్న ప్రాంతానికి వాళ్ళని తీసుకెళ్లడానికి ఒక్కరు కూడా ముందుకు రాలేదు. దానికి కారణం అంటరానితనం. చివరికి, వారు ఒక రాత్రంతా తిండి లేకుండా, తాగడానికి మంచినీళ్ళు కూడా లేకుండా ప్రయాణించవలసి వచ్చింది. పది సంవత్సరాల అంబేద్కర్ పసిహృదయాన్ని ఈ సంఘటన ఎంతో ప్రభావితం చేసింది. ఉన్నత విద్యకోసం విదేశాలకు వెళ్ళిన అంబేద్కర్ జీవితంలో తొలిసారి స్వేచ్ఛనూ, సమానత్వాన్ని అనుభవించాడు. అయితే, అది కొంత కాలమే! ఎప్పుడైతే తిరిగి భారతదేశంలో అడుగుపెట్టాడో ఆ వెంటనే 'మనువు' వెంటాడడం ప్రారంభించాడు. బరోడా మహారాజు శాయాజీరావు గైక్వాడ్ దగ్గర మిలటరీ కార్యదర్శిగా అంబేద్కర్ ఉద్యోగంలో చేరాడు. పేరుకి పెద్ద ఉద్యోగం, కానీ ప్రతి ఒక్కరి చేతిలో అవమానం ఎదుర్కోవాల్సి వచ్చింది. బరోడా రాజ్యంలో ఉండడానికి చిన్న జాగా కూడా ఆయనకు దొరకలేదు. చివరకు ఒక సత్రంలో ఉంటే, కులం తెలిసిన తరువాత అక్కడ నుంచి కూడా బయటికి గెంటివేశారు. ఇటువంటి భయంకరమైన చేదు అనుభవాలు అంబేద్కర్ జీవితంలో కోకొల్లలు. హిందూ మతంలోని కుల వ్యవస్థ వలన తాను ఎదుర్కొన్న అవమానాలే మత మార్పిడి ఆలోచనలకు బీజం వేశాయి.

దీనికి తోడు కొలంబియా విశ్వవిద్యాలయంలో చదువుతున్నపుడు అమెరికన్ తత్వవేత్త జాన్ డ్యూయి ప్రాగ్మాటిజం (ఆలోచనలు, చర్యల యొక్క ఆచరణాత్మకతను వివరించే తాత్విక ఆలోచన విధానం)తో ప్రభావితమయ్యాడు. స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావం అనే మూడు విలువలు మానవ సంక్షేమానికి మూల స్తంభాలుగా గ్రహించాడు. హెన్రీ క్లార్క్ వారన్ రాసిన 'బుద్ధిజం అనువాదం' అశోక శిలా శాసనాలు అధ్యయనం ద్వారా భారతీయ బౌద్ధంలోనే ఈ విలువలు పురుడు పోసుకున్నాయని అర్థం చేసుకున్నాడు. తన నిజ జీవితంలో ఎదుర్కొన్న అవమానాలు, విదేశాలలో ఉన్నప్పుడు తాను అభ్యసించిన ఆధునిక ప్రజాస్వామ్య భావనలు అంబేద్కర్‌ను ప్రభావితం చేశాయి. దీంతో హిందూ మతాన్ని వీడాలని ఆయన నిర్ణయించుకున్నారు. అలా నిర్ణయించుకున్న తరువాత 1935 యోలా మహాసభలో 'నేను హిందువుగా పుట్టాను. కానీ హిందువుగా మాత్రం మరణించను' అంటూ సంచలనాత్మక ప్రకటన చేశారు. 1936లో కుల నిర్మూలన గ్రంథంలో "కులం పునాదుల మీద మీరు దేనినీ నిర్మించలేరు. ఒక జాతిని, నీతిని నిర్మించలేరు" అంటూ ఆయన శంఖారావం పూరించారు.

ఏయే మతాలు ఆహ్వానించాయి? ఎందుకు తిరస్కరించారు!

యోలా డిక్లరేషన్ (1935) తర్వాత, అంబేద్కర్ తన ఆలోచనలకు, ఆశయాలకు తగిన మతం కోసం అన్వేషణ చేయడం ప్రారంభించాడు. అన్ని మతాలను కూలంకషంగా అధ్యయనం చేశాడు. ఈ క్రమంలో హిందూ మత పెద్దలతో బాటు ఇస్లాం, క్రైస్తవ, సిక్కు మతాల పెద్దలు అంబేద్కర్‌ను సంప్రదించారు. వారు ఆయన్ను తమ మతంలో చేరమని ఆహ్వానించారు. ఆర్య సమాజం, ప్రార్థన సమాజం నాయకులు ఆయనను హిందూ సంస్కరణ ఉద్యమానికి నాయకుడిగా ఉండాలని, హిందూ మతంలో కొనసాగాలని కోరారు. కానీ హిందూ మతానికి కులం పునాది అయినప్పుడు, అక్కడ సమానత్వానికి స్థానం లేదని చెబుతూ ఆయన తిరస్కరించాడు. అగా ఖాన్ వంటి నాయకులు ఇస్లాంలో చేరమని ఆహ్వానించారు. దళితులకు సముచిత స్థానం కల్పిస్తామని, సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామని హామీ వారు ఇచ్చారు. కానీ విభజన రాజకీయాలకు ఇస్లాం గుర్తింపుగా మారిందంటూ ఆయన తిరస్కరించారు. చర్చి మిషన్ సొసైటీతో పాటు కొంతమంది క్రైస్తవ పెద్దలు అంబేద్కర్‌ను క్రైస్తవ మతంలోకి ఆహ్వానించారు. అయితే, భారతీయ క్రైస్తవంలో కూడా కుల ఆధారిత విభజన ఉండడంతో పాటు విశ్వాసం ఆధారంగా ఉన్న మతంలో తార్కికత ఉండదని చెబుతూ ఆయన ఈ ఆహ్వానాన్ని కూడా తిరస్కరించాడు. సిక్కు మతం ఒక మార్గంగా అనిపించినా, దానికి భౌగోళిక పరిమితులు ఉండడం వలన తిరస్కరించాడు.

బౌద్ధమతమే ఎందుకు?

కొలంబియా విశ్వవిద్యాలయంలో ఉన్నప్పుడే అనేక బౌద్ధ గ్రంథాలను అంబేద్కర్ అధ్యయనం చేశాడు. కొలంబియా యూనివర్సిటీ గ్రంథాలయంలోని పాళీ భాష నుండి ఇంగ్లీషులోకి అనువదించిన బౌద్ధ సాహిత్యాన్ని విస్తృతంగా చదివాడు. హిందూ మతంలోని కుల వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా ఒక తార్కిక, నైతిక, మానవతా ధర్మంగా బౌద్ధాన్ని అంబేద్కర్ గుర్తించాడు. టి.డబ్ల్యు.రైస్ డేవిడ్స్ రాసిన 'డైలాగ్స్ ఆఫ్ బుద్ధ' 'బుద్ధిజం, ఇట్స్ హిస్టరీ అండ్ లిటరేచర్' పుస్తకాలు బుద్ధుడిని ఒక మానవతా మూర్తిగా, సామాజిక విప్లవకారుడిగా పరిచయం చేశాయి. ఆ తరువాత, హెర్మన్ ఓల్డెన్ బర్గ్, ఇ.జె.థామస్, డైసెట్జ్.టి.సుజుకి వంటి వారు రాసిన పుస్తకాలను అధ్యయనం చేసిన తర్వాత, భారతదేశ ప్రజలకు అవసరమైన చైతన్యపూరిత, నైతిక, ప్రజాస్వామ్య ధర్మంగా బౌద్ధాన్ని గుర్తించారు. అందునా బౌద్ధం పూర్తి భారతీయ మూలాలున్న మతం కావడం గమనార్హం.

ధర్మ చక్ర ప్రవర్తనం

1955లో బౌద్ధ మహాసభ (బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా)ను నెలకొల్పి సామూహిక మత మార్పిడి ఏర్పాట్లను అప్పగించారు. నాగపూర్ లోని 'దీక్షా భూమి'లో 1956 అక్టోబర్ 14న లక్షలాది మంది అనుచరులతో కలసి 'భిక్కు చంద్రమణి మనోస్థవీర' ద్వారా బౌద్ధాన్ని స్వీకరించారు. త్రిశరణాలు (బుద్ధం, సంఘం, ధమ్మం), పంచశీలను పఠించడం ద్వారా బౌద్ధంలో అడుగు పెట్టారు. తరువాత '22 ప్రతిజ్ఞలను' చదివి, అనుచరుల చేత చెప్పించారు. 'అసమానతలకు ప్రతీకగా ఉన్న హిందూ మతాన్ని విడనాడి, స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావంతో కూడిన బౌద్ధ ధర్మం లోనికి వచ్చాను. నా మత మార్పిడి ధనం, అధికారం కోసం కాదు. మానవ గౌరవం, స్వాభిమానం కోసం' అని తన ప్రసంగంలో ప్రకటించారు. ఆ తరువాత ఒక సంవత్సరంలో అంబేద్కర్ స్ఫూర్తితో 50 లక్షల మందికి పైగా బౌద్ధ ధర్మాన్ని స్వీకరించారు. 1956, డిసెంబర్ 6న అంబేద్కర్ మహా పరినిర్యాణం చెందారు.

అంబేద్కర్ బౌద్ధ ధర్మ స్వీకారం వెనుక ఇమిడి ఉన్న అంశాలు

. దేవునికి బదులుగా మనిషిని కేంద్ర బిందువుగా చేసిన మతం బౌద్ధం. అంధ విశ్వాసాలు, ఆచారాలకు బదులుగా హేతుబద్ధత, నైతికత, శాస్త్రీయ సూత్రాలపై ఆధారపడిన మతం అని భావించి అంబేద్కర్ బౌద్ధాన్ని స్వీకరించారు.

. బౌద్ధమతం కుల వ్యవస్థను వ్యతిరేకిస్తుంది. రాజులు, వ్యాపారులు, ధనవంతులు, పేదలు అందరూ కుల భేదాలు లేకుండా బౌద్ధ సంఘంలో సభ్యులు, బౌద్ధ మతం సమానత్వం, సోదరభావాన్ని ప్రబోధిస్తుంది

. ఇది దురాశ, దోపిడీకి వ్యతిరేకం. న్యాయబద్ధమైన ఆర్థిక పంపిణీ సూత్రాన్ని, సరైన జీవనోపాధిని ప్రబోధించడం ద్వారా ఆర్థిక న్యాయం సుగమమైనది. ఇది అంబేద్కర్‌ను ప్రభావితం చేసింది.

. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, ప్రజాస్వామ్య భావనలను ప్రపంచానికి పరిచయం చేసింది బౌద్ధం. హక్కులు, అవకాశాలు లేని సమాజానికి బౌద్ధం సరైనదని అంబేద్కర్ భావించాడు.

అందుకే...అంబేద్కర్ బౌద్ధాన్ని స్వీకరించడం... అవమానాలు, అసమానతలతో జీవిస్తున్న కోట్లాది మంది దళితులకు గౌరవం, స్వాభిమానంతో కూడిన జీవన గమనాన్ని ప్రసాదించింది.

/ వ్యాసకర్త ఐ.పి.ఎస్ అధికారి /

అంబేద్కర్ నాగపూర్ లోని 'దీక్షా భూమి'లో 1956 అక్టోబర్ 14న లక్షలాది మంది అనుచరులతో కలసి 'భిక్కు చంద్రమణి మనోస్థవీర' ద్వారా బౌద్ధాన్ని స్వీకరించారు. త్రిశరణాలు (బుద్ధం, సంఘం, ధమ్మం), పంచశీలను పఠించడం ద్వారా బౌద్ధంలో అడుగు పెట్టారు. తరువాత '22 ప్రతిజ్ఞలను' చదివి, అనుచరుల చేత చెప్పించారు. 'అసమానతలకు ప్రతీకగా ఉన్న హిందూ మతాన్ని విడనాడి, స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావంతో కూడిన బౌద్ధ ధర్మం లోనికి వచ్చాను. నా మత మార్పిడి ధనం, అధికారం కోసం కాదు. మానవ గౌరవం, స్వాభిమానం కోసం' అని తన ప్రసంగంలో ప్రకటించారు.

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @ gmail.com

బీహార్‌లో రెండో దశ నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

పాట్నా : బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో రెండో దశకు నామినేషన్ల ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభమైంది. ఈ మేరకు ఎన్నికల సంఘం సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. నామినేషన్ల స్వీకరణను ప్రారంభించింది. నామినేషన్లను సమర్పించడానికి ఈ నెల 20 వరకూ గడువు ఉంది. ఉపసంహరణకు ఈ నెల 23 చివరి తేది. రెండో దశలో నవంబర్ 11న 112 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 6న జరిగే మొదటి దశ ఎన్నికలకు సంబంధించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఇవిఎం) పరిశీలన పూర్తయినట్లు ఇసి అధికారులు తెలిపారు. గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర స్థాయి పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారులు (డిఇఓలు) రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు చెప్పారు. తొలి దశలో ఎన్నికలు జరిగే 121 అసెంబ్లీ స్థానాల్లో 45,336 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. వీటి కోసం 54,311 బ్యాలెట్ యూనిట్లు, 54,311 కంట్రోల్ యూనిట్లు, 58,123 వివిపిఎటిలను కేటాయించారు.

పోటీ కోసం రెండు వారాల బెయిల్ కోరిన షార్జీల్ ఇమామ్

బీహార్ ఎన్నికల్లో పోటీ కోసం రెండు వారాల బెయిల్ మంజూరు చేయాలని ఢిల్లీ అల్లర్లు 2020 కేసులో అరెస్టయి జైలులో ఉన్న జెఎన్‌యు స్కాలర్ షార్జిల్ ఇమామ్ పిటిషన్ దాఖలు చేశారు. ఢిల్లీ కోర్టులో సోమవారం ఈ పిటిషన్ వేశారు. తన సొంత రాష్ట్రమైన బీహార్‌లోని బహదూర్‌గంజ్ అసెంబ్లీ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడానికి తాత్కాలిక బెయిల్ మంజూరు చేయాలని కోరారు. తన నామినేషన్, ఎన్నికల ప్రచారం, ఏర్పాట్లు చేయడానికి ఎవరూ లేరని, ఉన్న తమ్ముడు అనారోగ్యంతో ఉన్న తల్లిని, కుటుంబ పోషణ చూసుకుంటున్నాడని పిటిషన్‌లో తెలిపారు. ఈ నెల 15 నుంచి ఈ నెల 29 వరకూ బెయిల్ ఇవ్వాలని కోరారు. ఈ కేసులో ఇమామ్‌కు రెగ్యులర్ బెయిల్ మంజూరుకు గత నెలలో ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. దీనికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో ఇమామ్ దాఖలు చేసిన పిటిషన్ పెండింగ్‌లో ఉంది.

జన్ సురాజ్ పార్టీ రెండో జాబితా విడుదల

బీహార్ ఎన్నికల కోసం జన్ సురాజ్ పార్టీ (జెఎస్‌పి) సోమవారం 65 మంది అభ్యర్థులను ప్రకటించింది. ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ స్థాపించిన జెఎస్‌పి ఈ నెల 9న 51 మంది అభ్యర్థులతో మొదటి జాబితాను విడుదల చేసిన సంగతి తెలిసిందే. పాట్నాలో జరిగిన కార్యక్రమంలో ప్రశాంత్ కిషోర్ ఈ రెండో జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రెండో జాబితాతో జెఎస్‌పి ప్రకటించిన అభ్యర్థుల సంఖ్య 116కు చేరుకుందని తెలిపారు.

కౌలు రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - నంబులపూలకుంట (కడప)

రుణభారంతో ఓ కౌలురైతు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంటున్న సంఘటన నంబులపూలకుంట మండల పరిధిలోని వడ్డేపల్లిలో సోమవారం చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబందించి పోలీసులు తెలిపిన వివరాలు.. మండల పరిధిలోని వడ్డేపల్లికి చెందిన పసుపుల సోమశేఖర్ (26) నాలుగుఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. పంటసాగుకు, కుటుంబపోషణకు సోమశేఖర్ అప్పులు చేశాడు. ఇలా దాదాపు 12 లక్షల దాకా అప్పులు చేశాడు. చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక మనోవ్యధకు గురయ్యేవాడు. ఈ నేపథ్యంలో సోమవారం తన ఇంటిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని భార్య శ్యామల, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. మృతుని కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వలిబాషా తెలిపారు.

దేశం వీడిన మడగాస్కర్ అధ్యక్షులు ?

- జన్‌జెడ్ ఉద్యమంతో పరార్

అంటానానారివో : ఆఫ్రికా దేశం మడగాస్కర్ అధ్యక్షులు ఆండ్రీ రాజోలినా దేశం విడిచి వెళ్లిపోయారని ప్రతిపక్ష నాయకుడు సిటేని రాండ్రియా సోమవారం మీడియాకు తెలిపారు. అయితే అధ్యక్ష కార్యాలయం దీన్ని ధృవీకరించలేదు, ఖండించనూ లేదు. మూడు వారాల నుండి మడగాస్కర్ అట్టుడుకుతుంది. గతనెల 25న తాగుచినీటి సమస్య, విద్యుత్ కోతలకు నిరసనగా మొదలైన ఆందోళనలు క్రమంగా 'జన్‌జెడ్ మడగాస్కర్' ఉద్యమంగా మారి దేశమంతటా విస్తరించింది. ఈ సందర్భంగా తలెత్తిన ఘర్షణల్లో 22 మంది మృతి చెందారు. రాజోలినా 16 ఏళ్ల అవినీతి పాలనతో విసిగిపోయిన ప్రజలు ఆధ్యక్షుడు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. నెపాల్, శ్రీలంక ఉద్యమాలతో ప్రభావితమైన మడగాస్కర్ యువత సామాజిక మాధ్యమాలను ఉపయోగించుకుని పెద్ద ఎత్తున ఉద్యమిస్తుంది. దేశంలో సగానికి పైగా ప్రధాన నగరాల్లో కర్ఫ్యూ అమల్లో ఉన్నా నిరసనలు ఆగడం లేదు. అయితే సైన్యంలోని ప్రధాన విభాగం సిఎపిఎస్‌ఎటి శనివారం దేశ రాజధాని అంటానానారివోలో జరుగుతున్న ఆందోళనలో పాల్గొని మద్దతు తెలిపింది. తక్షణం రాజోలినాతో పాటు మంత్రులందరూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సైన్యం చట్టవిరుద్దంగా, బలవంతంగా అధికారాన్ని చేపట్టాలని చూస్తుందని రాజోలినా విమర్శించారు. అయితే అధ్యక్షుడికి ఫ్రాన్స్ దేశ పౌరసత్వం ఉందని, దీంతో ఫ్రాన్స్ పారిపోయారని ఆ దేశ మీడియా ప్రచారం చేస్తుంది.

ముత్తాకీ సమావేశానికి మహిళా జర్నలిస్టుల అడ్డగింత సిగ్గుచేటు : ఐద్వా

న్యూఢిల్లీ : ఆఫ్ఘనిస్తాన్ విదేశాంగ మంత్రి అమిర్‌ఖాన్ ముత్తాకీ న్యూఢిల్లీలో నిర్వహించిన విలేకరుల సమావేశానికి హాజరుకాకుండా మహిళా జర్నలిస్టులను అడ్డుకోవడాన్ని ఐద్వా తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనను సిగ్గుచేటుగా విమర్శించింది. ఈ మేరకు ఐద్వా ఒక ప్రకటన విడుల చేసింది. ఆఫ్ఘనిస్తాన్‌లో తాలిబన్ ప్రభుత్వం మహిళలపై అనుసరిస్తున్న అవమానకరమైన విధానాలకు లొంగిపోయి మోడీ ప్రభుత్వం చేసిన దుర్మార్గపు ప్రయత్నంగా శుక్రవారం జరిగిన ఈ ఘటనను ఐద్వా అభివర్ణించింది. తాజా ఘటనపై మౌనంగా ఉంటూ తాలిబన్ మంత్రి మహిళా వ్యతిరేక వైఖరిని అంగీకరించడం ద్వారా స్త్రీలపై విద్వేషాన్ని ఇలా ప్రదర్శించడం, అంగీకరించడం ఖండించదగినదని ఐద్వా స్పష్ట చేసింది. మోడీ పదేళ్లకు పైగా పాలనలో మహిళలపై జరిగిన దాడులు, ప్రభుత్వ మహిళా వ్యతిరేక వైఖరిని పరిగణనలోకి తీసుకుంటే, విలేకరుల సమావేశానికి మహిళా జర్నలిస్టులను నిరాకరించడానికి అంగీకరించడంలో ఆశ్చర్యం లేదని పేర్కొంది. మహిళా జర్నలిస్టులకు క్షమాపణలు చెప్పాలని, ఈ నేరానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ఐద్వా డిమాండ్ చేసింది.

శాంతి శిఖరాగ్ర సమావేశానికి హాజరైన ట్రంప్, వివిధ దేశాల ప్రతినిధులు

శాంతికి ఆఖరి అవకాశం

- ఈజిప్టు అధ్యక్షుడి ప్రకటన
- 20కి పైగా దేశాల అధ్యక్షులు, అధికారులు హాజరు
- షర్మ్ ఎల్-షేక్ వేదికగా భేటీ

కైరో : శాంతికి ఇదే ఆఖరి అవకాశమని ఈజిప్టు అధ్యక్షుడు అబ్దేల్ ఫట్టా ఎల్-సిస్సీ అన్నారు. గాజాపై శాంతి శిఖరాగ్ర సమావేశం ఈజిప్టులోని షర్మ్ ఎల్-షేక్‌లో సోమవారం జరిగింది. 20కి పైగా దేశాల అధ్యక్షులు, అధికారులు తరలివచ్చారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇజ్రాయిల్ నుంచి ఈజిప్టు చేరుకున్నారు. ఈజిప్టు విదేశాంగ మంత్రి మాట్లాడుతూ.. ట్రంప్ దార్శనికతకు విజయమని చెప్పారు. ట్రంప్‌కు దేశ అత్యున్నత పౌర గౌరవం అయిన ఆర్డర్ ఆఫ్ ది నైల్‌ను ఈజిప్టు అధ్యక్షుడు ప్రదానం చేశారు. గాజాలో రెండేళ్లకుపైగా ఇజ్రాయిల్ సాగించిన మారణహోమం ముగిసిన సందర్భంగా ఇక్కడ జరిగిన శిఖరాగ్ర సమావేశంలో నేతలు ఫొటోలకు ఫోజులిచ్చారు.

రాహుల్ గాంధీ ఆరోపణలపై పిటిషన్ కొట్టివేత

- ఓటు చోరీపై సుప్రీంకోర్టు ఆదేశం

న్యూఢిల్లీ : బెంగళూరు సెంట్రల్, ఇతర నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితాలో అవకతవకలపై రాహుల్‌గాంధీ చేసిన ఆరోపణలపై దాఖలైన ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు సోమవారం తోసిపుచ్చింది. రిటైర్డ్ జడ్జి నేతృతంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)తో కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు నిర్వహించాలని ఆ పిల్ కోరింది. ఈ అంశాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్లాలనుకుంటే పిటిషనర్ భారత ఎన్నికల కమిషన్‌ను ఆశ్రయించవచ్చని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోమాల్యా బాగ్చిలతో కూడిన బెంచ్ సూచించింది. పిటిషనర్ తరపు న్యాయవాది రోహిత్ పాండే మాట్లాడుతూ, ఇసి దగ్గర ఇప్పటికే ఒక పిటిషన్ దాఖలు చేశామని, ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని చెప్పారు. అయినా బెంచ్ ఇందులో జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. చట్టం కింద ఇంకా అందుబాటులో వున్న మార్గాలను ఉపయోగించుకోవాలని సూచించింది. ఈ అంశంపై నిర్ణయం తీసుకోవడానికి ఇసికి కాలపరిమితిని విధించడానికి కూడా బెంచ్ తిరస్కరించింది.

బిజెపి, ఎన్నికల కమిషన్ కుమ్మక్కవడం ద్వారా ఎన్నికల ప్రక్రియలో పెద్ద ఎత్తున క్రిమినల్ మోసం జరిగిందని రాహుల్ గాంధీ ఆగస్టు 7న మీడియా సమావేశంలో విమర్శించారు. ఈ అంశంపై స్వతంత్ర ఆడిట్ పూర్తయ్యేవరకు ఇసి ఓటర్ల జాబితాలను ఖరారు చేయడం లేదా తదుపరి సవరించడం ఆపాలని కూడా పిటిషన్ కోరింది. ప్రజలు చూసేందుకు, పరిశీలించుకునేందుకు వీలుగా ఆ జాబితాలను ప్రచురించేందుకు ఆదేశాలు జారీ చేయాలని కూడా పిటిషన్ కోరింది.

దుర్గాపూర్ అత్యాచారం కేసులో ఐదుగురు నిందితులు అరెస్టు

కొల్‌కతా : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్‌లో ఒరిస్సా వైద్య విద్యార్థినిపై సామూహిక అత్యాచారం కేసులో మరో ఇద్దరు నిందితులను సోమవారం అరెస్టు చేశారు. దీంతో ఈ కేసులో మొత్తం ఐదుగురు నిందితుల్ని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. అసన్సోల్ - దుర్గాపూర్ డిసిపి అభిషేక్ గుప్తా సోమవారం మీడియాతో మాట్లాడుతూ బాధితురాలు ఫిర్యాదు చేసిన మొత్తం ఐదుగుర్ని అరెస్టు చేశామన్నారు. ఈ నెల 10వ తేదీ రాత్రి దుర్గాపూర్‌లో ఒక ప్రైవేటు మెడికల్ కాలేజీలో రెండో ఏడాది చదువుతున్న ఒడిషాలోని జలేశ్వర్‌కు చెందిన విద్యార్థిని సామూహిక అత్యాచారానికి గురైన సంగతి తెలిసిందే. ఐదుగురు నిందితులతో పాటు బాధితురాలితో బయటకు వచ్చిన ఆమె స్నేహితుడ్ని కూడా పోలీసులు ప్రస్తుతం విచారిస్తున్నారు. సంఘటన జరిగిన రాత్రి అతని కదలికలు, ప్రవర్తన అనుమానం కలిగిస్తున్నాయని విచారణ అధికారులు తెలిపారు.

ఒడిషా బృందాన్ని అడ్డుకున్న బెంగాల్ అధికారులు

దుర్గాపూర్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలు, ఆమె తల్లిదండ్రులను కలవడానికి వచ్చిన ఒడిషా ప్రభుత్వ ప్రతినిధి బృందాన్ని బెంగాల్ అధికారులు, పోలీసులు అడ్డుకున్నారు. చివరికి బాధితురాలిని కలవకుండానే ఈ బృందం ఒడిషాకి తిరిగి వెళ్లింది. ఒడిషా రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సోవన మోహంతి, ఒక సభ్యులు, ఒక పోలీస్ అధికారి, ఒక జిల్లా అధికారి ఈ బృందంలో ఉన్నారు.

Union Bank of India
కారంపూడి శాఖ (19821)
ఇ-వేలం విక్రయ ప్రకటన
ఇ వేలం యొక్క తేదీ మరియు సమయం : 30.10.2025, ఉ. 12.00 గం.ల నుండి సా.5.00 గం.ల వరకు
www.unionbankofindia.com/https://baanknet.com
తేది : 10.10.2025 ప్రదేశం : కారంపూడి
చీఫ్ మేనేజర్ మరియు అధీకృత అధికారి, కారంపూడి శాఖ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ICICI Bank
భౌతిక స్వాధీనత నోటీసు
తేది : 14 అక్టోబర్, 2025 ప్రదేశం : గుంటూరు
అధీకృత సంతకం, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరుపున

KVB Karur Vysya Bank – Smart way to bank
ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్
14-11-2025న ఇ-వేలం
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
తేది: 13-10-2025, ప్రదేశం : హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

U GRO CAPITAL
యు గ్రో క్యాపిటల్ లిమిటెడ్
4వ అంతస్తు, టవర్ 3, ఈక్విన్యాక్స్ బిజినెస్ పార్క్, ఎల్‌బిఎస్ రోడ్డు, కుర్లా, ముంబై-400070
డిమాండ్ నోటీసు
తేది : 14.10.2025
యు గ్రో క్యాపిటల్ లిమిటెడ్ తరుపున, authorised.officer@ugrocapital.com

కర్నాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా
అసెట్ రికవరి మేనేజ్‌మెంట్ బ్రాంచ్, 1వ అంతస్తు, ప్లాట్ నెం. 50, శ్రీనగర్ కాలనీ, రోడ్ నెం. 3, బంజారాహిల్స్, హైదరాబాద్-500073
ఫోన్: 040-23755686/23745686, ఇ-మెయిల్: hyd.arm@ktkbank.com, వెబ్‌సైట్: www.karnatakabank.com, CIN: L85110KA1924PLC001128
స్థిరాస్తుల యొక్క అమ్మకపు ప్రకటన
గుంటూరు బ్రాంచ్, ఫోన్: 0863-2222444 (బి), 9985202444 (బిఎం), 9676444469 (ఎబిఎం)
తేది: 13.10.2025 ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, కర్నాటక బ్యాంక్ లిమిటెడ్

తప్పొప్పుకుంటే కేసు మూసివేత

జరిమానా చెల్లించాలి

ఫెమా ఉల్లంఘనపై ఫ్లిప్‌కార్ట్‌కు ఇడి బంపర్ ఆఫర్

న్యూఢిల్లీ : విదేశీ మారక నిర్వహణ చట్టం (ఫెమా) ఉల్లంఘలను ఒప్పుకొని, జరిమానా చెల్లిస్తే కేసును మూసివేస్తామని ఫ్లిప్‌కార్ట్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) బంపర్ ఆఫర్ ఇచ్చింది. బహుళజాతి కంపెనీ వాల్‌మార్ట్‌కు చెందిన ఫ్లిప్‌కార్ట్‌పై ఫెమా ఉల్లంఘనల కేసు దాదాపు నాలుగేళ్ల నుంచి కొనసాగుతోంది. ఈ కేసును పరిష్కరించుకోవడానికి అవకాశం కల్పిస్తోన్నట్లు ఇడి పేర్కొంది. ఫ్లిప్‌కార్ట్ తన తప్పును అంగీకరించి జరిమానా చెల్లించడం ద్వారా సుదీర్ఘ న్యాయపరమైన చిక్కులు లేకుండా కేసును మూసివేయడానికి ఇడి హామీ ఇచ్చింది. ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ ఇండియా రెండింటి పెట్టుబడులు, ఫెమా ఉల్లంఘనలపై ఇడి చాలా కాలంగా దర్యాప్తు చేస్తోంది. రెండు కంపెనీలు ఫెమా నిబంధనలను ఉల్లంఘించాయని, వారి ప్లాట్‌ఫామ్‌లపై డిస్కౌంట్లను అందించడం ద్వారా అమ్మకాలను పెంచడానికి ప్రయత్నించాయని ప్రధాన ఆరోపణ. విదేశీ పెట్టుబడి నిబంధనల ఉల్లంఘనలపై తొలిసారి 2021లో ఫ్లిప్‌కార్ట్, దాని అనుబంధ సంస్థలు, కొంతమంది వ్యక్తులకు ఇడి షో-కాజ్ నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులు 2009 నుంచి 2015 మధ్య కార్యకలాపాలకు సంబంధించినవి. కాగా.. ఆ సమయంలో అమెరికన్ దిగ్గజం వాల్‌మార్ట్ ఫ్లిప్‌కార్ట్‌లో పెట్టుబడి పెట్టలేదు. 2018లో వాల్‌మార్ట్ ఫ్లిప్‌కార్ట్‌లో మెజారిటీ వాటాను సొంతం చేసుకుంది.

అయితే 2016 నుంచి ఫ్లిప్‌కార్ట్‌పై దర్యాప్తు కొనసాగుతోంది. ఏప్రిల్ 2025లో కంపెనీకి కొత్త నోటీసు పంపింది. కాంపౌండింగ్ అనేది ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్ కింద ఒక నిబంధన. ఇది ఉల్లంఘనలకు పాల్పడిన సంస్థలు వాటి తప్పును స్వచ్ఛందంగా అంగీకరించడానికి, నిర్ణీత జరిమానా చెల్లించడానికి, తద్వారా క్రిమినల్ ప్రాసిక్యూషన్ లేదా సుదీర్ఘ న్యాయపరమైన అడ్డంకులను నివారించడానికి వీలు కల్పిస్తుంది. రెగ్యులేటరీ సంస్థలు కేసులను సమర్థవంతంగా, వేగంగా పరిష్కరించడానికి ఇది ఒక మార్గం. ఇడి ఇచ్చిన ఈ ఆఫర్‌ను ఫ్లిప్‌కార్ట్ అంగీకరిస్తుందా..? లేదా..? వేచి చూడాలి.

దలాల్ స్ట్రీట్‌పై మళ్లీ సుంకాల ప్రభావం

- సెన్సెక్స్ 174 పాయింట్ల తగ్గుదల

ముంబయి : చైనాపై అమెరికా మరో 100 శాతం సుంకాలను విధించడంతో భారత మార్కెట్లు కలవరపడ్డాయి. మరోవైపు భారత్, యుఎస్ మధ్య నెలకొన్న వాణిజ్య చర్చల సందిగ్ధంపై ఇన్వెస్టర్లలో ఆందోళన నెలకొంది. ఈ పరిణామాల నేపథ్యంలో మదుపర్లు ముందస్తు అప్రమత్తతో అమ్మకాలకు మొగ్గు చూపారు. దీంతో సోమవారం బిఎస్ఇ సెన్సెక్స్ 174 పాయింట్లు లేదా 0.21 శాతం పతనమై 82,327కు పరిమితమయ్యింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 58 పాయింట్లు లేదా 0.23 శాతం నష్టంతో 25,227 వద్ద ముగిసింది. బిఎస్ఇలో టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, హెచ్‌యుఎల్, పవర్ గ్రిడ్ షేర్లు అధిక నష్టాలను చవి చూడగా.. మరోవైపు అదానీ పోర్ట్స్ బజాజ్ సూచీలు, ఎన్‌టిపిసి, యాక్సిస్ బ్యాంక్ షేర్లు అధిక లాభాలు ఆర్జించిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. నిఫ్టీలో మిడ్ క్యాప్ 0.11 శాతం పెరగ్గా.. స్మాల్ క్యాప్ 0.17 శాతం నష్టపోయింది.

హెచ్1బి నియామకాలకు టిసిఎస్ తిలోదకాలు

- కొత్తగా ఇవ్వలేము : టిసిఎస్ వెల్లడి

ముంబయి : దేశంలోనే అతిపెద్ద టెక్ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ హెచ్1బి వీసా ఆశించే అభ్యర్థులకు అత్యంత నిరాశ కలిగించే నిర్ణయం తీసుకుంది. హెచ్1బి వీసా ఫీసును లక్ష డాలర్లుకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయంతో టెక్ కంపెనీలపై తీవ్ర భారం పడనుంది. ఈ నేపథ్యంలోనే టిసిఎస్ కొత్త హెచ్1బి వీసాల నియామకాలను నిలిపివేసింది. ఈ ఏడాది కొత్త హెచ్1బి నియామకాలు చేపట్టబోమని టిసిఎస్ సిఇఒ కె కృతివాసన్ స్పష్టం చేశారు. ప్రస్తుతం అమెరికాలో తమకు సరిపడా హెచ్1బి ఉద్యోగులున్నారని తెలిపారు. 'యుఎస్‌లోని మా కంపెనీలో 33,000 వరకు సిబ్బంది ఉన్నారు. ఇందులో దాదాపు 11వేల మంది హెచ్1బి పైన వచ్చినవారే.

ఈ ఏడాది ఇప్పటికే 500 మందిని ఈ వీసాలతో భారత్ నుంచి అమెరికాకు పంపించాం. ప్రస్తుత ఏడాదిలో హెచ్1బి కింద కొత్త ఉద్యోగులను నియమించుకునే ప్రణాళిక లేదు. అక్కడి స్థానిక ఉద్యోగ నియామకాలను కొనసాగిస్తాం. హెచ్1బి ఉద్యోగులపై ఆధారపడటాన్ని క్రమంగా తగ్గించాలనుకుంటున్నాం." అని కృతివాసన్ తెలిపారు. కంపెనీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇటీవల 2శాతం మేర ఉద్యోగుల తొలగింపులు చేపట్టాల్సి వచ్చిందన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో ఆ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందన్నారు.

పబ్లిక్ నోటీసు
కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు : కందుకూరు
O.S 60/2018
కాళే రవికుమార్ ....వాది
మరియు
పాలడుగు సుబ్బారావు ఇతరుల 18 ...ప్రతివాదులు
పై తెలిపిన దావాలో **1) బొచ్చు వీరాంజనేయులు (7వ ప్రతివాది),** తండ్రి: మధువైరి, వయస్సు 53 సంవత్సరములు, మేనేజింగ్ డైరెక్టర్ **శ్రీ వీర వివేక క్రియేటివ్ ఆగ్రో ఫారమ్స్ ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్,** డోర్ నెం.11-67, స్వాంతనాపురం పోస్ట్ & విలేజ్ - 521328 కొనుండవ మండలం, కృష్ణా జిల్లా, **2) ముద్దుల వీర వెంకట నాగ గవర్రాజు (10 వ ప్రతివాది),** తండ్రి: శ్రీనాథ్ బాబు, హిందూ వయస్సు 44 సంవత్సరములు డోర్ నెంబర్.5-267, వెంకటరమణ థియేటర్ వద్ద, కొత్తపేట - 534260 చాగల్లు గ్రామము & మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, **3) ధూళిపాటి గిరిజ (12 వ ప్రతివాది),** భర్త: చావలి వెంకట నాగరాజు వయసు 33 సంవత్సరంలు, రైల్వే కోటర్స్, 801/ 1 వించిపేట - 520002, విజయవాడ కృష్ణా జిల్లా / ఎన్టీఆర్ జిల్లా, **4) ఖాజా శంకర్ రావు (13వ ప్రతివాది),** తండ్రి: సాంబశివరావు, వయసు 56 సంవత్సరంలు, డోర్ నెంబర్1-148, కొలనుకొండ గ్రామము, పిన్ కోడ్ - 522502, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా, **5) సిద్ధినేని అనూష (14వ ప్రతివాది),** భర్త: నరేష్ తేజ్ దీప్, హిందూ వయసు 32 సంవత్సరంలు, డోర్ నెంబర్ 41-21/1-5, మూడవ లైన్, భ్రమరాంబ పురం, కృష్ణలంక, విజయవాడ-520013, కృష్ణాజిల్లా/ఎన్టీఆర్ జిల్లా, **6) కొత్త కీర్తి (15వ ప్రతివాది),** భర్త: సతీష్ బాబు, హిందూ 29 సంవత్సరాలు డోర్ నెంబర్ 67-1-36/9, దర్శిపేట, 2 పటమట, విజయవాడ టౌన్ - 52002, కృష్ణ ఎన్టీఆర్ జిల్లా. **7) ఇరకం జయచంద్ర (17వ ప్రతివాది),** తండ్రి: చంద్రయ్య, హిందూ డోర్ నెంబర్. సి2-124, DRDL కాలనీ, పినాకిని నగర్, సూళ్లూరుపేట పోస్ట్ & విలేజ్ - 524121, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, అనువారు ప్రతివాదులుగా ఉండి కోర్టు నోటీసులు తీసుకొనుటకు నిరాకరించి తప్పుడు సమాచారంతో తిప్పి పంపుతుండగా శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పబ్లికేషన్ నోటీసును వేయటం అయినది.
ముఖ్యముగా తెలుపుట ఏమనగా పై డిక్లరేషన్ దావా మీ హాజరు నిమిత్తము **తేది.27-10-2025** గా కోర్టు వారు వాయిదా వేసి ఉన్నారు. కావున ఆ దినమున 10.30కు మీరు స్వయంగా గాని లేదా లాయర్ ద్వారా గాని హాజరుఅయి సంజాయిషి చెప్పుకొనని యెడల శ్రీ కోర్టు వారు పై దావాను మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.
ఇట్లు :**ముదివర్తి రాజారామ్,**
ఒంగోలు. **ముదివర్తి రాజ్యాలక్ష్మి,** అడ్వకేట్స్,
తేది: 13-10-2025 ఒంగోలు, సెల్ :9440183051

ఈ వారంలో యుఎస్‌తో వాణిజ్య చర్చలు

- అమెరికా పర్యటనకు భారత బృందం

న్యూఢిల్లీ : అమెరికాతో వాణిజ్య చర్చల కోసం భారత బృందం ఆ దేశానికి వెళ్లే కసరత్తులో ఉంది. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య చర్చల కోసం భారత సీనియర్ అధికారిక బృందం ఈ వారమే అమెరికా పర్యటనకు వెళ్లనుందని సమాచారం. దీనికి సంబంధించి తొలి దశ చర్చలను ఈ ఏడాది అక్టోబర్, నవంబర్‌లో పూర్తి చేయాలని షెడ్యూల్ చేశారు. ఇప్పటివరకు ఐదు దశల్లో ఈ వాణిజ్య చర్చలు జరిగినప్పటికీ పెద్ద పురోగతి లేదు. గత నెలలోనూ వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ వాణిజ్య చర్చల కోసం అధికార ప్రతినిధి బందంతో కలిసి న్యూయార్క్ వెళ్లారు. ఆ భేటీలో ఇరుదేశాల మధ్య వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన వివిధ అంశాలపై నిర్మాణాత్మక చర్చలు జరిగాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపినప్పటికీ.. ఎక్కడా అలాంటి సంకేతాలు కానరాకపోవడం గమనార్హం.

అమరావతిలో అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ

- హోంమంత్రి అనిత

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అమరావతిలో ప్రభుత్వం అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీని నిర్మించబోతున్నట్లు హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. పోలీస్ వెయిట్ లిఫ్టింగ్ క్లస్టర్ వంటి క్రీడా కార్యక్రమాలు పోలీస్ శాఖలోని క్రీడా సామర్థ్యాన్ని, శిక్షణ, పరస్పర సహకారాన్ని ప్రతిబింబించేందుకు గొప్ప వేదికగా నిలుస్తాయన్నారు. మంగళగిరి ఎపిఎస్‌పి 6వ బెటాలియన్, ఎపి స్పెషల్ పోలీస్ క్రీడా ప్రాంగణంలో ఆలిండియా రెండవ వెయిట్ లిఫ్టింగ్ క్లస్టర్ 2025-26 పోటీలు ఢిల్లీకి చెందిన ఆల్ ఇండియా పోలీస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యాన సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా హోంమంత్రి అనిత, డిజిపి హరీష్‌కుమార్ గుప్తా పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్‌లతో పాటు యోగాకు కూడా ఈ పోటీల్లో ప్రాధాన్యతనివ్వడం సంతోషకరమన్నారు. డిజిపి హరీష్‌కుమార్ గుప్తా మాట్లాడుతూ.. 2వ ఆలిండియా పోలీస్ వెయిట్ లిఫ్టింగ్ క్లస్టర్ 2025-26 పోటీలకు రాష్ట్రం ఆతిథ్యం వహించడం రాష్ట్ర పోలీసులకు గొప్ప గౌరవమన్నారు. ఈ టోర్నమెంట్ కేవలం శక్తి, నైపుణ్య ప్రదర్శన మాత్రమే కాకుండా పోలీస్ సిబ్బందిలో స్నేహభావం, క్రమశిక్షణ, ఐక్యత పెంపొదిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐజి వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్ కెవి మోహన్‌రావు, డిఐజి అన్బురాజన్, పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

టాటా సన్స్ లిస్టింగ్‌కు టాటా ట్రస్ట్స్ నిరాకరణ..?

ముంబయి : టాటా గ్రూప్‌లో అత్యంత కీలకమైన సంస్థ టాటా సన్స్‌ను పబ్లిక్ ఇష్యూకు తేవడానికి టాటా ట్రస్ట్స్ అనుకూలంగా ఉందని సమాచారం. టాటా సన్స్ లిస్టింగ్ అయితే దీనిపై తమ నియంత్రణ తగ్గే అవకాశం ఉందని టాటా ట్రస్ట్స్ భావిస్తోందని రిపోర్టులు వస్తోన్నాయి.

టాటా సన్స్ ప్రయివేటు లిమిటెడ్‌లో టాటా ట్రస్ట్స్‌కు 66శాతం వాటా ఉంది. ఈ సంస్థను లిస్టింగ్ చేస్తే కంపెనీలో తక్కువ వాటా కలిగిన షాపూర్జీ పల్లోంజీ (ఎస్‌పి) సంస్థకు ప్రాముఖ్యత లభించనుందని ఆందోళన వ్యక్తం చేస్తోందని సమాచారం. ఎస్‌పికి టాటా సన్స్‌లో 18.37 శాతం వాటాతో అతిపెద్ద మైనారిటీ వాటాదారుగా ఉంది.

ఈ ఏడాది 1040 మంది మావోయిస్టుల లొంగుబాటు

- 2025లో ఇదే అత్యధికం
- ఛత్తీస్‌గఢ్ పోలీస్ డేటా

రాయ్‌పూర్ : ఛత్తీస్‌గఢ్‌లో వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టులు పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నారు. అదేస్థాయిలో లొంగిపోతున్నారు. ఈ ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో వెయ్యి మందికి పైగా మావోయిస్టులు సరెండరయ్యారు. ఆ రాష్ట్ర పోలీసు సమాచారాం ఇదే విషయాన్ని వెల్లడిస్తున్నది.

ఈ డేటా ప్రకారం.. 2025లో ఇప్పటి వరకు ఛత్తీస్‌గఢ్‌లో 1040 మంది మావోయిస్టులు ఆయుధాలు వీడి లొంగిపోయారు. ఒక్క ఏడాదిలో లొంగిపోయిన మావోయిస్టుల సంఖ్య ఇదే అత్యధికం కావటం గమనార్హం. గతేడాది ఈ సంఖ్య 881గా ఉన్నది. గత రెండేండ్లలో లొంగిపోయిన మావోయిస్టుల సంఖ్య అనూహ్య పెరుగుదలను చూసింది. 2020లో 344 మంది మావోయిస్టులు లొంగిపోయారు. 2021లో ఈ సంఖ్య 544గా, 2022లో 417గా, 2023లో 414గా ఉన్నది.

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇప్పటికే దేశంలో మావోయిస్టులను సమూలంగా నిర్మూలించాలనే లక్ష్యంతో ఉన్నది. వచ్చే ఏడాది మార్చి 31ని ఇందుకు డెడ్‌లైన్‌గా విధించుకున్నది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా పదేపదే ఇదే విషయాన్ని చెప్తున్నారు. ఈ గడువు దగ్గర పడటానికి దాదాపు ఆరు నెలల సమయం మాత్రమే మిగిలి ఉన్నది. కాబట్టి 2025 ముగింపు నాటికి మావోయిస్టుల లొంగుబాటు రికార్డు స్థాయిలో ఉండొచ్చని పోలీసు వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ వారంలో మధ్యస్థ స్థాయి నుంచి సీనియర్ స్థాయి క్యాడర్ వరకు మరరో రౌండ్ లొంగుబాటు జరుగుతుందని తాము ఆశిస్తున్నట్టు కేంద్ర సాయుధ పోలీసు దళాల అధికారులు చెప్తున్నారు. నవంబర్ 1న జరిగే రాష్ట్ర వ్యవస్థాపక దినోత్సవ వేడుకలకు హాజరు కావడానికి ప్రధాని మోడీ ఛత్తీస్‌గఢ్ పర్యటనకు వెళ్లనున్న నేపథ్యంలో ఈ లొంగుబాటు జరగనున్నదని తెలుస్తున్నది. ఈనెల 8న తమపై మొత్తం రూ.48 లక్షల రివార్డును కలిగి ఉన్న 16 మంది మావోయిస్టులు నారాయణ్‌పూర్ జిల్లా పోలీసుల ముందు లొంగిపోయారు.

ఇక కేంద్ర గడువుకు ముందే ఛత్తీస్‌గఢ్.. వార్షిక డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ పోలీస్(డీజీపీ), ఇన్‌స్పెక్టర్ జనరల్స్ ఆఫ్ పోలీస్ (ఐజీపీ)ల సమావేశానికి ఆతిథ్యం ఇవ్వనున్నది. గతేడాది ఈ సమావేశం ఒడిశాలో జరిగింది. ఈ ఏడాది వార్షిక సమావేశం నవంబర్ 28-30 మధ్య నయా రాయ్‌పూర్‌లో జరిగే అవకాశం ఉన్నది. కేంద్ర హోం మంత్రి ఈ 60వ సదస్సునను ప్రారంభించే అవకాశం ఉన్నప్పటికీ.. రెండో రోజు కార్యక్రమంలో ప్రధాని మోడీ కూడా పాల్గొని పోలీసు ఉన్నతాధికారులను ఉద్దేశించి ప్రసంగిస్తారని ఛత్తీస్‌గఢ్‌లోని సీనియర్ అధికారి ఒకరు చెప్పారు.

దక్షిణమధ్య రైల్వే
మమ్మల్ని X @SCRailwayindia ద్వారా అనుసరించవచ్చు. ద.మ రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చు.
బహిరంగ ఇ-టెండరు ప్రకటన నం.: డిఆర్ఎం/వర్క్స్/బిజడ్ఎ/30/2025, తేది: 10.10.2025. PUB/1280/25
భారత రాష్ట్రపతి తరపున, క్రింది సంతకందారు దిగువ పనుల కొరకు ప్రతి పనికి ఎదురుగా పేర్కొన్న తేదీన మరియు **15:00** గంట వరకు ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.
క్ర.సం.: 1, టెండరు నం.: ఇ-30-సెంట్రల్-బిజడ్ఎ-2025, పని పేరు: ఎస్‌డబ్ల్యు-1: విజయవాడ-విశాఖపట్నం సెక్షన్: ఎస్ఎస్ఇ/పివే/ఎన్‌జడ్‌డి పరిధి: వివిధ యార్డుల వద్ద రక్షిత సంబంధిత యార్డు అభివృద్ధి & ప్రమాణాలు పెంచు ప్రతిపాదిత పనులు. ఎస్‌డబ్ల్యు-2: విజయవాడ-విశాఖపట్నం సెక్షన్: ఎస్ఎస్ఇ/పివే/ఇఇ పరిధి: వివిధ యార్డుల వద్ద రక్షిత సంబంధిత యార్డు అభివృద్ధి & ప్రమాణాలు పెంచు ప్రతిపాదిత పనులు. **పూర్తిచేయు వ్యవధి:** 12 (పన్నెండు) నెలలు, **టెండరు విలువ (రూ.):** 5,22,49,550/-, **ధరావత్తు (రూ):** 4,11,300/-, **ముగింపు తేది:** 04.11.2025.
క్ర.సం.: 2, టెండరు నం.: ఇ-31-సెంట్రల్-బిజడ్ఎ-2025, పని పేరు: ఎస్‌డబ్ల్యు-1: విజయవాడ-విశాఖపట్నం సెక్షన్: ఎస్ఎస్ఇ/పివే/బిపిపి పరిధి: వివిధ యార్డుల వద్ద రక్షిత సంబంధిత యార్డు అభివృద్ధి & ప్రమాణాలు పెంచు ప్రతిపాదిత పనులు. ఎస్‌డబ్ల్యు-2: విజయవాడ-విశాఖపట్నం సెక్షన్: ఎస్ఎస్ఇ/పివే/ఎన్‌డిఓ పరిధి: వివిధ యార్డుల వద్ద రక్షిత సంబంధిత యార్డు అభివృద్ధి & ప్రమాణాలు పెంచు ప్రతిపాదిత పనులు. ఎస్‌డబ్ల్యు-3: విజయవాడ- విశాఖపట్నం సెక్షన్: ఎస్ఎస్ఇ/పివే/టిఇఎల్ పరిధి: వివిధ యార్డుల వద్ద రక్షిత సంబంధిత యార్డు అభివృద్ధి & ప్రమాణాలు పెంచు ప్రతిపాదిత పనులు. **పూర్తిచేయు వ్యవధి:** 12 (పన్నెండు) నెలలు, **టెండరు విలువ (రూ.):** 8,36,30,695/-, **ధరావత్తు (రూ):** 5,68,200/-, **ముగింపు తేది:** 04.11.2025.
క్ర.సం.: 3, టెండరు నం.: ఇ-39-ఈస్ట్-బిజడ్ఎ-2025, పని పేరు: ఎస్‌డబ్ల్యు-1: కొండపల్లి-విజయవాడ సెక్షన్: ఎస్ఎస్ఇ/పివే/బిజడ్ఎ పరిధి: వివిధ యార్డుల వద్ద రక్షిత సంబంధిత యార్డు అభివృద్ధి & ప్రమాణాలు పెంచు ప్రతిపాదిత పనులు. ఎస్‌డబ్ల్యు-2: ఎస్ఎస్ఇ/పివే/ఎస్/బిజడ్ఎ పరిధి: వివిధ యార్డుల వద్ద రక్షిత సంబంధిత యార్డు అభివృద్ధి & ప్రమాణాలు పెంచు ప్రతిపాదిత పనులు. ఎస్‌డబ్ల్యు-3: విజయవాడ- గుడివాడ సెక్షన్: ఎస్ఎస్ఇ/పివే/జిడివి పరిధి: వివిధ యార్డుల వద్ద రక్షిత సంబంధిత యార్డు అభివృద్ధి & ప్రమాణాలు పెంచు ప్రతిపాదిత పనులు. **పూర్తిచేయు వ్యవధి:** 12 (పన్నెండు) నెలలు, **టెండరు విలువ (రూ.):** 5,31,61,630/-, **ధరావత్తు (రూ):** 4,15,800/-, **ముగింపు తేది:** 04.11.2025.
1) పని పూర్తి పేరు, పై పని యొక్క స్వభావతీరు, అర్హతా నియమావళి మొ॥వంటి టెండరు షరతులు/ఇతర అంశాలు యొక్క వివరాలు "**www.ireps.gov.in**" వద్ద వెబ్‌సైట్‌లో ప్రచురించబడిన టెండరు పత్రాలలో అందుబాటులో ఉంటాయి.
2) ఆసక్తిగల టెండరుదారులు ఏదేని టెండరు కొరకు ఏవేని మార్పుచేర్పులు/ సవరణలను గమనించుటకు టెండరు ముగింపు తేదీకి ముందు వెబ్‌సైట్ "**www.ireps.gov.in**" ను దర్శించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.
3) టెండరు ప్రకటన డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్), ద.మ.రైల్వే, విజయవాడ వారి కార్యాలయంలో మరియు విజయవాడ డివిజన్ యొక్క ఎడిఇఎన్ సబ్-డివిజనల్ ఆఫీసులు వద్ద గల నోటీసు బోర్డులో ఉంచబడినవి, దేనినైతె చూడవచ్చును.
4) రైల్వేలు ఏ కారణంచూపకుండానే టెండరును రద్దుచేయు అధికారాలు కలిగియుందురు.
డివిజనల్ రైల్వే మేనేజర్ (పనులు), విజయవాడ.

ఇ-టెండరు నం.: ఇఎల్ఎస్/బిజడ్ఎ-ఇటిఎన్-10-2025-26, తేది: 10.10.2025. PUB/1281/25
భారత రాష్ట్రపతి తరపున, క్రింది సంతకందారు దిగువ పని కొరకు **31.10.2025న 15.00గం.ల** వరకు ఇ-టెండరును ఆహ్వానిస్తున్నారు.
క్ర.సం.: 1, టెండరు నం.: బి/ఇ.221/టిఆర్ఎస్/ఆర్‌సి/550, ఇ-టెండరు నం. ఇఎల్ఎస్/బిజడ్ఎ-ఇటిఎన్-10-2025-26 తేది: 10.10.2025. **పని వివరాలు: పని పేరు:** రెండు (02) సం॥ల కొరకు ఎలక్ట్రిక్ లోకోషెడ్, విజయవాడ వద్ద 3 ఫేజ్ ఎలక్ట్రిక్ లోకోమోటివ్స్ లో సిసిబి బ్రేక్ సిస్టమ్ యొక్క ఓవరాలింగ్/ సమూహిక మరమ్మత్తు/ రెనెవల్, **పూర్తిచేయు వ్యవధి:** 24 నెలలు (2 సం॥లు), **టెండరు విలువ (రూ):** 1,26,87,933.89పై.లు, **ధరావత్తు (రూ):** 2,13,400/-, **టెండరు పత్రం ధర:** 0, **టెండరు ముగింపు తేది& సమయం:** 31.10.2025న 15.00గం.లు.
1) పని పూర్తి పేరు, పై పని యొక్క స్వభావతీరు, అర్హతా నియమావళి మొ॥వంటి టెండరు షరతులు/ ఇతర అంశాలు యొక్క వివరాలు "**www.ireps.gov.in**'." వద్ద వెబ్‌సైట్‌లో ప్రచురించబడిన టెండరు పత్రాలలో అందుబాటులో ఉంటాయి.
2) ఆసక్తిగల టెండరుదారులు ఏదేని టెండరు కొరకు ఏవేని మార్పుచేర్పులు/ సవరణలను గమనించుటకు టెండరు ముగింపు తేదీకి ముందు వెబ్‌సైట్ "**www.ireps.gov.in**'." ను దర్శించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (టిఆర్ఎస్)/ ఇఎల్ఎస్/ విజయవాడ.

ఇ-టెండరు నం.: ఇఎల్ఎస్/బిజడ్ఎ-ఇటిఎన్-11-2025-26, తేది: 10.10.2025. PUB/1282/25
భారత రాష్ట్రపతి తరపున, క్రింది సంతకందారు దిగువ పని కొరకు **31.10.2025న 15:00గం.ల** వరకు ఇ-టెండరును ఆహ్వానిస్తున్నారు.
క్ర.సం.: 1, టెండరు నం.: బి/ఇ.221/టిఆర్ఎస్/ఆర్‌సి/551, ఇ-టెండరు నం. ఇఎల్ఎస్/బిజడ్ఎ-ఇటిఎన్-11-2025-26 తేది: 10.10.2025. **పని వివరాలు: పని పేరు:** 'ఇఎల్ఎస్/బిజడ్ఎ-కన్వెన్షనల్ లోకోస్ యొక్క ఎన్-32 ట్యాప్ చేంజర్స్ మరమ్మత్తులు. పరిమాణం: 6 లోకో సెట్స్, **పూర్తిచేయు వ్యవధి:** 24 నెలలు (2 సం॥లు), **టెండరు విలువ (రూ):** 49,74,678.53పై.లు, **ధరావత్తు (రూ):** 99,500/-, **టెండరు పత్రం ధర:** 0, **టెండరు ముగింపు తేది& సమయం:** 31.10.2025న 15.00గం.లు.
1) పని పూర్తి పేరు, పై పని యొక్క స్వభావతీరు, అర్హతా నియమావళి మొ॥వంటి టెండరు షరతులు/ ఇతర అంశాలు యొక్క వివరాలు "**www.ireps.gov.in**'." వద్ద వెబ్‌సైట్‌లో ప్రచురించబడిన టెండరు పత్రాలలో అందుబాటులో ఉంటాయి.
2) ఆసక్తిగల టెండరుదారులు ఏదేని టెండరు కొరకు ఏవేని మార్పుచేర్పులు/ సవరణలను గమనించుటకు టెండరు ముగింపు తేదీకి ముందు వెబ్‌సైట్ "**www.ireps.gov.in**'." ను దర్శించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (టిఆర్ఎస్)/ ఇఎల్ఎస్/ విజయవాడ.

ఇ-టెండరు ప్రకటన నం.: ఇ29 సిటిఆర్‌డిఎస్‌సి-08-2025-26, తేది: 10.10.2025. PUB/1283/25
భారత రాష్ట్రపతి తరపున, చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, నిర్మాణం, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు దిగువ పనుల కొరకు టెండరింగ్ లో **రెండు ప్యాకెట్ల విధానం** లో ఇ-టెండరును ఆహ్వానిస్తున్నారు.
క్ర.సం.: 1, నిట్ నం.: ఇ29సిటిఆర్‌డిఎస్‌సి-08-2025-26, తేది: 09.10.2025, **పని పేరు:** టెండరు నం. ఇ29సిటిఆర్‌డిఎస్‌సి-08-2025-26 తేది: 09.10.2025. "దక్షిణ మధ్య రైల్వే యొక్క కాజీపేట్- విజయవాడ సెక్షన్ మధ్య 3వ లైన్ యొక్క భాగంగా ఎలక్ట్రికల్ జెనరల్ పనులతోసహా ప్రతిపాదిత "కాజీపేట్ యార్డు రీమోడలింగ్" దృష్ట్యా ప్రస్తుతమున్న ఓహెచ్ఇను ఆధునీకరించుటతోసహా 65చ.మి.మీ.ల క్యాటెనరీ & 107/150చ.మి.మీ.ల హెచ్‌డిజి కాపర్ కాంటాక్ట్ వైర్ తో 25కెవి, 50హెడ్జ్ సింగిల్ ఫేజ్ ఎ.సి. ట్రాక్షన్ ఓవర్‌హెడ్ ఇక్విప్మెంట్ యొక్క డిజైన్, సరఫరా, ఎరెక్షన్, టెస్టింగ్& కమిషనింగ్". **అంచనా విలువ (రూ):** 21,20,36,470/- **ధరావత్తు/ బిడ్ సెక్యూరిటీ (రూ):** 12,10,200.00. **పత్రం ధర:** ఆన్‌లైన్‌లో టెండరు పత్రాలను ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. **పూర్తిచేయు వ్యవధి:** 09 నెలలు. **ముగింపు తేది:** 06.11.2025న 15.00గం.లు.
1) బిడ్ పత్రం మరియు ఇతర వివరాల కొరకు, దయచేసి వెబ్‌సైట్ **http://.ireps.gov.in.** కు లాగిన్ చేయండి.
2) బిడ్డరుదారు బిడ్ సెక్యూరిటీని **ireps.gov.in.** ద్వారా లేదా ఏదేని షెడ్యూలు బ్యాంకు బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి బ్యాంకు గ్యారంటీ బాండు ను సమకూర్చవలెను. బ్యాంకు గ్యారంటీ బాండు అనుబంధం-7 ప్రకారం ఉండవలెను మరియు దాని వాలిడిటీ వ్యవధి 90 రోజులు ఉండవలెను. నగదు చెల్లింపులు, డిమాండ్ డ్రాఫ్టు, బ్యాంకు చెక్కు, డిపాజిట్ రసీదులు, ఎఫ్‌డిఆర్ మొ॥నవి పరిగణలోకి తీసుకోబడవు.
3) టెండరుదారు వారి ఆఫర్‌ను ఆన్‌లైన్ వ్యవధిలో టెండరు దాఖలుచేయు కాలవ్యవధి ఏదైతే టెండరు ముగింపుకు వదిహేను రోజులు లో దాఖలుచేయవలెను.
4) టెండరుదారు టెండరు దాఖలుచేయు కాలవ్యవధి ప్రారంభ తేది వరకు ఏవేని సవరణ (ఆన్‌లైన్ ద్వారా మాత్రమే జారీ అవును) కొరకు వీక్షించవచ్చును.
చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ నిర్మాణము/ సికింద్రాబాద్.
A1614
తదుపరి టెండర్ నియమాలు/వివరాలు మరియు టెండర్ డాక్యుమెంట్ల డౌన్‌లోడ్ కోసం దయచేసి వెబ్‌సైట్ https:www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in ని సందర్శించండి.

గౌరవ డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-2, బెంగళూరు వద్ద వారి సమక్షంలో
బిఎస్ఎన్ఎల్ బిల్డింగ్, 4వ అంతస్తు, రాజ్‌భవన్ రోడ్, బెంగళూరు
O.A. No. 894/2023
వీరి మధ్య:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆర్ఎసిపిసి, శంకర్‌పురం, బెంగళూరు. ....అభ్యర్థి
మరియు
శ్రీ షేక్ సర్వర్ బాషా మరియు ఇతరులు ....ప్రతివాదులు
పత్రికా ప్రకటన రూపేనా ది డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ (ప్రొసీజర్) రూల్స్ 1993 యొక్క రూల్ 23(8) క్రింద ప్రతివాదులకు జారీచేయబడిన సమన్లు
టు: **1. శ్రీ షేక్ సర్వర్ బాషా** తండ్రి శ్రీ షేక్ జాని, వయసు: సుమారు 38 సం॥లు, నం.5-29-10/14, సాతనత్సంగ రోడ్, రేపల్లె, గుంటూరు-ఆం.ప్ర-522265.
2. మెసర్స్ జివిజి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, గతంలో మెసర్స్ సిఎంఆర్ఎస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, నం.589, 3వ అంతస్తు, 'సి' బ్లాక్, ఎఇసిఎస్ లేఅవుట్, బెంగళూరు-560 037, ప్రతినిధియైన దీని మేనేజింగ్ పార్ట్‌నర్, శ్రీ యు.ఎస్.ఎస్.వి ప్రసాద్ తండ్రి శ్రీ సత్యనారాయణ మరియు శ్రీ ఉమా మహేశ్వర రెడ్డి, తండ్రి కె. వీరారెడ్డి.
....ప్రతివాదరులు నం.1 మరియు 2.
ఏదైతే, ప్రస్తుత & తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర పరిహారాలతోపాటు మొత్తాలు రూ.39,68,442/- (రూపాయలు ముప్పై తొమ్మిది లక్షల అరవై ఎనిమిది వేల నాలుగు వందల నలభై రెండు మాత్రమే)లను రికవరీచేయుట కొరకు పై ప్రతివాదుల పై రికవరీ ఆఫ్ డెట్స్ డ్యూ టు బ్యాంక్స్ & ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ యాక్ట్ 1993 యొక్క సెక్షన్ 19 లో అభ్యర్థి ఒక దరఖాస్తును దాఖలుచేశారు.
పై పేర్కొన్న ప్రతివాది ఎందుకు వాది అభ్యర్థించిన పరిహారం వాదికి ఎందుకు చెల్లించకూడదో అనే అంశంలో సమ్మన్లు/ నోటీసు ప్రచురిత 30 రోజుల్లో లేదా **14.11.2025న** ఉ॥ **10.30గం.లకు** షోకాజ్‌కు వారి ప్రతివాదన మద్దతులో స్వయంగా ట్రిబ్యునల్ సమక్షంలో హాజరుకావలసిందిగా ఆదేశించబడినారు.
విఫలంచెందిన ఏదైతే, వారి గైర్హాజరులో దరఖాస్తును పరిశీలించి విచారణ జరిపి నిర్ణయం తీసుకోబడుతుంది.
ఈ తేది: 29.09.2025న ఈ ట్రిబ్యునల్ ముద్రవేసి నా స్వహస్తాలతో ఇవ్వబడినది.
ట్రిబ్యునల్ ఆదేశాల ప్రకారం
సం/- రిజిస్ట్రార్,
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్,
బెంగళూరు.

BEFORE THE HON'BLE ADDL SMALL CAUSES JUDGE AND ADDL.MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL AT BANGALORE (SCCH-17)
M.V.C. No. 3216/2025
PETITIONERS: Smt. S.Shajitha & others **-V/s-**
RESPONDENTS: M/S NAP Logistics & another
NOTICE TO RESPONDENT No.1
To, **M/S NAP logistics,** D.No.7-119, Opposite to APSRTC Bus stand, Kanchikacherla, Krishna dist, Andhra Pradesh-521180. Represented by N.Srinivasa Rao
WHEREAS, the petitioners have instituted the above petition against you and another claiming compensation of Rs. 60,00,000/- for the death of K.Asif Alli S/o. late K.Rasool, in a road traffic accident occurred on 27-4-2025 at about 7:45 PM, near Apollo medial college, Murakambattu, Chittoor dist, Andhra Pradesh with your Lorry bearing registration No. TS-07-UF-4777. Therefore, you are hereby summon to appear in this court in person or by a pleader on **21-11-2025** at 11:00 A.M. to answer the same, failing which the above petition will be disposed off exparte.
Given under my hand and seal of court on 06-10-2025.
By order of the court, Assistant Registrar, Court of Small Causes, Bangalore.
Sri. T.V.RAMESH, Advocate 'AMMA', 3rd Cross, Adarsha Nagar, Malur-563130. Kolar District.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
గుడివాడ బ్రాంచి (55340)
10-137, గ్రౌండ్ ఫ్లోర్, ఏలూరు రోడ్డు, గుడివాడ-521301.
ఈ-మెయిల్: ubin0555347@unionbankofindia.bank
ఈ వేలం అమ్మకం ప్రకటన
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8 సదుపాయము క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకపు ప్రకటన.
ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **గుడివాడ బ్రాంచి (55340)**, కు తనఖా/ఛార్జ్ చేయబడిన, దిగువ వివరించబడిన స్థిరాస్తులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్నారు. దిగువ స్థిరాస్తులను ఈ-వేలం అమ్మకం **"ఎక్కడ ఏది ఉన్నదో, అది ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి రావలసిన దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఖర్చులు/ ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే ఈ-వేలం అమ్మకం ద్వారా **ది.30-10-2025**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది: ఈ-వేలం ప్రారంభానికి ముందు వరకు.
ఈ వేలం తేది మరియు సమయం : 30-10-2025, మ॥ 12.00 గం. నుండి సా॥ 05.00 గం. వరకు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)
పేరు మరియు చిరునామా: ఋణగ్రహీతలు: శ్రీ గోపు శ్రీ వెంకట శేష రవీంద్ర బాబు, తండ్రి: నాగేంద్ర రావు గుప్తా, 15-46-సి, పార్క్ గేట్ ఎదురుగా, 15వ వార్డు, గుడివాడ మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521301. **2. శ్రీ గోపు శ్రీ వెంకట శేష రవీంద్ర బాబు,** తండ్రి: నాగేంద్ర రావు గుప్తా, చంటి అపార్ట్‌మెంట్ ఫేజ్-1, ఫ్లాట్ ఎస్-1, 2వ అంతస్తు, డి.నెం. 16/141-1, 16/142, గుడివాడ మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521301. **3. శ్రీమతి గోపు అరుణ కుమారి,** శ్రీ గోపు శ్రీ వెంకట శేష రవీంద్ర బాబు (మరణించిన) గారి చట్టపరమైన వారసురాలు, భర్త: గోపు శ్రీ వెంకట శేష రవీంద్ర బాబు, కేరాఫ్ శ్రీనివాస్ ప్రసాద్ బళ్ళ, డి.నెం 1-3-25-5/7ఏ, విద్యాధరపురం, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-520012. **4. శ్రీమతి గోపు అరుణ కుమారి,** కుమారి గోపు పవిత్ర గారి సహజ సంరక్షకురాలు, శ్రీ గోపు శ్రీ వెంకట శేష రవీంద్ర బాబు (మరణించిన) గారి చట్టపరమైన వారసురాలు, కేరాఫ్ శ్రీనివాస్ ప్రసాద్ బళ్ళ, డి.నెం. 1-3-25-5/7ఏ, విద్యాధరపురం, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 520012. **5. శ్రీమతి గోపు అరుణ కుమారి,** కుమారి గోపు వైష్ణవి గారి సహజ సంరక్షకురాలు, శ్రీ గోపు శ్రీ వెంకట శేష రవీంద్ర బాబు (మరణించిన) గారి చట్టపరమైన వారసురాలు, కేరాఫ్ శ్రీనివాస్ ప్రసాద్ బళ్ళ, డి.నెం. 1-3-25-5/7ఏ, విద్యాధరపురం, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 520012. **హామీదారు: శ్రీ సుర్రేవు కృష్ణ కిషోర్,** తండ్రి: సుర్రేవు అనంత సుబ్బ రంగయ్య, డి.నెం. 12/116-3, జోగన్నవీధి, వార్డు 12-14, గుడివాడ మండం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521301.
బకాయి మొత్తం: రూ. 10,72,778.39/- (అక్షరాలా పది లక్షల డెబ్బై రెండు వేల ఏడు వందల డెబ్బై ఎనిమిది రూపాయల ముప్పై తొమ్మిది పైసలు మాత్రమే) ఒప్పందం చేసుకున్న రేటు ప్రకారం డిమాండ్ నోటీసు **ది. 02-02-2023** నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు
గుడివాడ మున్సిపాలిటీ, సత్యనారాయణపురం, ఆర్.ఎస్. నెం. 134/2 లోని డి. నెం. 16/141-1, 16/142, అసెస్‌మెంట్ నెం. 1526720261 (పాతది), క్రొత్త అసెస్‌మెంట్ నెం. 10680161513 లో గల మొత్తం 783.1/2 చదరపు గజాల స్థలంలో 1/28 వ భాగం అనగా 28.33 చదరపు గజాలు స్థలం చంటి అపార్ట్‌మెంట్స్ ఫేజ్-1 లోని, మొదటి అంతస్తులోని ప్లింత్ ఏరియా: 754 చదరపు అడుగులు, పార్కింగ్ ఏరియా 161 చదరపు అడుగులు గల ఫ్లాట్ నెం. ఎస్ 1 ఆస్తికి హద్దులు: **తూర్పు:** ఖాళీ స్థలము, **దక్షిణం:** ఫ్లాట్ నెం. ఎస్2, **పడమర:** నాదెళ్ళ పద్మ గారి ఫ్లాట్ నెం. ఎస్ 3 & కామన్ కారిడార్, **ఉత్తరం:** ఖాళీ స్థలం.
రిజర్వు ధర (రూ.) : రూ. 9,54,000/-, ధరావత్తు ధర (రూ.) : రూ. 95,000/-, బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-
వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://baanknet.com** మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్: **https:// www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx** నందు చూడగలరు. అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం పైన పేర్కొన్న తేదీ నందు బ్రాంచి హెడ్ మొబైల్ నెం. 8897008810, మెయిల్ ఐడి: ubin0555347@unionbankofindia.bank లలో సంప్రదించవచ్చు.
తేది: 08-10-2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: గుడివాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
గుడివాడ బ్రాంచి (55340)
10-137, గ్రౌండ్ ఫ్లోర్, ఏలూరు రోడ్డు, గుడివాడ-521301.
ఈ-మెయిల్: ubin0555347@unionbankofindia.bank
ఈ వేలం అమ్మకం ప్రకటన
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8 సదుపాయము క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకపు ప్రకటన.
ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **గుడివాడ బ్రాంచి (55340)**, కు తనఖా/ఛార్జ్ చేయబడిన, దిగువ వివరించబడిన స్థిరాస్తులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్నారు. దిగువ స్థిరాస్తులను ఈ-వేలం అమ్మకం **"ఎక్కడ ఏది ఉన్నదో, అది ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి రావలసిన దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఖర్చులు/ ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే ఈ-వేలం అమ్మకం ద్వారా **ది.30-10-2025**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది: ఈ-వేలం ప్రారంభానికి ముందు వరకు.
ఈ వేలం తేది మరియు సమయం : 30-10-2025, మ॥ 12.00 గం. నుండి సా॥ 05.00 గం. వరకు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)
పేరు మరియు చిరునామా: ఋణగ్రహీతలు: 1. శ్రీ సుంకర శ్రీనివాసరావు, తండ్రి: సత్యనారాయణ, ఫ్లాట్ నెం. 414ఏ, వేద అపార్ట్‌మెంట్స్, వలివర్తిపాడు రోడ్డు, గుడివాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్. పిన్ కోడ్: 521301. **హామీదారు: 1. శ్రీ సుంకర సత్యనారాయణ,** తండ్రి: సూర్యనారాయణ, డి.నెం. 2/119, ఇలపర్రు గ్రామం, నందివాడ మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్ కోడ్: 521301.
బకాయి మొత్తం: రూ. 31,51,348.94/- (అక్షరాలా ముప్పై ఒక్క లక్షల యాభై ఒక్క వేల మూడు వందల నలభై ఎనిమిది రూపాయల తొంభై నాలుగు పైసలు మాత్రమే) ఒప్పందం చేసుకున్న రేటు ప్రకారం డిమాండ్ నోటీస్ **ది. 22-02-2023** నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు
ఏపి, కృష్ణాజిల్లా, గుడివాడ, నాగవరప్పాడు, ఆర్.ఎస్.నెం.73/1బి, సమీప డి.నెం.10-450-బిలో 353 చ.గ.ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలం శ్రీ సుంకర సత్యనారాయణ గారికి చెందిన ఆస్తికి హద్దులు: **తూర్పు:** ప్లాట్ నెం.2 యొక్క స్థలం, **దక్షిణం:** రవి కుమార్ గారి స్థలం, **పడమర:** గుడివాడ నుండి నూజివీడు రోడ్డు, **ఉత్తరం:** 9 అడుగుల వెడల్పు దారి.
రిజర్వు ధర (రూ.) : రూ. 29,53,000/-, ధరావత్తు ధర (రూ.) : రూ. 2,96,000/-, బిడ్ పెంపుదల మొత్తం : రూ. 50,000/-
వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://baanknet.com** మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్: **https:// www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx** నందు చూడగలరు. అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం పైన పేర్కొన్న తేదీ నందు బ్రాంచి హెడ్ మొబైల్ నెం. 8897008810, మెయిల్ ఐడి: ubin0555347@unionbankofindia.bank లలో సంప్రదించవచ్చు.
తేది: 08-10-2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: గుడివాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
కోడూరు బ్రాంచి (13951)
మెయిన్ రోడ్డు, కృష్ణాజిల్లా, ఏపి-521328.
E-mail: ubin0813958@unionbankofindia.bank
ఈ వేలం అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 నిబంధనతో పాటు చదవబడిన సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేలం అమ్మకపు నోటీసు.
ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **కోడూరు బ్రాంచి (13951)**, కు తనఖా/ఛార్జ్ చేయబడిన, దిగువ వివరించబడిన స్థిరాస్తులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్నారు. దిగువ స్థిరాస్తులను ఈ-వేలం అమ్మకం **"ఎక్కడ ఏది ఉన్నదో, అది ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి రావలసిన దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఖర్చులు/ ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే ఈ-వేలం అమ్మకం ద్వారా **ది.30-10-2025**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది: ఈ-వేలం ప్రారంభానికి ముందు వరకు.
ఈ వేలం తేది మరియు సమయం: 30-10-2025, మ॥ 12.00 గం. నుండి సా॥ 05.00 గం. వరకు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)
ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: 1. శ్రీ అద్దంకి శ్రీనివాస రావు, తండ్రి: నాంచారయ్య, 7-125, మెరకగౌడ పాలెం, కోడూరు, కృష్ణాజిల్లా, ఏపి-521328. **సహ-దరఖాస్తుదారు: 1. శ్రీమతి అద్దంకి లంకమ్మ,** భర్త: అద్దంకి శ్రీనివాసరావు, 7-125, మెరకగౌడ పాలెం, కోడూరు, కృష్ణాజిల్లా, ఏపి-521328. **హామీదారు: 1. శ్రీ వీరంకి నాగ రాజు,** తండ్రి: వి.రాంబాబు, కోడూరు, కృష్ణాజిల్లా, ఏపి-521328.
బకాయి మొత్తం: రూ. 7,91,806/- (అక్షరాలా ఏడు లక్షల తొంభై ఒక్క వేల ఎనిమిది వందల ఆరు రూపాయలు మాత్రమే) ఒప్పందం చేసుకున్న రేటు ప్రకారం డిమాండ్ నోటీసు **ది. 04-11-2022** నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు
విక్రయించాల్సిన స్థిరాస్తుల వివరణ: కృష్ణాజిల్లా రిజిస్ట్రీ, అవనిగడ్డ సబ్-రిజిస్ట్రీ పరిధిలోని కోడూరు (గ్రామం & మండలం) లోని 7వ వార్డులోని ఆర్.ఎస్.నెం.663-1, డోర్ నెం.7-125లో 484 చ.గ.ల ఇంటి స్థలం (ఎకరా 0.10 సెంట్లు) విస్తీర్ణంలో ఉన్న ఆర్.సి.సి గ్రౌండ్ ఫ్లోర్ నివాస భవనంకు చెందిన డోర్.నెం.7-125 యొక్క స్థిరాస్తి. **హద్దులు: తూర్పు:** యద్దనపూడి గోపాల కృష్ణ గారి తడి భూమి, **దక్షిణం:** అద్దంకి రాధా కృష్ణ గారి బి-షెడ్యూల్ స్థలం, **పడమర:** పంచాయతీ రోడ్డు, **ఉత్తరం:** అద్దంకి గాంధీ గారి డి-షెడ్యూల్ స్థలం.
రిజర్వు ధర (రూ.) : రూ. 10,00,000/-, ధరావత్తు ధర (రూ.) : రూ. 1,00,000/-, బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-
వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://baanknet.com** మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్: **https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx** నందు చూడగలరు. అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం పైన పేర్కొన్న తేదీ నందు బ్రాంచి హెడ్ కాంటాక్ట్ నెం. 9603467282, మెయిల్ ఐడి: ubin0813958@unionbankofindia.bank లలో సంప్రదించవచ్చు.
తేది: 08-10-2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: కోడూరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

DBS
వేలం నోటీసు
మా బ్యాంక్ యొక్క క్రింద పేర్కొన్న జ్యువెల్ లోన్ కస్టమర్లు మా పదే పదే గుర్తు చేసిన తర్వాత కూడా వారి రుణ ఖాతాలను పరిష్కరించడంలో విఫలమయ్యారని తెలియజేయబడింది. పూర్తి రుణ మొత్తాన్ని **23.10.2025న** లేదా అంతకు ముందు సెటిల్ చేయకపోతే, కస్టమర్ తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను **23.10.2025న ఉదయం 11.00** గంటలకు లేదా బ్యాంకుకు అనుకూలమైన ఏదైనా ఇతర తేదీన వేలం ద్వారా విక్రయిస్తారు, తదుపరి నోటీసు లేకుండా మరియు బ్యాంకు పూర్తి సంతృప్తి చెంది బ్యాంకు ప్రాంగణంలో లేదా ఇ-వేలం ప్లాట్‌ఫామ్‌లో బహిరంగ వేలం అమ్మకం ద్వారా అమ్ముతారు. https://egold.auctiontiger.net.

రిఫరెన్స్.నం.	కస్టమర్ పేరు	శాఖ పేరు	స్థూల బరువు	నికర బరువు
38930788	కొండపాతూరి సుజాత	కొత్తపేట (చీరాల)	21.60	19.90
12239774	శ్రీనివాస రెడ్డి పిట్టు	అంగలకుదురు	9.60	9.20
23133902	బుల్లా శ్రీను	దొండపాడు	21.70	19.40
69635726	అబ్బూరి దేవ కుమారి	సుల్తాన్నగరం, గొల్లపాలెం	6.80	5.60
69639220	సుంకర చరన్‌జీవమ్మ	సుల్తాన్నగరం, గొల్లపాలెం	15.90	12.00
69635452	వేముల రమ్య	సుల్తాన్నగరం, గొల్లపాలెం	22.80	21.90
14831431	ఫణిదరం గణేష్ బాబు	భవానీపురం, విజయవాడ	11.90	11.00
75436202	కొవ్వూరు పవన్ కళ్యాణ్ బాబు	తాడేపల్లి,	76.10	74.90
79536366	పత్తివాడ వెంకట సుజన	విజయవాడ	16.00	15.70
79536375	పత్తివాడ వెంకట సుజన	విజయవాడ	9.00	8.90
49333171	బత్తుల కోటేశ్వరి	నరసారావ్‌పేట	20.50	19.20
49333126	మట్టుకొయ్య మరియ బాబు	నరసారావ్‌పేట	30.00	28.50
49337736	సరోజిని కంచర్ల	నరసారావ్‌పేట	40.00	40.00
49337648	సరోజిని కంచర్ల	నరసారావ్‌పేట	62.30	61.40
76033606	చాగంటి చలమయ్య	తిమ్మపురం	29.20	28.50
80232735	చల్లా వెంకటేశ్వర్లు	వినుకొండ	64.30	54.70

తేది: 10.10.2025 **అధీకృత అధికారి**
ప్రదేశం: చెన్నై **డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్**
డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్, డిబిఎస్ బ్యాంక్ లిమిటెడ్ సింగపూర్ నుండి పూర్తి లైసెన్స్ క్రింద ఉన్న అనుబంధ సంస్థ.

ప్రజాశక్తి
www.prajasakti.com

సిఐఐ సమ్మిట్‌కు రండి

- ప్రధాని మోడీకి సిఎం చంద్రబాబు ఆహ్వానం

ప్రధానిని కలిసిన సిఎం చంద్రబాబునాయుడు, రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని, శ్రీకృష్ణ దేవరాయలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

విశాఖపట్నంలో జరిగే సిఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్‌కు రావాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆహ్వానించారు. సోమవారం నాడిక్కడ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో సిఎం చంద్రబాబు భేటీ అయ్యారు. ఇరువురి మధ్య దాదాపు 40 నిమిషాల పాటు జరిగిన భేటీలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులతో పాటు రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చ జరిగింది. అలాగే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రధానికి సిఎం వివరించారు. ఈ నెల 16న కర్నూలులో తలపెట్టిన సూపర్ జిఎస్‌టి-సూపర్ సేవింగ్స్ కార్యక్రమానికి మోడీని ఆహ్వానించారు. అలాగే నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న సిఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్‌కు రావాలని ఆహ్వానించారు. మోడీని కలుసుకోవడం గౌరవంగా ఉందని, ప్రభుత్వాధినేతగా ప్రజా సేవలో 25 ఏళ్లు గడిచిన సందర్భంగా ఆయనకు ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున అభినందనలు తెలియజేస్తున్నానని సిఎం చంద్రబాబు తెలిపారు. ఈ మేరకు మోడీతో భేటీ అనంతరం చంద్రబాబు ఎక్స్‌లో ట్వీట్ చేశారు. పరివర్తన కలిగించే, ప్రజలను కేంద్రీకరించిన తదుపరి తరం జిఎస్‌టి సంస్కరణల వెనుక ఆయన నాయకత్వాన్ని ప్రశంసిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చేపట్టిన చొరవ పట్ల ప్రజల ఉత్సాహాన్ని, ప్రశంసలతో కూడిన కార్యక్రమాన్ని కర్నూలులో నిర్వస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆయనను ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. అలాగే నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న సిఐఐ భాగస్వామ్య సదస్సు-2025కు అధ్యక్షత వహించాలని ప్రధాని మోడీని ఆహ్వానించినట్లు తెలిపారు.

సిఎం చంద్రబాబు వెంట కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు తదితరులు ఉన్నారు.

నేడు గూగుల్‌తో ఎంఒయు

నేడు గూగుల్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకోనుంది. ఈ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పాల్గొననున్నారు. కాగా, చారిత్రాత్మక గూగుల్ ఎఐ హబ్‌కు అవగాహన ఒప్పందం జరగనుంది. చంద్రబాబు బ్రాండింగ్, లోకేష్ కృషితో అతిపెద్ద పెట్టుబడి రాష్ట్రానికి రానుందని, గూగుల్ రాకతో విశాఖపట్నం ఎఐ సిటీగా రూపాంతరం చెందనుందని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. మంత్రి లోకేష్ అమెరికా పర్యటనలోనే సంస్థ ప్రతినిధులతో తొలి చర్చలు జరిగినట్లు తెలిపింది. ఈ ఒప్పందంతో రాష్ట్రానికి భారీ ఆదాయంతోపాటు యువతకు 1.88 లక్షల ఉద్యోగావకాశాలు వస్తాయని తెలిపింది.

పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం
విశాఖ సదస్సుపై సమీక్షలో సిఎం చంద్రబాబునాయుడు
నవంబరు 14, 15 తేదీల్లో నిర్వహణ

రాష్ట్రానికి పెద్దయెత్తున పెట్టుబడులను ఆకర్షించడమే ధ్యేయంగా, ఎపి బ్రాండ్ ఇమేజ్‌ను పెంచుకోవడంతోపాటు సరికొత్త ఆలోచనలకు సిఐఐ భాగస్వామ్య సదస్సు వేదిక కావాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. రాష్ట్రాన్ని భారత ఆర్థిక, సాంకేతిక ప్రగతిలో అగ్రగామిగా ప్రతిష్టించడమే లక్ష్యమని తెలిపారు. విశాఖపట్నంలో నవంబరు 14, 15 తేదీల్లో నిర్వహించనున్న సిఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ సన్నాహకాలపై సోమవారం నాడు సిఎం చంద్రబాబు వెలగపూడి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. వివిధ దేశాల వాణిజ్య మంత్రులు, లీడింగ్ గ్లోబల్ సిఇఒలను ఆహ్వానించాలని అధికారులను ఆదేశించారు. దేశ విదేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, పాలసీ థింకర్లు, అకడమిక్స్‌కు సదస్సులో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గ్లోబల్ టెక్ ట్రాన్స్‌ఫర్మేషన్, గ్లోబల్ ట్రస్ట్ పెంచుకోవడం, దానిలో దేశవాటా పెరగడం సదస్సు లక్ష్యంగా ఉండాలన్నారు. అతిథులకు అన్ని సదుపాయాలూ కల్పించాలన్నారు. విశాఖను సుందరంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. గ్రీన్ ఎనర్జీలో రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని, గూగుల్ వంటి సాంకేతిక దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి వస్తున్నాయని తెలిపారు.

త్వరలో కృత్రిమ మేధ, ఇన్నోవేషన్ హబ్‌గా మారుతుందని అన్నారు. సదస్సులో ఈ అంశాలన్నీ ప్రతిబింబించాలన్నారు. దీనికోసం వేగంగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. సిఐఐ భాగస్వామ్య సదస్సు విశాఖలో జరగడం ఇది నాలుగోసారని సిఎం తెలిపారు. ఈసారి సదస్సు టెక్నాలజీ, ట్రస్ట్, ట్రేడ్ నావిగేటింగ్ ది జియో ఎకనామిక్ ఆర్డర్ థీమ్‌తో మొత్తం 13 సెషన్లుగా జరగనుందని వివరించారు. 29 మంది వాణిజ్య మంత్రులు, 80 మంది దేశ విదేశీ సిఇఒలు, 40 దేశాల నుండి ప్రతినిధులు, 13 మంది కేంద్ర మంత్రులు వస్తారని అంచనా వేస్తున్నట్లు ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు. జి-20, మిడిల్ ఈస్ట్, యూరప్, ఆసియా, పశ్చిమాసియా ప్రాంతాల నుండి ప్రతినిధులు పాల్గొనే అవకాశం ఉందని వివరించారు. ఈ సమావేశంలో మంత్రులు లోకేష్, నారాయణ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, సిఐఐ డైరెక్టర్ జనరల్ చందర్‌జిత్ బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

100 శాతం వరకు విత్‌డ్రా
ఇపిఎఫ్ఓ నిబంధనల సరళీకరణ

న్యూఢిల్లీ : పిఎఫ్ నిధుల ఉపసంహరణ విషయంలో నిబంధనలను 'ఉద్యోగ భవిష్యనిధి సంస్థ' (ఇపిఎఫ్ఒ) పూర్తిగా సవరించింది. దీని ప్రకారం ఇప్పుడు చందాదారులైన ఉద్యోగులు తమ పిఎఫ్ నిధులను 100 శాతం వరకూ ఉపసంహరించుకునే వీలు కల్పించింది. ఉద్యోగి, యజమాని వాటా సహా పిఎఫ్ నిధిలో అర్హమైన బ్యాలెన్స్‌లో 100 శాతం వరకు విత్‌డ్రా చేసుకోవచ్చు. కేంద్ర కార్మికశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ అధ్యక్షత సోమవారం సమావేశమైన ఇపిఎఫ్ఒ 'సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్' (సిబిటి) ఈమేరకు నిర్ణయాలు తీసుకుంది. దీంతో ఏడు కోట్లకు పైగా చందాదారులకు ప్రయోజనం కలుగుతుందని చెప్పింది. ఇది సిబిటి 238వ సమావేశం. ఈ సమావేశంలో పిఎఫ్ పాక్షిక విత్‌డ్రాకు సంబంధించిన 13 సంక్లిష్టమైన నిబంధనలను సిబిటి ఒకే నిబంధనగా క్రమబద్ధీకరించింది. మూడు రకాలుగా.. 'ముఖ్యమైన అవసరాలు' (అనారోగ్యం, విద్య, వివాహం), 'గృహ అవసరాలు', 'ప్రత్యేక పరిస్థితులు'గా వర్గీకరించింది. విత్‌డ్రా లిమిట్స్ కూడా పెంచింది. చదువుల కోసం 10 సార్లు, వివాహం విషయంలో ఐదుసార్లు వరకు పాక్షిక విత్‌డ్రా చేసుకోవచ్చు. ప్రస్తుతం ఈ రెండింటికీ మూడు సార్లవరకే అనుమతి ఉంది. అన్ని పాక్షిక ఉపసంహరణలకు చందాదారుల కనీస సర్వీసును 12 నెలలకు తగ్గించింది. ఇప్పటి వరకూ 'ప్రత్యేక పరిస్థితులు' అవకాశం కింద పాక్షిక పిఎఫ్ ఉపసంహరణకు నిరుద్యోగం, ప్రకృతి విపత్తులు, సంస్థల మూసివేత వంటి కారణాలు చూపాల్సి ఉండేది. ఇప్పుడు ఎటువంటి కారణాలు చెప్పకుండానే దరఖాస్తు చేసుకోవచ్చు. వ్యాజ్యాలను తగ్గించడానికి, సభ్యుల సౌలభ్యాన్ని పెంచడానికి విశ్వాస్ పథకాన్ని ప్రారంభించడంతో సహా ప్రధాన సంస్కరణలను ఈ సమావేశంలో ఆమోదించారు.

విశ్వాస్ పథకం

ఇపిఎఫ్ఒ, యాజమాన్యాల మధ్య దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న వివాదాలను పరిష్కరించడం లక్ష్యంగా రూపొందించిన విశ్వాస్ పథకానికి సిబిటి ఆమోదం తెలిపింది. ఇది జరిమానా నష్టాలకు వన్ టైమ్ సెటిల్ మెంట్ విండోను అందిస్తుంది. స్వచ్ఛంద సమ్మతిని ప్రోత్సహిస్తుంది. ఇరువైపులా చట్టపరమైన భారాన్ని తగ్గిస్తుంది.

ఇపిఎఫ్ఒ 3.0 డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్

30 కోట్ల మందికి పైగా సభ్యులకు డిజిటల్ సాధికారత కల్పించడంపై సిబిటి దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా కాగిత రహిత ప్రక్రియలు, రియల్ టైమ్ ఫిర్యాదుల పరిష్కారం, ఎఐ - ఆధారిత సర్వీస్ డెలివరీ వంటివి అమలు చేయాలని నిర్ణయించింది.

ముల్ల పెరియార్ డ్యామ్‌పై సుప్రీం నోటీసులు

న్యూఢిల్లీ : సున్నపురాయి, సుర్కి (ఇటుకల పౌడర్)తో కట్టిన 130ఏళ్ల నాటి ముల్ల పెరియార్ డ్యామ్ నిర్మాణం, భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఆ డ్యామ్‌ను తిరిగి బలోపేతం చేయడానికి గానూ నిర్దిష్ట ఆదేశాలు అవసరమవుతాయని సుప్రీంకోర్టు సోమవారం పేర్కొంది. దాదాపు కోటి మంది ప్రజల జీవితాలకు ప్రమాదం వాటిల్లే అవకాశముందంటూ బ్రిటీష్ కాలం నాటి డ్యామ్‌ను తొలగించాలని కోరుతున్న పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన బెంచ్ విచారించింది. కేరళకు చెందిన సేవ్ కేరళ బ్రిగేడ్ అనే సంస్థ ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. దీనిపై స్పందించాలని కోరుతూ బెంచ్ కేంద్రానికి, కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు నోటీసులు జారీ చేసింది. ఇది అంతర్రాష్ట్ర వివాదమైనందున ఆ డ్యామ్‌కు గల నిర్మాణపరమైన లోపాలు ఏమిటో పిటిషనర్ స్పష్టంగా వివరించాలని బెంచ్ కోరింది.

రాజకీయ ప్రతీకార చర్యపై పోరాడతాం

- అవినీతి కేసుపై తేజస్వియాదవ్



రౌస్ అవెన్యూ కోర్టులో లాలూ, తేజస్వి

న్యూఢిల్లీ : బీహార్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో మరోసారి లాలూ ప్రసాద్ యాదవ్‌తోపాటు ఆయన కుటుంబ సభ్యులపై అవినీతి కేసు ముందుకొచ్చింది. లాలూ ప్రసాద్ యాదవ్ రైల్వే శాఖా మంత్రిగా ఉన్న సమయంలో రాంచీ, పూరీలోని రెండు ఐఆర్‌సిటిసి హోటళ్ల టెండర్లలో అవినీతి జరిగిందని పేర్కొంటూ లాలూ, ఆయన భార్య రబ్రీదేవి, కుమారుడు తేజస్వి యాదవ్‌తోపాటు పలువురిపై మోసం, నేరపూరిత కుట్ర నేరాలకు సంబంధించిన సెక్షన్ల కింద ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి (సిబి) అభియోగాలు మోపారు. ఈ కేసులో వారు ముగ్గురూ కోర్టు ముందు సోమవారం హాజరయ్యారు. ఈ కేసులో 14 మంది నిందితులపై అభియోగాలు మోపడానికి తగిన ఆధారాలున్నా యని కోర్టు పేర్కొంది. తాము నిర్దోషులమని, విచారణను ఎదుర్కొంటానని లాలూప్రసాద్‌తోపాటు రబ్రీదేవి, తేజస్వి స్పష్టం చేశారు.

మాపై అభియోగాలు.. రాజకీయ ప్రతీకారం : తేజస్వి యాదవ్

రాజకీయ కక్షసాధింపుల్లో భాగంగానే ఐఆర్‌సిటిసి హోటల్ అవినీతి కేసులో తమపై అభియోగాలు మోపినట్లు తేజస్వి యాదవ్ చెప్పారు. ఈ కేసుపై పోరాటం కొనసాగించనున్నట్లు ఆయన తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 'ఇది రాజకీయ ప్రతీకారం. బీహార్ ప్రజలకు, దేశ ప్రజలకు నిజమేంటో తెలుసు. త్వరలో బీహార్ ఎన్నికల నేపథ్యంలోనే ఇదంతా జరుగుతుంది. కోర్టు తీర్పును గౌరవిస్తాం. ఈ కేసుపై పోరాడతాం. బీహార్ ప్రజలు చాలా తెలివైనవారు. ఏం జరుగుతుందో బీహార్ ప్రజలకు తెలుసు. ఇదంతా రాజకీయ కక్షసాధింపుల్లో భాగమే. భారతీయ రైల్వేలకు రూ.90 వేల కోట్ల లాభాలను తెచ్చిన ఘనత లాలూకే దక్కుతుంది. ఆయన ప్రతి బడ్జెట్‌లోనూ ఛార్జీలను తగ్గించారు. ఈ చర్యలతోనే ఆయన చారిత్రాత్మక రైల్వేమంత్రిగా పేరు గాంచారు. హార్వార్డ్, ఐఐఎం విద్యార్థులు లాలూజీ నుంచి నేర్చుకోవడానికి వచ్చారు. ఆయనను మేనేజ్‌మెంట్ గురువుగా పిలుస్తారు. నేను బతికి ఉన్నంతవరకు బిజెపితో పోరాడుతూనే ఉంటాను' అని ఆయన అన్నారు.

కానరాని పరిశ్రమలు

(మొదటిపేజి తరువాయి)

యూనిట్లు ఏర్పాటయ్యాయి. వీటిలో 12 వేల మంది వరకూ పని చేస్తున్నారు. వీరిలో 90 శాతం మంది మహిళలే. మరో 408 ఎకరాల్లో అరబిందో ఫార్మ కంపెనీ ఉంది. ప్రస్తుతం ఇందులో ఒక యూనిట్ ప్రారంభమైంది. సుమారు రెండు వేల మంది ఉపాధి పొందుతున్నారు. ఇందులో సగానికిపైగా ఇతర ప్రాంతాలకు చెందిన వారే. మిగిలిన భూములన్నీ నిరుపయోగంగా ఉన్నాయి.

నెరవేరని టిడిపి కూటమి హామీలు

సెజ్ రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ఏ ఉద్దేశంతో అయితే రైతుల నుంచి భూములు తీసుకున్నారో ఆ ఉద్దేశం నెరవేరలేదని గతేడాది నవంబర్ నాలుగున పిఠాపురం పర్యటనలో పవన్ కల్యాణ్ అన్నారు. కాకినాడ సెజ్‌లో పరిశ్రమలు తెచ్చే దిశగా చర్యలు తీసుకోనున్నట్లు గతేడాది జులై 3న జరిగిన బహిరంగ సభలో హామీ ఇచ్చి గెలిచిన అనంతరం ఉప్పాడ బస్టాండ్ సెంటర్లో జరిగిన బహిరంగ సభలోనూ సెజ్ కోసం ఆయన ప్రస్తావించారు. కానీ, ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. టిడిపి జిల్లా మహానాడులో సీనియర్ నేత, జగ్గంపేట ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ కూడా సెజ్ కోసం ప్రస్తావించారు. కాకినాడలో సెజ్‌ను 20 ఏళ్ల క్రితం ఏర్పాటు చేశారని, నేటికీ పరిశ్రమలు రాకపోవడంతో యువత నిరాశలో ఉందని, ఈ సెజ్ ఏర్పాటుతో రైతులకు అన్యాయం జరుగుతుందని మాజీ ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు గతేడాది డిసెంబర్‌లో ముఖ్యమంత్రికి స్వయంగా లేఖ రాసినా ఎలాంటి ప్రయోజనమూ లేకపోయింది.

మూడుసార్లు చేతులు మారిన భూములు

కాకినాడ పరిసరాల్లో ఒఎన్‌జి ఆధ్వర్యంలో రిఫైనరీ ఏర్పాటుతోపాటు దానికి అనుబంధంగా పలు ఆయిల్ కంపెనీలు వస్తాయనే పేరుతో ఈ సెజ్‌కు భూసేకరణను అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. 2007 ఏప్రిల్ 23న సెజ్ కోసం కేంద్రం అనుమతిచ్చింది. ఇక్కడ రిఫైనరీ ఏర్పాటు లేమని ఒఎన్‌జిసి ప్రకటించింది. ఈ దృష్ట్యా ప్రభుత్వం ఆ నోటిఫికేషన్‌ను రద్దు చేయలేదు. పైగా, ఆ భూములను కెవి.రావు అనే వ్యక్తి పేరుతో కొనుగోలుకు నాటి సర్కారు అనుమతిచ్చింది. స్టాంప్ డ్యూటీ మినహాయింపు సహా పలు రాయితీలు ఆయనకు దక్కాయి. చివరకు ల్యాండ్ సీలింగ్ యాక్ట్ కూడా వర్తించకుండా కెవి.రావు పేరుతో దాదాపు ఐదు వేల ఎకరాలు కట్టబెట్టారు. వైఎస్‌ఆర్ మరణానంతరం రోశయ్య హయాంలో 2010లో కాకినాడ సెజ్‌లో 51 శాతం వాటాను జిఎంఆర్ టేకోవర్ చేసింది. జిఎంఆర్ గేట్ వే పోర్ట్ నిర్మాణం కోసమంటూ ప్రజాభిప్రాయ సేకరణ కూడా జరిగినా ఎలాంటి కార్యకలాపాలూ నిర్వహించలేదు. 2020 సెప్టెంబర్‌లో కాకినాడ సెజ్‌లో మెజార్టీ వాటాలను అరబిందో రియాల్టీ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు విక్రయించినట్లు జిఎంఆర్ ప్రకటించింది. తన దగ్గర ఉన్న 51 శాతం వాటాను రూ.2610 కోట్లకు అరబిందో సంస్థకు అమ్ముకుంది.

రాజధానిలో సిఆర్‌డిఎ కార్యాలయం ప్రారంభం

(మొదటిపేజి తరువాయి)

సమస్యలు పరిష్కరిస్తామని, వారికి ఏ ఇబ్బందులూ రాకుండా చేస్తామని తెలిపారు. వారి సమస్యలు పరిష్కరించే బాధ్యత కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి నారాయణ, స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్‌కు అప్పగిస్తున్నట్లు చెప్పారు. అప్పటికీ పరిష్కారం కాకపోతే తానే నేరుగా చూసుకుంటానని వివరించారు. దీన్ని సెల్ఫ్ ఫైనాన్స్ విధానంలో నిర్మిస్తున్నామని, ఒకసారి జరిగిన తప్పుకు ఎంత నష్టపోయామో అందరూ గమనించాలని అన్నారు. పవన్‌కల్యాణ్, బిజెపితో కలిసి ముందుకెళుతున్నామని, విశాఖ కూడా అద్భుతంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. దేశానికి వచ్చిన అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి విశాఖకు వస్తోందని అన్నారు. అనంతరం కార్యాలయం మొత్తం పర్యవేక్షించారు. సిబ్బందితో మాట్లాడారు.

కురుపాం ఘటనపై ఎన్‌హెచ్‌ఆర్‌సికి వైసిపి ఫిర్యాదు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాం గురుకుల పాఠశాలలో హెపటైటిస్-ఎ ఇన్ఫెక్షన్ కారణంగా ఇద్దరు విద్యార్థినులు మృతి చెందిన ఘటనపై ప్రతిపక్ష వైసిపి ఫిర్యాదు చేసింది. సోమవారం నాడిక్కడ జాతీయ మానవ హక్కుల సంఘం (ఎన్‌హెచ్‌ఆర్‌సి) ఛైర్మన్ జస్టిస్ వి రామసుబ్రహ్మణ్యంను కలిసిన వైసిపి బృందం వినతిపత్రం అందజేసింది. ఎన్‌హెచ్‌ఆర్‌సి నేతృత్వంలో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్)ను ఏర్పాటు చేసి దర్యాప్తు నిర్వహించాలని కోరింది. మృతిచెందిన విద్యార్థుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేసింది. ఎన్‌హెచ్‌ఆర్‌సి ఛైర్మన్‌ను కలిసిన వారిలో ఎంపిలు తనూజ రాణి, గురుమూర్తి, అరకు ఎమ్మెల్యే రేగ మత్స్యలింగం, మాజీ ఉప ముఖ్యమంత్రులు పాముల పుష్ప శ్రీవాణి, రాజన్నదొర, మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, మాజీ ఎంపి గొడ్డేటి మాధవి, విశాఖ జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ సుభద్ర, ఇచ్ఛాపురం మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ ఉలాల భారతీ దివ్య, పార్వతీపురం మన్యం జిల్లా వైసిపి అధ్యక్షులు పరీక్షిత్ రాజు తదితరులు ఉన్నారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ.. సిట్‌తో విచారించేందుకు ఎన్‌హెచ్‌ఆర్‌సి ఛైర్మన్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. గురుకుల పాఠశాలతోపాటు పక్కనే ఉన్న ఏకలవ్య పాఠశాలలో విద్యార్థులకు స్క్రీనింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు.

విద్యుత్ ప్రయివేటీకరణ అదానీకి లాభం... ప్రజలకు నష్టం

- రైతులు, వినియోగదారులకు సబ్సిడీ రద్దయ్యే అవకాశం : రాఘవులు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బి.వి.రాఘవులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

దేశంలో విద్యుత్‌రంగాన్ని ప్రయివేటుపరం చేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు విమర్శించారు. దానివల్ల అదానీకే లాభం కలుగుతుందన్నారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న విద్యుత్ సబ్సిడీలు రద్దయ్యే అవకాశముందని చెప్పారు. విద్యుత్ ప్రయివేటీకరణ దేశానికే ప్రమాదకరమని అన్నారు. విద్యుత్ సవరణలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమం చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్‌లోని సిపిఎం రాష్ట్ర కార్యాలయం ఎంబి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు టి.జ్యోతితో కలిసి రాఘవులు మాట్లాడారు. విద్యుత్ సవరణ చట్టం-2025 పేరుతో ఈనెల తొమ్మిదిన కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనలను విడుదల చేసిందన్నారు. 30 రోజులపాటు అభ్యంతరాలను తెలపాలంటూ గడువు విధించిందని చెప్పారు. 2021లో విద్యుత్ చట్టానికి సవరణలను ప్రతిపాదిస్తే తీవ్ర ప్రతిఘటనతో వెనక్కి తగ్గిందని అన్నారు. 2022లో మళ్లీ సవరణలు తెస్తే ప్రతిపక్షాలు వ్యతిరేకించాయని, దాన్ని జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)కి అప్పగించిందని వివరించారు. అది చట్టరూపం దాల్చలేదన్నారు. పాత అంశాలతోపాటు కొత్తవి జోడించి విద్యుత్ సవరణ చట్టం ప్రతిపాదనలను దుర్మార్గం, ప్రమాదకరంగా రూపొందించిందని విమర్శించారు. ఈ సవరణలు అమల్లోకి వస్తే విద్యుత్‌రంగమంతా ప్రయివేటీకరణ అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు, విద్యార్థులు, బలహీనవర్గాలకు వర్తించే విద్యుత్ సబ్సిలు రద్దవుతాయని చెప్పారు. కొత్త చట్టం వస్తే సుమోటోగా ఏప్రిల్ ఒకటి నుంచి విద్యుత్ చార్జీల పెంపు అమల్లోకి వచ్చేలా మార్పులు చేస్తున్నారని విమర్శించారు. కేంద్రం నిర్ణయాలను సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. భారత్‌పై అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ విధిస్తున్న టారిఫ్‌లతో తీవ్ర నష్టం కలుగుతుందని చెప్పారు. భారత్‌పై ట్రంప్ కక్ష పెంచుకున్నారని విమర్శించారు. ట్రంప్ పెత్తనాన్ని, దాష్టీకాన్ని ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. బీహార్‌లో మహాకూటమిలో చేరేందుకు నిరాకరిస్తున్నందుకే వంద సీట్లలో పోటీ చేయాలని ఎంఐఎం నిర్ణయం తీసుకున్నట్టు అసదుద్దీన్ ఒవైసి ప్రకటించారని, రాజకీయ బలం ఉంటే పోటీ చేయొచ్చని అన్నారు. చెప్పినట్టు వినలేదు కాబట్టి నచ్చినట్టు పోటీ చేస్తామంటే సరైంది కాదన్నారు.

న్యాయపోరాటంతోపాటు కేంద్రంతో పోరాడాలి: జాన్‌వెస్లీ

బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అడ్డుకుంటున్నదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ విమర్శించారు. బిసి రిజర్వేషన్లపై రాష్ట్రంలోని కేంద్ర మంత్రులకు చిత్తశుద్ధి ఉంటే కేంద్రంపై ఒత్తిడి తేవాలని లేదంటే ఆ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పోటీపై నగర పార్టీతో చర్చిస్తామన్నారు. పోటీ చేయకుంటే బీజేపీని ఓడించే పార్టీకి మద్దతిస్తామని చెప్పారు.

స్వేచ్ఛా వాయువులు !

- 20మందిని విడుదల చేసిన హమాస్
- విడుదలైన పాలస్తీనా ఖైదీలు
- ఖైదీల బంధువులపై ఇజ్రాయిల్ దాష్టీకం

ఇజ్రాయిల్ విడుదల చేసిన పాలస్తీనా బందీలకు ఖాన్ యూనిస్ నగరంలో స్వాగతం పలుకుతున్న దృశ్యం

గాజా/జెరుసలేం : గత రెండేళ్లుగా హింస, దాడులు, మరణాలు తప్ప మరొకటి చూడని గాజా వాసులకు సోమవారం కొంత ఊరట కలిగింది. శాంతి ఒప్పందంలో భాగంగా అటు హమాస్, ఇటు ఇజ్రాయిల్ తమ వద్ద గల బందీలు, నిర్బంధితులను విడుదల చేశాయి. దీంతో అటు జెరూసలేంలో, ఇటు గాజాలో బంధువులు, కుటుంబ సభ్యుల ఆనందాలకు హద్దు లేకుండా పోయింది. ఇక గాజా యుద్ధం ముగిసినట్లేనని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. విమానంలో ఈజిప్టు రాజధాని కైరోలో గాజాపై సదస్సుకు వెళ్తుండగా, ఇరు దేశాల మధ్య ఘర్షణ ముగిసిందని మీకు నమ్మకం ఉందా అని ఒక విలేకరి ప్రశ్నించగా 'యుద్ధం ముగిసింది. ఓకేనా. అది మీకు అర్థమైందా' అంటూ ఎదురు ప్రశ్న వేశారు.

హమాస్ బందీలు ఆరోగ్యంగా... చిక్కి శల్యమైన ఇజ్రాయిల్ ఖైదీలు

హమాస్ వద్ద వున్న బందీలందరూ ఆరోగ్యంగానే వుండగా, మరోవైపు పాలస్తీనా ఖైదీలు మాత్రం ఏళ్ల తరబడి హింస, వేధింపులతో చిక్కి శల్యమై కనిపించారు. తన వద్ద బందీలుగా ఉన్న ఇజ్రాయిల్ పౌరులందరినీ హమాస్ సోమవారం రెడ్‌క్రాస్‌కు అప్పగించింది. ఆరోగ్యంగానే ఉన్న వారంతా ఇజ్రాయిల్ చేరుకున్నారు. హమాస్ వద్ద ఇక బందీలెవ్వరూ లేరని ఇజ్రాయిల్ రక్షణ దళం (ఐడిఎఫ్) ధ్రువీకరించింది. హమాస్ తొలి విడతగా ఏడుగురిని, రెండో విడతగా 13 మందిని మొత్తంగా 20మంది బందీలను సోమవారం విడిచిపెట్టింది. హమాస్ వద్ద 48 మంది ఇజ్రాయిల్ పౌరులు బందీలుగా ఉండగా, 28 మంది ఇప్పటికే మరణించారు. సోమవారం నాలుగు మృత దేహాలను అప్పగిస్తామని హమాస్ మిలటరీ విభాగం ప్రకటించింది. ఇజ్రాయిల్ తమ జైళ్ళలో మగ్గుతున్న దాదాపు రెండు వేల మంది పాలస్తీనా ఖైదీలను దశల వారీగా విడుదల చేయాల్సి వుంది. ప్రస్తుతం ఆ ప్రక్రియ కొనసాగుతోంది. బస్సుల్లో రమల్లా చేరుకున్న బందీలకు కుటుంబ సభ్యులు భావోద్వేగంతో స్వాగతం పలికారు,

ఖైదీల బంధువులపై ఇజ్రాయిల్ సైన్యం దాష్టీకం

జైల్లో వున్న తమ వారి విడుదల కోసం ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లోని ఓఫర్ జైలు సమీపంలో ఎదురు చూస్తున్న పాలస్తీనా బంధువులు, పాత్రికేయులపై ఇజ్రాయిల్ దళాలు విరుచుకు పడ్డాయి. బాష్పవాయు గోళాలు, రబ్బర్ బుల్లెట్లు, పొగ బాంబులు ప్రయోగించి వారిని చెదరగొట్టాయని మీడియా తెలిపింది.

వందమందికిపైగా ఖైదీలకు ప్రవాస శిక్ష

వంద మందికి పైగా పాలస్తీనా రాజకీయ ఖైదీలకు ప్రవాస శిక్ష విధించాలని ఇజ్రాయిల్ నిర్ణయించింది. అంటే ఇజ్రాయిల్ అనుమతిస్తే తప్ప వారు పాలస్తీనా చేరుకొని తమ బంధువులను కలుసుకునే అవకాశం ఉండదు. యుద్ధం సమయంలో దాదాపు 1700మంది పాలస్తీనియన్లను ఎలాంటి అభియోగాలు లేకుండా నిర్బంధించారు. మరో 250మంది ఇజ్రాయిల్ జైళ్లలో మగ్గుతున్నారు. ఇప్పుడు వారందరూ విడుదల కావాల్సి వుంది.

ఆనందంతో మాటలు రావడం లేదు

దక్షిణ గాజాలోని ఖాన్ యూనిస్ నగరంలో నాసర్ ఆస్పత్రికి సమీపంలో పాలస్తీనా ఖైదీలు డజన్ల సంఖ్యలో నడుచుకుంటూ వెళుతున్న దృశ్యాలు కనిపించాయి. వారిచుట్టూ వందల సంఖ్యలో వారి కుటుంబ సభ్యులు మూగిపోయి తమ హర్షాతిరేకాలు వ్యక్తం చేయడం కనిపిస్తోంది.

చెరలో వేధింపులు, హింస... ఆహారం లేదు, బట్టల్లేవు

'ఆహారం రోజూ పెట్టలేదు. బట్టల్లేవు. రాత్రిపగలు తేడా లేకుండా బట్టల్లేకుండా వున్న మమ్మల్ని కొట్టేవారు.. వేధింపులకు గురి చేసేవారు...' అని ఇజ్రాయిల్ కస్టడీ నుంచి విడుదలైన షాది అబూ సయీద్ కన్నీరు పెట్టుకుంటూ చెప్పాడు. పలువురు ఖైదీలు ఇదే విధమైన అభిప్రాయం చెప్పారు.

బందీల కుటుంబ సభ్యులతో ట్రంప్, నెతన్యాహూ భేటీ

ఈజిప్ట్‌లో గాజాపై జరగనున్న శాంతి సదస్సుకు వెళుతూ మధ్యలో ఇజ్రాయిల్‌లో సుమారు నాలుగు గంటల పాటు గడిపిన ట్రంప్ ఆ దేశ ప్రధాని నెతన్యాహూతో కలిసి పార్లమెంటు భవనంలోనే విడుదలైన బందీల కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. బందీల విడుదల అనంతరం ట్రంప్‌కు నెతన్యాహు బంగారు పావురాన్ని బహుకరించారు. పార్లమెంటులోని నెతన్యాహు కార్యాలయంలో ఇరువురు నేతలు కొద్ది సేపు భేటీ అయ్యారు. శాంతి స్థాపనకు కట్టుబడి ఉన్నానని ఈ సందర్భంగా నెతన్యాహు తెలిపారు. ట్రంప్ చేసిన కృషికి గుర్తుగా ఆయనకు ఇజ్రాయిల్, ఈజిప్ట్ ప్రభుత్వాలు అత్యున్నత పౌర పురస్కారాలను అందజేశాయి.

ఇరాన్‌కు స్నేహహస్తం, ఒబామా, బైడెన్‌పై చిందులు

ట్రంప్ పార్లమెంట్‌లో శాంతి ప్రవచనాలు వల్లిస్తూనే అమెరికా ఆయుధ సహకారంతో ఇజ్రాయిల్ చాలా సాధించుకుందని, మీరు యుద్ధ భూమిలో ఉగ్రవాదులపై గెలిచారు, మారుతున్న క్షణాన్ని గుర్తుంచుకోండి' అని అన్నారు. ఇజ్రాయిల్ దాడులతో ధ్వంసమైన గాజాకు సహాయమందిస్తామని, పాలస్తీనియన్లు హింసా మార్గం వీడాలని, శాంతి కోసం కృషి చేయాలని యుద్ధ నేరస్తుడు నెతన్యాహూను పక్కన పెట్టుకుని ట్రంప్ చెప్పటం గమనార్హం. ఇరాన్‌తో స్నేహ సహకారాలకు తాము ఎప్పుడూ సిద్ధమేనని చెప్పారు. ఇజ్రాయిల్ పార్లమెంటులో ట్రంప్‌కు స్టాండింగ్ ఒవేషన్ లభించింది. అణ్వస్త్రాలు కలిగిన ఇరాన్‌తో గాజా శాంతి ఒప్పందం తరహాలో ఒప్పందానికి రాలేమని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఇరాన్‌తో అణు ఒప్పందం కుదుర్చుకుంటేనే మంచిదని అన్నారు. గాజా శాంతి ప్రణాళిక గురించి మాట్లాడుతూ ఈ పని చాలా కాలం క్రితమే జరిగి ఉండాల్సిందని, ఒబామా, ఆ తర్వాత బైడెన్ కారణంగా ఆ పని జరగలేదని విమర్శించారు. ఇరాన్‌తో ఒమాబా కుదుర్చుకున్న అణు ఒప్పందం మధ్యప్రాచ్యాన్ని అతలాకుతలం చేసిందన్నారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేశామని, బందీలందరినీ ఇంటికి చేర్చామని ఆయన తెలిపారు.

స్నేహితుడిని పొగడ్తలతో ముంచెత్తిన నెతన్యాహూ

ఈ సందర్భంగా నెతన్యాహు ట్రంప్‌ను పొగడ్తలతో ముంచెత్తారు. ఇజ్రాయిలీల కుటుంబాల కోసం సమగ్ర బందీల విడుదల ఒప్పందాన్ని కుదిర్చిన ట్రంప్‌కు కృతజ్ఞతలు తెలిపారు. చర్చల ప్రక్రియలో ప్రతి సందర్భంలోనూ అమెరికా అధ్యక్షుని పాత్ర ఉన్నదని ప్రశంసించారు. ట్రంప్‌కు అనతికాలంలోనే నోబెల్ శాంతి బహుమతి లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఊరట కలిగింది : యుఎన్ చీఫ్

హమాస్ వద్ద బందీలుగా ఉన్న వారందరూ విడుదలై స్వేచ్ఛా వాయువులు పీల్చడం తనకు ఊరట కలిగించిందని ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ చెప్పారు. హమాస్ బందీల మృతదేహాలను కూడా అప్పగించాలని ఆయన సూచించారు. ఇచ్చిన హామీలను గౌరవించాలని అన్ని పక్షాలకూ విజ్ఞప్తి చేశారు. యుద్ధాన్ని ముగించేందుకు, ప్రజల కష్టాలు తొలగించేందుకు జరిగే అన్ని ప్రయత్నాలకూ ఐరాస మద్దతు ఇస్తుందని తెలిపారు.

పాలస్తీనాను గుర్తించాల్సిందే

ట్రంప్ ప్రసంగాన్ని అడ్డుకున్న వామపక్ష ఎంపీలు..

ఇజ్రాయిల్ పార్లమెంటులో సోమవారం ట్రంప్ ప్రసంగిస్తుండగా వామపక్ష సభ్యులు అడ్డుకుని నిరసన తెలిపారు. వామపక్ష హడాష్ పార్టీ ఎంపీలు ఓఫర్ కాసిఫ్, ఐమన్ ఒడే 'మారణహోమం చేశారు' అంటూ నినాదాలు చేశారు. పాలస్తీనాను గుర్తించాలంటూ పోస్టర్స్‌ను ప్రదర్శించారు. ఖంగుతిన్న ట్రంప్ కొద్ది నిమిషాలు తన ప్రసంగాన్ని నిలిపేశారు. పార్లమెంట్ భద్రతా సిబ్బంది బలవంతంగా వారిని బయటికి తీసుకుపోయారు. అనంతరం స్పీకర్ అమీర్ ఒహానా ట్రంప్‌కు క్షమాపణలు చెప్పి ప్రసంగాన్ని కొనసాగించాలని కోరారు. ఆ తరువాత ట్రంప్ మాట్లాడుతూ మీరు 'చాలా సమర్థవంతంగా పని చేశారు' అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. నిరసన తెలిపిన ఎంపి ఓఫర్ కాసిఫ్ ఈ ఘటనపై సోషల్ మీడియాలో స్పందిస్తూ నేను నా స్నేహితుడు సభను కలవరపరచాలని కాదు, న్యాయం కోసం నినదించాం. ఆక్రమణ, వివక్షత అంతమై ఇజ్రాయిల్‌తోపాటు పాలస్తీనా స్వతంత్ర దేశంగా ఏర్పడినప్పుడే నిజమైన శాంతి, అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజాస్వామిక వాదులు రక్తసిక్త నెతన్యాహు ప్రభుత్వాన్ని వ్యతిరేకించాలని కోరారు.

కాల్పుల విరమణను స్వాగతించిన పాలస్తీనా కమ్యూనిస్టు పార్టీ..

గాజాలో కాల్పుల విరమణను పాలస్తీనా కమ్యూనిస్టు పార్టీ స్వాగతిస్తూ అదివారం ప్రకటన విడుదల చేసింది. రక్తపాతాన్ని ఆపడానికి, పౌరజీవితాలను రక్షించడానికి ఇది దోహదపడాలని ఆకాంక్షించింది. శాశ్వత శాంతికి ట్రంప్ 20 సూత్రాల ఒప్పందం పని చేయదని విమర్శించింది. పాలస్తీనా ప్రజలకు దురాక్రమణ, అణిచివేత, సామ్రాజ్యవాద ఆధిపత్యం నుండి విముక్తి కలిగినప్పుడే నిజమైన ఉపసమనం అని పేర్కొంది. శాశ్వత పరిష్కారానికి ఇజ్రాయిల్ దళాలు తక్షణమే ఉపసంహరించుకోవాలని, 1967నాటి సరిహద్దులతో జెరుసలెం రాజధానిగా పాలస్తీనా దేశంను గుర్తించాలని, అంతర్జాతీయ సమాజం అండగా నిలవాలని, సహాయం అందించాలని పాలస్తీనా కమ్యూనిస్టు పార్టీ ప్రకటనలో కోరింది.

జీవన సౌరభం

ఇతరుల కంటే మెరుగ్గా ఉండడం కాదు; నీకంటే నువ్వు మెరుగ్గా తయారవ్వాలని కోరుకోవాలి.

మీ కోసం

అరటి పండ్లు త్వరగా పాడవకుండా ఉండాలంటే, వాటిని ఉప్పు కలిపిన నీటిలో వేసి ఉంచాలి.

JEEVANA జీవన the family

విహారయాత్ర

హాయ్ ఫ్రెండ్స్!

నా పేరు గగన్ నాగ్. మాది తిరువూరు. నేను 9వ తరగతి చదువుతున్నాను. దసరా సెలవులు ముగిసాయి. సెలవుల్లో నేను ఏం చేశానో మీతో పంచుకోవాలనుకుంటున్నా. సెలవులు వచ్చినప్పుడల్లా, నేను, మా కుటుంబంతో కలిసి ఏదో ఒక చారిత్రక స్థలం చూడడానికి వెళతాను. ఈ సారి తెలంగాణ రాష్ట్రంలోని ఏటూరు నాగారం అడవిని సందర్శించాం. ఇందులో భాగంగా మేడారంలోని సమ్మక్క, సారలమ్మ గద్దెలను కూడా చూశాం.

మా తొమ్మిదవ తరగతి హిందీ పాఠ్య పుస్తకంలో వీరి గురించి ఒక పాఠం వుంది. కాకతీయ రాజులను ఎదిరించి వీర వనితలుగా పేరు పొంది, వన దేవతలుగా పూజలు అందుకుంటున్నారని, రెండేళ్లకి ఒకసారి ఇక్కడ పెద్ద జాతర జరుగుతుందని మా నాన్న చెప్పారు. ఆ స్థలం చూసి వచ్చాక, మా హిందీ మాస్టారు పాఠం చెప్పారు. ఆ పాఠం నాకు బాగా అర్థం అయింది. మీరు కూడా ఏదైనా ప్రాంతాన్ని చూసి వచ్చినట్లయితే, మీ అనుభవాలను కూడా చెప్పండి.

– ఎం.గగన్ నాగ్,
9వతరగతి,
తిరువూరు.

మా ఊరు

మా మంచి ఊరు
ఏరున్న ఊరు
మాంచి జోరున్న ఊరు
మంచి సంగతులెన్నో చెప్పు
మా మంచి ఊరు
గువ్వ ఉన్న ఊరు
పువ్వు ఉన్న ఊరు
తాత బోసినోటి నవ్వున్న ఊరు
పక్షి ఉన్న ఊరు, చెట్టున్న ఊరు
పక్షిలా స్వేచ్ఛగా తిరిగే ఊరు
బాట ఉన్న ఊరు
కాలిబాట ఉన్న ఊరు
పెద్దలున్న ఊరు
సుద్దులున్న ఊరు
జనమున్న ఊరు
భోజనమున్న ఊరు
జ్ఞానమున్న ఊరు
అజ్ఞానమున్న ఊరు
కంకులున్న ఊరు
ఎంకులున్న ఊరు
శంకలున్న ఊరు
వంకలున్న ఊరు
మా అమ్మ తీరు
మా మంచి ఊరు
పసిపాపలున్న ఊరు
పండుటాకులున్న ఊరు
పొగరున్న ఊరు
వగరున్న ఊరు
గాలి ఉన్న ఊరు
నీరున్న ఊరు
నిప్పున్న ఊరు
నింగి ఉన్న ఊరు
నింగిన జాబిలున్న ఊరు
నేల ఉన్న ఊరు
నేల తీరున్న ఊరు
మట్టి ఉన్న ఊరు
మట్టి వాసనున్న ఊరు
చెమటున్న ఊరు
చెరువున్న ఊరు
కర్మాగారమున్న ఊరు
మనసున్న ఊరు
మంచి మనసున్న ఊరు
చుట్టాలున్న ఊరు
చట్టాలున్న ఊరు
అమ్మ ఉన్న ఊరు
అమ్మమ్మలున్న ఊరు
గుడి ఉన్న ఊరు
బడి గోపురమున్న ఊరు
భయమున్న ఊరు
అభయమున్న ఊరు
ఆట ఉన్న ఊరు
పాట ఉన్న ఊరు
ఆట పాటల
మేలికళయకున్న ఊరు
చిందేయు ఊరు
పొందైన ఊరు
పసందైన ఊరు

– రాళ్లబండి సంగం నాయుడు,
94909 35258.

నేను గీసిన బొమ్మ

కె.నితిన్,
ఆరవ తరగతి,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సిద్ధిపేట.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఆత్మవిశ్వాసమే ఆయుధం...

జీవితంలో గెలుపు, ఓటమి సహజం. ఓటమిని ఎదుర్కోవాల్సివచ్చినప్పుడు . నిరాశ చెందకుండా... దాని నుండి పాఠాలను నేర్చుకుని మరోసారి ప్రయత్నం చేస్తే విజయం పొందొచ్చు. నిరంతరం శ్రమించే మనిషిని ఎవరూ ఎప్పుడూ ఓడించలేరని అర్థం చేసుకోవాలి. గెలవొచ్చు.. గర్వపడకూడదు. భయపడొచ్చు... పారిపోకూడదు. ఓడిపోవచ్చు.. కృంగిపోకూడదు. అర్థం కాకపోవొచ్చు.... విసిగిపోకూడదు. జీవితం అన్నాక అన్నీ ఉంటాయ్. వాటిని తట్టుకుని నిలబడాలి. భయపడి కూలిపోకూడదు. సాధించాలనన ఆలోచన మనసులో ఉన్నంతకాలం ఎన్ని అడ్డంకులు వచ్చినా విజయాన్ని ఆపలేవు. నిజాయితీ, ధైర్యం, తెలివితేటలతోపాటుగా ఓర్పు, సహనంతో విజయతీరాలకు చేరొచ్చు.

'కార్యాచరణ మంచిదే..కానీ దానికి మూలం ఆలోచన. కాబట్టి బుద్ధిని ఉన్నత విషయాల్లో, అద్వితీయమైన ఆదర్శాలతో నింపుకోండి. లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని నిరంతరం ప్రణాళికాబద్ధంగా కృషి చేసినప్పుడే అద్భుతాలను సాధించలరు' అని స్వామివివేకానంద సందేశం ఇచ్చారు. ఈ సందేశాన్ని నేటి విద్యార్థులు, యువత అందుకోవాల్సిందే. నేడున్న సమాజంలో చదువు, ఉద్యోగం, వృత్తి, ఉద్యోగాలు ఇలా అన్నింటిలోనూ పోటీతత్వం పెరిగిపోయింది. సమాజపరంగా, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా మనమంతా ఉన్నతీకరణ కావాల్సిందే. లేనిపక్షంలో వెనుకబడిపోతాం. లేకపోతే టెక్నాలజీ పరంగా వచ్చే మార్పులను అందుకోలేక జీవనయానం, జీవితంలో నిరుత్సాహంగా మిగిలిపోవాల్సి వస్తుంది. చదువైనా, ఉద్యోగమైనా, వృత్తి, వ్యాపార రంగాల్లో ఏదైనా సరే ఆత్మవిశ్వాసం, లక్ష్య సాధనవైపు గురితో ముందుకు సాగితే విజయాలు వరిస్తాయి. ఏదో గుడ్డెద్దు చేలో పడ్డట్టుగా ఏదో మొక్కుబడిగా ఏ పని, ఏ కార్యం చేసినా అది సరైన ఫలితాలను ఇవ్వదు. విజయం సంగతి అటుంచితే పరాభవాలను సైతం చవిచూడాల్సివస్తుంది.

అందుకే మనం చేయబోయే పనులు, చదవబోయే విద్య, చేయబోయే వృత్తి, వ్యాపారాలు ఇలా ఏ పనిలోనైనా, ఏ విషయంపైనైనా అధ్యయనం, అనుభవం, పరిశీలనా ధోరణి వంటివి పెంపొందించుకోవాలి. మంచి చెడులను బేరీజు వేసుకోవాలి. సాధ్యాసాధ్యాలను సైతం అంచనా వేయగలగాలి. వచ్చే అనుభవాలు, పరాభవాలు, కష్ట, నష్టాల గురించి కొంతమేరకైనా తెలుసుకో గలిగే రాణించగలమో, ఆగిపోగలమో, ముందుకెళ్ల గలమో లేదో అనే అంచనాకు రావొచ్చు. తద్వారా ముందస్తు ప్రణాళికతో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే కొంత సమస్యలు ఎదురైనా వాటిని సావధానంగా పరిష్కరించుకుని ముందుకు సాగొచ్చు. అలాకాకుండా నేను ఈ పనిచేయ గలనా? లేదా? అంటూ ముడుచుకుని కూర్చుంటే ముందడుగు వేయలేము. కష్టమో, నష్టమో ముందుకెళ్దామని దూకితే అనుభవం ద్వారా పాఠాలు, ఎదురయ్యే సమస్యలకు పరిష్కారాలు వంటివి దొరుకుతుంటాయి. చిన్న విషయాలకే, కష్టాలకే భయపడి ఆత్మహత్యలు చేసుకుంటున్న యువతీ యువకులను చూస్తున్నాం. అందుకే ఆత్మవిశ్వాసంతో చేసే ఏ పనిలోనైనా విజయం సాధించొచ్చు.

ఎలా పెంపొందించుకోవచ్చంటే...

ఆత్మవిశ్వాసంతో ఉంటే దేన్నయినా సాధించగలమన్న నమ్మకం వస్తుంది. వ్యక్తిగత విషయాల్లోనైనా...వృత్తిలోనైనా తీసుకునే నిర్ణయాలు, చేసే పనుల్లో మంచి ఫలితాలు వస్తాయి. ఇతరులతో మంచి సత్సంబంధాలు కొనసాగించొచ్చు. కొత్త విషయాలను నేర్చుకోవడానికి, సవాళ్లను ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉంటారు. కొంతమందిలో ఇదే లోపించి ఏ పనిని సరిగా చేయలేకపోతుంటారు. మరి అలాంటి వారిలో ఆత్మవిశ్వాసం పెరగాలంటే కొన్ని సులువైన మార్గాలున్నాయి. వాటిని పాటిస్తే పురోగతిలో ముందుకు వెళ్లొచ్చు.

అనవసర పోటీవద్దు : సమయాన్ని వృథా చేయొద్దు. భవిష్యత్తును నిర్ణయించేది ఇదే. చేసే పనిలో మంచి, నిబద్ధత ఉండాలి. అవసరాల కోసం అద్భుతంగా నటించే మనుషుల మధ్య జీవిస్తున్నాం. అనుక్షణం జాగురూకత అవసరం. జీవితం పోటీ కాదు. ఎవరి జీవితాలు వారివి. ఒకరి స్థితిగతులు ఎలా ఉంటాయనేది వారి చేతుల్లోనే ఉంటుంది. ఇతరులతో పోల్చి చూసుకోవడం మానేయాలి. ఇతరులతో పోల్చుకోవడం వల్ల అసూయ ఏర్పడుతుంది. తమకు తాము తక్కువ చేసుకుంటే ఆత్మవిశ్వాసం సన్నగిల్లుతుంది.

సానుకూల దృక్పథం : మన మంచి కోరే వారితో సన్నిహితంగా మెలగడం అలవాటు చేసుకోవాలి. వారి ప్రభావం మనపై కొంతైనా పడుతుంది. కాబట్టి వారి మాటలు, చర్యలు మనలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయి. ఎవరైనా చెడువైపు లాగాలని ప్రయత్నిస్తే వారితో స్నేహానికి గుడ్‌బై చెప్పేయండి. మనం ఎలాంటి వారితో స్నేహం చేస్తున్నామో గుర్తిస్తే మనమేంటో అర్థమవుతుంది. మంచి వ్యక్తులు.సానుకూల దక్పథంతో ఉండేవారు. నువ్వేమీ చేయలేవనే వ్యక్తులకు దూరంగా ఉండటమే మేలు.

ఆరోగ్యం జాగ్రత్త : మన ఆరోగ్యమే మన పురోగతికి కూడా దోహదపడుతుంది. ఆరోగ్యం బాగుంటే, కొండంత బలమే కాదు. ఆత్మవిశ్వాసం కూడా లభిస్తుంది. నిత్యం హుషారుగా ఉండేవారిలో ఆత్మవిశ్వాసం ఎక్కువగా ఉండటాన్ని గమనించొచ్చు. ప్రతిరోజూ వ్యాయామం, పోషకాహారం తింటూ ఆరోగ్యాన్ని మెరుగు పర్చుకుంటే హుషారుగా సంతోషంగా ఉంటాం. మంచి ఆరోగ్యంతో క్రమంగా ఆత్మవిశ్వాసం కూడా పెరుగుతుంది.

సంకల్పబలం : పొరపాట్లు చేయటం,జరగటం మానవ నైజం. దానిని సరిదిద్దుకునే మార్గాన్ని అన్వేషించాలి. అంతేతప్ప అవే విషయాలను తలుచుకుంటూ బాధపడితే ఉపయోగం ఏముంటుంది. తప్పులను గుర్తిస్తే వెంటనే పునరావృతం కాకుండా చూసుకోవటం ఉత్తమం. ముందుగా వ్యక్తిగతంగా ఎవ్వరికి వారు తమను తాము క్షమించుకోవటం నేర్చుకోవాలి. మనపై మనకు క్షమాభావన ఉంటే ఇతరులను కూడా, ఇతరుల తప్పులను కూడా మన్నించేస్తుంటాం. అపరాధ భావం పోతే మనసు ప్రశాంతంగా ఉంటుంది. ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.

ఏదైనా సాధ్యమే : ఏదైనా ప్రారంభించడానికి భయపడకూడదు. నా వల్ల కాదు. అసలు చేయగలమా?. ఇది అసాధ్యం వంటి మాటలు నోటి వెంట రాకుండా చూసుకోండి. అలాంటి మాటలు మిమ్మల్ని మరింత కృంగదీస్తాయి. దేన్నైనా నేను సాధించగలననే భావనతో ఉండాలి. నేను చేయగలను.. సాధించగలను అని మీకు మీరే తరచూ చెప్పుకుంటూ ఉండటం వల్ల ఆత్మవిశ్వాసం రెట్టింపవుతుంది.

సవాళ్లను స్వీకరించండి : ప్రతి ఒక్కరికీ భయాలు ఉంటాయి. వాటిని జయిస్తేనే విజయాలు దక్కుతాయి. సవాలు ఎదురైతే భయపడి దాన్ని నుంచి తప్పుకునే ప్రయత్నం చేయొద్దు. ఎదుర్కోండి. తొలి ప్రయత్నంలో ఓడినా భయం తొలగి ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఓటమి నుంచి పాఠాలు నేర్చుకునే అవకాశం లభిస్తుంది. భవిష్యత్తులో విజయాలను అందుకునే ఆస్కారముంది.

– జంపాన సుధాకర్
చైర్మన్, ప్రతిభ సివిల్స్ ఇంటర్, డిగ్రీ కళాశాల, వ్యక్తిత్వ వికాస నిపుణులు, విజయవాడ
63030 80574

'తెలుసు కదా' ట్రైలర్ విడుదల

సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా 'తెలుసు కదా'. నీరజ కోనా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో రాశీఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్లుగా నటించారు. తాజాగా సోమవారం ఈ చిత్రం నుండి ట్రైలర్ విడుదలచేశారు. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన ఈ సినిమా అక్టోబరు 17న థియేటర్లలోకి రానుంది.

ఆనంద్ దేవరకొండ 'తక్షకుడు'

ఆనంద్ దేవరకొండ ప్రధాన పాత్రలో రానున్న చిత్రం 'తక్షకుడు'. నెట్‌ఫ్లిక్స్ వేదికగా ఈ సినిమా విడుదల కానుంది. వినోద్ దర్శకత్వంలో ఇది రూపొందుతోంది. 'వేటగాడి చరిత్రలో జింక పిల్లలే నేరస్తులు..' అంటూ ఓ పోస్టర్‌ను పంచుకున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించనున్నారు.

జీవితం విలువ తెలిసొచ్చింది : హరీశ్

'డీజిల్' మూవీ షూటింగ్ ప్రారంభించడానికి ముందు రెండుమూడు రోజులు సముద్ర తీరానికి వెళ్లాం. ఆ వాతావరణాన్ని అలవాటు చేసుకునేందుకు సముద్రంలోకి కూడా వెళ్లొచ్చాం. అప్పుడు 70 ఏళ్ల మత్స్యకారుడు నాకో విషయం చెప్పాడు. కొన్నేళ్ల క్రితం ఓ తుపాను వల్ల అతడి పడవ సముద్రంలో నెల రోజులకు పైగా చిక్కుకుపోయింది. తర్వాత బంగ్లాదేశ్ సరిహద్దు వైపు లాక్కొనిపోయింది. బక్కచిక్కిపోయి పీలగా మారినప్పటికీ ప్రాణాలతోనే బతికి బయటపడ్డాడు. సముద్రంలో ఉన్న 48 రోజులు అతడు తన యూరిన్ తాగి ప్రాణాలు కాపాడు కున్నాడు. సముద్రపు నీళ్లు తాగితే శరీరం డీహైడ్రేట్ అవుతుందని అలా చేశాడు. అతడు చెప్పింది విన్నాక జీవితం విలువ మరింత తెలిసొచ్చింది' అని కథానాయకుడు హరీశ్ తెలిపారు. కోలీవుడ్ కథానాయకుడు హరీశ్ కళ్యాణ్, అతుల్య రవి జంటగా నటించిన చిత్రం 'డీజిల్'. తెలుగు, తమిళ భాషల్లో తెరకెక్కిన ఈ సినిమా షఉటింగ్ 2022లోనే పూర్తయ్యింది. ఎట్టకేలకు మూడేళ్ల తర్వాత దీపావళి పండగ సందర్భంగా ఈనెల 17న విడుదల కాబోతోంది.

కె.ర్యాంప్‌లో కామ్నా జెఠ్మలానీ

టాలీవుడ్‌లో ఒకప్పుడు స్టార్ హీరోయిన్లుగా గుర్తింపు పొందిన వారు ఇప్పుడు మళ్లీ రీఎంట్రీ ఇస్తున్నారు. ఇప్పటికే జెనీలియా, భూమిక, అన్షు, లయ, రంభ, మీనా, విజయశాంతి, సంగీత వంటి హీరోయిన్లు రీఎంట్రీ ఇచ్చారు. వీరిలో కొంతమంది మెప్పించారు కూడా. ముంబైకి చెందిన నటి కామ్న జెఠ్మలానీ 'కె.ర్యాంప్' సినిమా ద్వారా టాలీవుడ్‌లోకి రీ ఎంట్రీ ఇచ్చారు. కిరణ్ అబ్బవరం కథానాయకుడిగా నటించారు. 2005లో తెలుగులో వచ్చిన 'ప్రేమికులు' సినిమా ద్వారా ఆమె సినీరంగ ప్రవేశం చేశారు. తన మూడో చిత్రమైన 'రణం'తో బాగా పాపులర్ అయ్యారు. ఆ తర్వాత కింగ్, సైనికుడు వంటి సినిమాల్లో కనిపించినా పెద్దగా ప్రభావం చూపించలేదు. 2013లో చివరిగా 'శ్రీ జగద్గురు ఆది శంకర' మూవీలోనూ నటించారు. సుమారు 12 ఏళ్ల తర్వాత 'కె.ర్యాంప్' ద్వారా మళ్లీ తెలుగు వెండితెరపైకి కామ్నా జెఠ్మలానీ కనిపించనున్నారు.

ఎన్నికలు కోరితే కక్షకడతారా? : జె.వి.మోహన్‌గౌడ్

'తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్ కౌన్సిల్‌లోనూ, తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో నేను కూడా పదవుల్లో ఉన్నాయి. కమిటీల కాలపరిమితి ముగిసినందున పద్ధతి ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని కోరుతున్నా. దీనిని దృష్టిలో పెట్టుకుని కుంటి సాకులతో నన్ను టార్గెట్ చేస్తుండటం చాలా దుర్మార్గం. కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్న కుమార్‌కు నేను డబ్బులు చెల్లించినప్పటికీ నాకున్న మెడిక్లయిమ్‌ను ఆపేయటం చాలా బాధాకరం. నాకు న్యాయం చేయాలని న్యాయపోరాటం చేస్తా. ఈ విషయంలో ఏమాత్రం తగ్గేదిలేదు' ప్రముఖ సినీ దర్శకులు, ఫిలిం ఛాంబర్ నాయకుడు జె.వి.మోహన్‌గౌడ్ అన్నారు. హైదరాబాద్ ఫిల్మ్‌నగర్‌లోని తెలుగు చలన చిత్ర నిర్మాణ మండలి కార్యాలయం ఎదుట సోమవారం 'నాకు న్యాయం కావాలి' అనే ప్లకార్డు చేబూని నిరసన తెలిపారు. తెలుగు చలన చిత్ర నిర్మాణ మండలి మాజీ అధ్యక్షులు సి.కళ్యాణ్ వచ్చి మోహన్‌గౌడ్‌తో మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషిచేస్తానని, దానిని తాను బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. దీంతో మోహన్‌గౌడ్ దీక్ష విరమిస్తున్నట్లుగా ప్రకటించారు.

క్లీన్‌స్వీప్‌కు చేరువలో టీమిండియా

- రెండో ఇన్నింగ్స్‌లో 390పరుగులకు వెస్టిండీస్ ఆలౌట్
- క్యాంప్‌బెల్, హోప్ సెంచరీలు
- బుమ్రా, కుల్దీప్‌కు మూడేసి వికెట్లు

క్యాంప్‌బెల్, హోప్ సెంచరీలు

న్యూఢిల్లీ: వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో, చివరి టెస్ట్‌లోనూ టీమిండియా విజయానికి చేరువైంది. వెస్టిండీస్ నిర్దేశించిన 121 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో నాల్గోరోజు ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టానికి 63 పరుగులు చేసింది. దీంతో చివరి రోజు విజయానికి 58 పరుగుల దూరంలో నిలిచింది. కేఎల్ రాహుల్ (25), సాయి సుదర్శన్ (30) క్రీజులో ఉన్నారు. తొలి ఇన్నింగ్స్‌లో భారీ శతకం బాదిన యశస్వి జైస్వాల్ (8) త్వరగా పెవిలియన్ చేరాడు. ఈ టెస్ట్‌లోనూ టీమిండియా నెగ్గితే సిరీస్‌ను 2–0తో క్లీన్‌స్వీప్ చేయనుంది. అంకుముందు ఓవర్‌నైట్ స్కోర్ 2 వికెట్ల నష్టానికి 173 పరుగులతో సోమవారం నాల్గో రోజును ప్రారంభించిన విండీస్‌ను కాంప్‌బెల్ (115), షై హోప్ (103) సెంచరీలతో ఆదుకున్నారు. వీరిద్దరు శతకాలు బాది విండీస్‌ను ఇన్నింగ్స్ ఓటమి నుంచి గట్టెక్కించారు. సోమవారం తొలి సెషన్‌లో కాంప్‌బెల్‌ని ఔట్ చేసిన కుల్దీప్ భారత్‌కు బ్రేక్ అందించాడు. ఈ క్రమంలో లంచ్ బ్రేక్ సమయానికి వెస్టిండీస్ 3వికెట్ల నష్టానికి 252 పరుగులతో మెరుగైన స్థితిలో ఉంది. రెండో సెషన్‌లో భారత బౌలర్లు పుంజుకోవడంతో వరుసగా వికెట్లు కోల్పోయింది. సెంచరీ చేసిన కాసేపటికే షై హోప్‌ను సిరాజ్ బౌల్డ్ చేశాడు. తర్వాత కుల్‌దీప్ స్వల్ప వ్యవధిలో టెవిన్ ఇమ్లాచ్ (12), రోస్టన్ ఛేజ్, ఖేరీ పియర్ (12)లను ఔట్ చేసి విండీస్‌ను దెబ్బకొట్టాడు. బుమ్రా కూడా జోరందుకుని జోమెల్ వారికన్ (3), అండర్సన్ ఫిలిప్ (2)ని వరుస ఓవర్లలో పెవిలియన్‌కు పంపాడు. జస్టిన్ గ్రీవ్స్ (50నాటౌట్), రోస్టన్ ఛేజ్ (40), జైడెన్ సీల్స్ (32) రాణించారు. ఈ క్రమంలో జస్టిన్ గ్రీవ్స్, జైడెన్ సీల్స్ క్రీజులో నిలదొక్కుకున్నారు. భారత బౌలర్లు వికెట్ కోసం ఎంత ప్రయత్నించినా నిలకడగా ఆడారు. దీంతో టీ బ్రేక్ సమయానికి విండీస్ 9వికెట్ల నష్టానికి 361 పరుగులు చేసింది. చివరి సెషన్‌లో మరో 29 పరుగులు చేసి వెస్టిండీస్ ఆఖరి వికెట్ కోల్పోయింది. బుమ్రా బౌలింగ్‌లో సీల్స్ పదో వికెట్‌గా వెనుదిరిగాడు. గ్రీవ్స్, సీల్స్ పదో వికెట్‌కు 79 పరుగుల భాగస్వామ్యాన్ని (132 బంతుల్లో) నెలకొల్పడం విశేషం. కుల్‌దీప్ యాదవ్, బుమ్రాకు మూడేసి, సిరాజ్‌కు రెండు, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ చెరో వికెట్ తీశారు. దీంతో టీమిండియా ముందు విండీస్ జట్టు 121 పరుగుల లక్ష్యాన్ని మాత్రమే ఉంచగల్గింది.

స్కోర్‌బోర్డు...

ఇండియా తొలి ఇన్నింగ్: 518/5డిక్లేర్డ్

వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్: 248, 390ఆలౌట్

ఇండియా రెండో ఇన్నింగ్స్: జైస్వాల్ 8, కెఎల్ రాహుల్ (బ్యాటింగ్) 25, సాయి సుదర్శన్ (బ్యాటింగ్) 30. (18 ఓవర్లలో వికెట్ నష్టానికి) 63పరుగులు. **వికెట్ల పతనం:** 1/9 **బౌలింగ్:** సీల్స్ 3–0–14–0, వార్రికన్ 7–1–15–1, పియర్రీ 6–0–24–0, ఛేస్ 2–0–10–0

అర్ధ శతకాలతో మెరిసిన షోర్నా, షర్మిన్

- దక్షిణాఫ్రికా మహిళల లక్ష్యం 233 పరుగులు

షోర్నా అక్తర్ (51 నాటౌట్)

విశాఖపట్నం: ఐసిసి మహిళల వన్డే ప్రపంచకప్‌లో బంగ్లా బ్యాటర్లు తొలిసారి కదం తొక్కారు. షోర్నా అక్తర్(51 నాటౌట్), షమీన్ అక్తర్(50)లు అర్ధ శతకాలతో రాణించడంతో ఆ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 232పరుగులు చేసింది. బ్యాటింగ్‌లో ఘోరంగా విఫలమవుతున్న బంగ్లాదేశ్ ఈసారి అదరగొట్టింది. దక్షిణాఫ్రికా బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్న టాపార్డర్ శుభారంభం ఇవ్వగా.. మిడిలార్డర్ బ్యాటర్లు రాణించారు. సఫారీల కట్టుదిట్టమైన బౌలింగ్ కారణంగా ఒకదశలో స్వల్ప స్కోర్‌కే పరిమితమయ్యేలా కనిపించినా.. షోర్నా అక్తర్, షమీన్ అక్తర్‌లు అర్ధ శతకాలతో రాణించి జట్టును పోరాడగలిగే స్కోర్ అందించారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న బంగ్లాదేశ్‌కు ఓపెనర్లు శుభారంభమిచ్చారు. దక్షిణాఫ్రికా బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న ఫర్గనే హక్ (30), రుబియా హైదర్ (25)లు తొలి వికెట్‌కు 53 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. పవర్ ప్లే తర్వాత జోరు పెంచాలనుకున్న ఈ ద్వయాన్ని చోలే ట్రయాన్ విడదీసింది. అనంతరం వచ్చిన షమీన్ అక్తర్(50) సమయోచితంగా ఆడుతూ స్కోర్‌బోర్డును నడిపించింది. సఫారీలు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసినా.. కెప్టెన్ నిగర్ సుల్తానా(32)లతో కీలకమైన 77పరుగులు జోడించింది. అయితే.. అర్ధ సెంచరీ తర్వాత దూకుడుగా ఆడాలనుకున్న షమీన్ 43వ ఓవర్లో అనూహ్యంగా రనౌటయ్యింది. ప్రధాన బ్యాటర్లు ఔటైన దశలో జట్టుకు పోరాడగలిగే స్కోర్ అందించే బాధ్యత షోర్నా అక్తర్(51 నాటౌట్; 35బంతుల్లో 3ఫోర్లు 3సిక్సర్లు) రాణించింది. మరినే కాప్ వేసిన 48వ ఓవర్లో మిని హ్యాట్రిక్ ఫోర్లు బాదగా.. చివరి ఓవర్లో రెండు పరుగులతో షోర్నా అర్ధ శతకం పూర్తి చేసుకుంది. ప్రపంచకప్‌లో ఆమెకిదే తొలి అర్ధ సెంచరీ కావడం విశేషం. దక్షిణాఫ్రికా బౌలర్లు మ్లాబాకు రెండు, ట్రయాన్, డి క్లార్క్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ఆ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో దక్షిణాఫ్రికా జట్టు 30ఓవర్లు ముగిసేసరికి 5వికెట్ల నష్టానికి 116 పరుగులు చేసింది.

ఐసిసి వన్డే ప్రపంచకప్‌లో నేడు...

శ్రీలంక మహిళలు × న్యూజిలాండ్ మహిళలు

వేదిక: కొలంబో; మ.3.00గం॥లకు

జ్యోత్స్నకు 11వ పిఎస్ఎ టైటిల్

జపాన్ ఓపెన్ స్క్వాష్ ఫైనల్లో హయాపై గెలుపు

యోకోహమా(జపాన్): భారత మహిళా స్క్వాష్ సంచలనం జ్యోత్స్న చిన్నప్ప సంచలనం సృష్టించింది. సోమవారం జరిగిన జపాన్ ఓపెన్ స్క్వాష్ ఫైనల్లో 3వ ర్యాంకర్ ఈజిప్ట్‌కు చెందిన హయా అలీని ఓడించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. హోరాహోరీగా సాగిన ఫైనల్లో 10వ ర్యాంకర్ జ్యోత్స్న 11–5, 11–9, 6–11, 11–8 తేడాతో హయా అలీని చిత్తుచేసింది. ఈ మ్యాచ్ సుమారు 38నిమిషాలసేపు సాగింది. విజేతగా నిలిచిన జ్యోత్స్నకు 15వేల అమెరికన్ డాలర్ల ప్రైజ్ మనీ దక్కింది. సెమీస్‌లో జ్యోత్స్న 11–7, 11–1, 11–5తో నాల్గవ ర్యాంకర్ రానా ఇస్మాయిల్(ఈజిప్ట్)ను ఓడించి ఫైనల్‌కు చేరింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68